



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

శుక్రవారం 08.03.2024 | సంపుటి : 10 సంచిక : 238 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :


తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్





# 'యాదగిరి'పైనే మోజు..

## నాటి నుంచి 'జనం'సాక్షి రివాజు



- 'గుట్ట'పై ఇప్పటికీ ప్రజల్లో పుట్టెడు మమకారం
- గత రెండేళ్ల క్రితం చేసిన సర్వేలో వెల్లడి
- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనతో స్థానికుల్లో హర్షాతిరేకాలు

'యాదాద్రి' పేరును ప్రజలు స్వాగతించడం లేదని గత రెండేళ్ల క్రితమే వెల్లడించిన 'జనం'సాక్షి మాట వాస్తవమేనని మరొకసారి రుజువైంది. ఎన్నికలతో పాటు ప్రజలకు సంబంధించిన ఏ విషయంలోనైనా క్షేత్రస్థాయి సర్వే ద్వారా ప్రజాభీష్టాన్ని ప్రతిబింబించే 'జనంసాక్షి'.. యాదగిరిగుట్ట విషయంలో పేర్కొన్న అంశాలు మళ్లీ తెరపైకొచ్చాయి. గత రెండ్రోజుల క్రితం యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చబోతున్నామని వేర్వేరు సందర్భాల్లో రాష్ట్ర మంత్రి, విప్ చేసిన వాఖ్యలు చర్చనీయాంశం కాగా.. ప్రజలు కోరుకున్నట్టే కాంగ్రెస్ సర్కారు కసరత్తు చేస్తుండటం ముదావహం. ప్రభుత్వమే ఈ విషయంలో చొరవ తీసుకోవడంతో యాదగిరిగుట్టలో మళ్లీ పాతవైభవం దర్శనమిస్తుందని స్థానికులు ఆతృతతో ఎదురుచూస్తున్నారు.

### మళ్లీ పూర్వవైభవం తెచ్చేలా కాంగ్రెస్ సర్కారు కసరత్తు

### మంత్రి, ఎమ్మెల్యే ప్రకటనలతో అభివృద్ధిపై ఆశలు

హైదరాబాద్, మార్చి 6 (జనంసాక్షి): రాష్ట్ర రాజధాని నగరానికి కేవలం అరవై కిలోమీటర్ల దూరంలో నెలకొని ఉన్న అతి పురాతనమైన ఆధ్యాత్మిక క్షేత్రం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం. ఎంతో పురాణ ప్రాశస్త్యం ఉన్న యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని ప్రతీయేటా లక్షలాది మంది దర్శించుకుంటారు. త్రేతాయుగంలోనే నెలకొల్పబడిందని చెప్పుకునే ఈ ఆధ్యాత్మిక క్షేత్రానికి భక్తుల ఆదరణ గణనీయంగా ఉన్నప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటి పాలకులు దేవాలయ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదు. పైగా యాదగిరి గుట్ట అంటేనే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఆనాడు చిత్రీకరించారు. కనీసం నగరపాలక స్థాయికి కూడా మార్చలేదు.

మిగతా 2లో..


'యాదగిరి' ఆంధ్రోళ్లకు మోటు..
తెలంగాణోళ్లకు మోజు!
'యాదాద్రి' పేరును స్వాగతించలేకపోతున్న ప్రజలు
'జనంసాక్షి' సర్వే వెల్లడి

యాదగిరి గుట్టపై 'జనంసాక్షి'ప్రచురించిన కథనం

# కేంద్రంతో ఘర్షణ వైఖరి ఉండదు



- తెలంగాణ ప్రజా ప్రయోజనాలే మాకు ముఖ్యం
- బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో అభివృద్ధి వెనక్కి
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కోరుతూనే ఉంటా
- రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు సీఎం శంకుస్థాపన
- ఉత్తర తెలంగాణ ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్య

హైదరాబాద్(జనంసాక్షి): పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుందని అన్నారు. దీంతో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు.

మిగతా 2లో..

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ లోతైన అధ్యయనం

రోజంతా సాగిన పరిశీలన • నేడు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సందర్శన

మహదేవ్‌పూర్(జనంసాక్షి):మేడిగడ్డ చేరుకున్న జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం బ్యారేజీని ఆసాంతం సందర్శించింది. మధ్యాహ్నం తరువాత అన్నారం బ్యారేజీ సందర్శించాల్సి ఉండగా, దానిని రేపటికి వాయిదా వేసి ఇవాళ రోజంతా మేడిగడ్డ బ్యారేజీ

మిగతా 2లో..



## రిపోర్టు తర్వాత చర్యలు తప్పవు: డిప్యూటీ సీఎం భట్టి

2వ

## ధరణి సమస్యలు పరిష్కరిస్తున్నాం

### స్పెషల్ డ్రైవ్ ద్వారా వేగవంతం చేస్తున్నాం:మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): 'ధరణి' సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని ఆక్షేపించారు. 2,46,536 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా.. వాటి పరిష్కారం కోసం ఈ నెల 1 నుంచి తహసీల్దార్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిలో 76,382 దరఖాస్తులు పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. రోజుకు 15 వేలకు పైగా దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా పెండింగ్ మ్యూటేషన్ సంబంధించి 15,070 దరఖాస్తుల్లో 5,471 వరకు పరిష్కరించామని వివరించారు. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తుల్లో 9,883 వరకు పరిష్కరించామన్నారు. ఇప్పటివరకు జరిగిన స్పెషల్ డ్రైవ్ ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలను పరిష్కరించడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు.

## 'నీట్'కు ఆధార్ అప్‌డేట్ గండం

- అభ్యర్థుల ఫోన్ నెంబర్ ఉంటేనే అప్లికేషన్
- రేపటితో గడువు ముగియనుండటంతో సర్వత్రా ఆందోళన
- అప్‌డేట్ చేసిన ఆధార్ కార్డుల కోసం నేటికీ ఎదురుచూపు

హైదరాబాద్, మార్చి 7 (జనంసాక్షి) : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ (నీట్ యూజీ) ప్రవేశ పరీక్ష రాయబోయే అభ్యర్థులకు ఆధార్ అప్‌డేట్ ఆటంకంగా మారింది. అభ్యర్థికి సంబంధించిన ఫోన్ నెంబరే ఉండాలనే కచ్చితమైన నిబంధన ఎంతోమందిని ఆందోళనకు గురిచేస్తోంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) మే 5న నీట్

మిగతా 2లో..

## 370 తర్వాత ఇన్నాళ్లకు..

మోదీ కాశ్మీర్ తొలి పర్యటన

## భారత్ శక్తివంతమైన దేశం

సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

చైనాకు రాజ్‌నాథ్ గట్టి హెచ్చరిక

## ఉక్రెయిన్‌పై క్షిపణిదాడి

తృటిలో తప్పించుకున్న జెలెన్‌స్కీ

## 15నుంచి ఒంటిపూట బడులు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ

## ఎల్పీజీ రాయితీ పొడిగింపు

మరో ఏడాది పాటు రూ.300 తగ్గింపు

## కాళేశ్వరం మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ కుట్రలు

రేవంత్ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయి

కరీంనగర్ బీఆర్ఎస్ సభలో కేటీఆర్ విమర్శలు

## కార్గో నౌకపై హూతీల క్షిపణి దాడి

ముగ్గురు సిబ్బంది మృతి.. భారత నేవీ డేరింగ్ రెస్క్యూ



పై వార్తల వివరాలు 2లో

## ఎమ్మెల్సీల ఎన్నికను పునఃసమీక్షించుకోండి

గవర్నర్ కోటా నియామకం చెల్లదు • ఆ అధికారం కేబినేట్‌దే

కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల నియామకంపై గవర్నర్ నిర్ణయంపై హైకోర్టు తీర్పు

హైదరాబాద్(జనంసాక్షి): ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. భారాస ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను



ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న

మిగతా 2లో..

## 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

అధికారమిస్తే భర్తీ చేస్తాం • పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత : రాహుల్



జైపూర్(జనంసాక్షి): వచ్చే ఎన్నికల్లో తాము గెలిస్తే దేశవ్యాప్తంగా 30 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. డిప్లొమా/డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉన్న యువతకు అప్రంటీస్‌షిప్ శిక్షణ ఇప్పించి వారిలో


మిగతా 2లో..

### లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాపై

## కాంగ్రెస్ కసరత్తు

దిల్లీ(జనంసాక్షి): వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ తొలిసారి సమావేశమైంది. దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ భేటీ ప్రారంభమైంది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, శశిథరూర్, అంబికా సోనీ, సింగ్ దేవ్‌తో పాటు సీఈసీ సభ్యులు

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 08. 03. 2024

## ఎమ్మెల్సీల ఎన్నికను పునఃసమీక్షించుకోండి

తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకూ ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరపున న్యాయవాదులు సుదీర్ఘ వాదనల వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమిక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది. కొత్తగా ఎమ్మెల్సీల నియామక పక్రియ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను సూచిస్తూ గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ తమిళిసై రిజెక్ట్ చేసిన విషయం తెలిసింది. అయితే, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్ అలీఖాన్ ల నియమించింది. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్ పై విచారణ తేలేంత వరకు ఎమ్మెల్సీల నియామకాలను ఆపాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించవద్దని మండలి చైర్మన్ ను ఆదేశించింది. దాంతో కోదండరామ్, అమిర్ అలీఖాన్ ల ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది.

## రిపోర్టు తర్వాత చర్యలు తప్పవు: భట్టి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక తర్వాత దోషులపై చర్యలుంటాయని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కాగా ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలిశారు. కేంద్ర అనుమతి లేక ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో తాడేపల్లి సెకండ్ బ్లాక్ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాడిచర్ల-2 కోల్ బ్లాక్ కి అప్రూవల్‌పై కేంద్రం సానుకూలంగా స్పందించడం శుభవార్త అన్నారు డిప్యూటీ సీఎం. తాడిచెర్ల రెండో బ్లాక్‌లో 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం వుందన్నారు భట్టి విక్రమార్క. సింగరేణికి, రాష్ట్రానికి ఇది ప్రయోజనమన్నారు. ఒడిషాలోని నైని కోల్ బ్లాక్‌లో తెలంగాణకు కేటాయింపులు చేసినప్పటకి అందుకు సంబంధించి ఆపరేషన్స్ ఇంకా మొదలు కాలేదు. ఆ విషయంలో కూడా కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అటు కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్‌తోనూ సమావేశమయ్యారు భట్టి విక్రమార్క. గ్రీన్ పవర్ సహా ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై చర్చించారు. పేదల ఇళ్లకు సోలార్ కరెంట్ అందించేలా కేంద్రం ఇచ్చే సబ్సిడీ కి అదనంగా మరింత ఖర్చును భరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని కేంద్రమంత్రికి వివరించారు భట్టివిక్రమార్క. అభినందడంతో పాటు తప్పక చేయూతనిస్తామని ఆర్కేసింగ్ సానుకూలంగా స్పందించారన్నారు. తెలంగాణకు ఎంతో ప్రయోజనం కల్గించే రెండు ముఖ్య అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు .

## 'నీట్'కు ఆధార్ అప్‌డేట్ గండం

యూజీ 2024 పరీ క్షను నిర్వహించనుండగా.. గత నెల రోజు లుగా అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 9న ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 9 (రేపటి)తో గడువు ముగియనుంది. అయితే ఆధార్ కార్డులో అభ్యర్థి ఫోన్ నెంబర్ ఉంటేనే అప్లికేషన్ స్వీకరిస్తుందనే నిబంధనతో తమతమ ఫోన్ నెంబర్‌లను అప్‌డేట్ చేసేందుకు దరఖాస్తులు కూడా చేసుకున్నారు. కానీ అప్‌డేట్ అయిన కార్డు రావడానికి పదిరోజులకు పైగా సమయం పడుతుందని, రేపటితో పరీక్ష ప్రవేశానికి దరఖాస్తు ముగియనుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల దరఖాస్తులు చేసినవారు కూడా కార్డుల కోసం నేటికీ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు గడువు పొడిగించడమా లేక పాత కార్డు ఆధారంగా అప్లికేషన్‌కు అనుమతివ్వడమా.. ఏదోకటి చేయాలని అభ్యర్థులు, తల్లిదండ్రులు ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఎప్పుడో ఇచ్చిన ఆధార్ కార్డులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఇప్పటికిప్పుడు మార్చుకోవాలంటే ఇబ్బందిగా మారిందని విన్నవిస్తున్నారు.

## భారత్ శక్తివంతమైన దేశం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్- చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'ఢిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు.తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు. 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

## 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు

నైపుణ్యాన్ని కల్పిస్తామన్నారు. అప్రెంటీస్‌షిప్ హక్కు చట్టాన్ని తీసుకురావడం ద్వారా 25 ఏళ్ల కన్నా తక్కువ వయసు ఉన్నవారికి శిక్షణ కల్పించి ప్రభుత్వ/ప్రైవేటురంగంలో ఉపాధి లభించేలా చూస్తామన్నారు. ఉద్యోగ నియామక పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీలను అరికట్టేందుకు కఠినమైన చట్టాన్ని అమలుచేస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ సారథ్యంలో కొనసాగుతోన్న భారత్ జోడో న్యాయ్‌యాత్ర గురువారం మధ్యప్రదేశ్ నుంచి రాజస్థాన్‌లోకి ప్రవేశించగా బాన్స్‌వారాలో సభ నిర్వహించారు. ఈసందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. దేశంలో 30లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా ప్రధాని నరేంద్రమోదీ గానీ, భాజపా గానీ వాటిని భర్తీ చేయడం లేదని ఆక్షేపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చేసే తొలి పని ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల్ని భర్తీ చేయడమేనన్నారు.

# 'యాదగిరి'పైనే మోజు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనతికాలంలోనే అక్కడ వందలాది కోట్ల అంచనా వ్యయంతో వైటిడీఏను గత సర్కారు ఏర్పాటుచేసింది. ఈ నేపథ్యంలో చిన్నజీయర్ స్వామి సూచన మేరకు యాదగిరిగుట్ట పేరును యాదాద్రిగా మార్చారు. అప్పటినుంచి ఆ పేరును స్థానికులతో పాటు తెలంగాణవ్యాప్తంగా ఎవరూ స్వాగతించలేదు. తాత ముత్తాతల కాలం నుంచి అనాదిగా పిలుచుకుంటున్న 'యాదగిరి'గుట్టను వేరే పేరుతో పిలవలేమని, ఇక్కడ ఇంటికో యాదగిరి ఉంటాడని చెప్పుకొచ్చారు. స్వామివారిని యాదగిరి నర్సన్నగానూ తాము పిలుచుకుంటామని 'జనంసాక్షి' సర్వేలోనూ పేర్కొన్నారు. ఈ విషయంలో పలువురు తెలంగాణావాదులు, సామాజికవాదులు సైతం బీఆర్ఎస్ సర్కారు తీరుపై అసహనం వెలిబుచ్చారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్రా ఆధిపత్యం చెలాయించిన సినీరం గంలో 'యాదగిరి' అంటేనే తెలంగాణగా, తెలంగాణ అంటేనే యాదగిరిగా వెటకార ధోరణిలో చిత్రీకరించారని మండిపడ్డారు. యాదగిరిని ఆంధ్రోళ్లు మోటుగా భావించారని, చారిత్రక నేపథ్యం ఉన్న యాదగిరి పట్ల తెలంగాణోళ్లకు ఎప్పటికీ మోజు తగ్గదని తెలంగాణ అభిమానులు పేర్కొన్నారు.

**'గుట్ట'పై పుట్టెడు మమకారం**

కాంగ్రెస్ సర్కారు కొలువుదీరేదాకా యాదగిరిగుట్ట అభివృద్ధి ఎలా ఉన్నా పేరు మార్పు విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రశంసలు కురుస్తున్నాయి. గత సాంప్రదాయాన్ని కాపాడేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ 'గుట్ట'కు వెళ్లొస్తామనే మాటలు తెలంగాణవ్యాప్తంగా తరచూ వినిపిస్తుండగా.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనైతే మరీ ఎక్కువగా వాడకంలో ఉంది. పేరు మార్పిడిపై అధికారికంగా ప్రభుత్వ ప్రకటన వెలువడాలని ప్రజలు ఆసక్తిగా ఉన్నారు. రాష్ట్రప్రభుత్వమే ప్రత్యేకంగా చొరవ చూపడంతో స్థానికంగా అభివృద్ధి కూడా ఊపందుకుంటుందని పలువురిలో ఆశాభావం వ్యక్తమవుతోంది. పూర్వవైభవం సంతరించుకునేలా సీఎం రేవంత్ సర్కారు కసరత్తు కూడా మొదలుపెట్టిన దరిమిలా సాంప్రదాయ ఆధ్యాత్మిక క్షేత్రంగా యాదగిరిగుట్ట విలసిల్లుతుందని 'నర్సన్న' భక్తులు కోరుకుంటున్నారు.

# కేంద్రంతో ఘర్షణ వైఖరి ఉండదు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగ్యంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుం టున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అభివృద్ధి కోసం భవిష్యత్ లోనూ కేంద్రం సహకారాన్ని కోరుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 11.3 కిలో మీటర్ల పొడవున 6 లేన్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలన్నారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని.. ఆయన దీక్షకు దిగితే మా కార్యకర్తలే కెటిఆర్ ను కంచె వేసి కాపాడుతారని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు నగరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చదువు మీద పెట్టేది ఖర్చు కాదు.. పెట్టబడి అని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఆకునూరి మురళి లాంటి వారికి చదువుకుంటేనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.. ఒకసారి దొరల చేతిలో ఉంటే.. ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా అసెంబ్లీలో గడ్డం ప్రసాద్ ను అధ్యక్షా అని పిలవాల్సిందేనన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో... డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ప్రారంభోత్సవంలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన. .దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో, కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని చెప్పారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విడివిడిగా ఉండేవని తెలిపారు రేవంత్. దళితులు, గిరిజనులు, బీసీ మైనార్టీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్ లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేస్తామన్నారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ లోతైన అధ్యయనం

కుంగుబాటుపైనే నిపుణులు దృష్టి సారించారు. దాదాపు 6 గంటల సేపు వీరి పరిశీలన సా గింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జే.చంద్రశేఖర్ అయ్యర్ నేతృతంలో ఐదుగురు సభ్యుల బృందం విస్తృత అధ్యయనం చేశారు. ఉదయం బ్యారేజీ సందర్శనకు ముందు నిపుణుల కమిటీ, ఎల్ అండ్ టీ అతిథి గృహంలో అధికారులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. అనంతరం బ్యారేజీ వద్దకు చేరుకుని, ఆనకట్ట కుంగుబాటుకు ఏమేరకు ఉందన్నదీ నిశితంగా పరిశీలించారు. బ్యారేజీ దిగువకు వెళ్లి, 7వ బ్లాక్?లోని 19, 20, 21 పియర్ల కుంగుబాటుకు దారితీసిన కారణాలను బృందం సమగ్రంగా అధ్యయనం చేసింది. బ్యారేజీకి ఏర్పడ్డ పగుళ్లను నిపుణులు నిశితంగా పరిశీలించారు. ర్యాఫ్ట్ దిగువన ఇసుక పూర్తిగా కొట్టుకునిపోయి ఖాళీ ఏర్పడడాన్ని గమనించారు. బ్యారేజీ 6, 8 బ్లాకుల పియర్లలోనూ పగుళ్లు ఏమైనా ఉన్నాయాన్నది, నిపుణుల బృందం పరిశీలించింది. ఆనకట్ట సామర్థ్యాన్ని పూర్తిగా విశ్లేషించి, ఎలాంటి మరమ్మతులు అవసరమో ఈ కమిటీ సిఫార్సు చేయనుంది. రేపు రాత్రికి బృందం హైదరాబాద్‌కు చేరుకుంటుది. శనివారం రోజున హైదరాబాద్ లో సాగునీటి శాఖ అధికారులతో, ప్రాజెక్టు ఇంజనీర్లతోనూ భేటీ అనంతరం బృందం దిల్లీ వెళ్లారు. ఈ కమిటీకి కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వం వహిస్తున్నారు. కమిటిలో మరో ఐదుగురిని సభ్యులుగా నియమించారు. సెంట్రల్ సాయిల్ అండ్‌రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యూసీ విద్యార్థి, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త ఆర్ పాటిల్ కేంద్ర జల సంఘం డైరెక్టర్లు శివ కుమార్? శర్మ, రాహుల్ కుమార్ సింగ్ ఉన్నారు. ఎన్డీఎస్ఏ టెక్నికల్ డైరెక్టర్ అమితాబ మీనా కమిటీ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

## 370 తర్వాత ఇన్నాళ్లకు..

**- మోదీ కాశ్మీర్ తొలి పర్యటన**

శ్రీనగర్(జనంసాక్షి): ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూ-కశ్మీర్ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తద్వారా అభివృద్ధిలో ఈ ప్రాంతం సరికొత్త శిఖరాలను తాకుతోందని చెప్పారు. 'ఆర్టికల్ 370' రద్దు అనంతరం తొలిసారి కశ్మీర్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. బక్షీ స్టేడియంలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. 'ఆర్టికల్ 370'పై ఒక్క జమ్మూ-కశ్మీర్‌నే కాదు, యావత్ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. అంతకు ముందు స్థానికంగా రూ.6400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దేశానికి కిరీటంగా అభివర్ణిస్తూ.. రైతుల సాధికారత, పర్యటక అవకాశాలు వికసిత జమ్మూ-కశ్మీర్ నిర్మాణానికి బాటలు వేస్తాయని తెలిపారు.

## ఉక్రెయిన్‌పై క్షిపణిదాడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలై గత నెల నాటికి రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. అయినా కూడా పలు దేశాల నేతలు ప్రయత్నాలు చేసినా కూడా ఇప్పటి వరకు ఈ దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఉక్రేనియన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, గ్రీస్ ప్రధాన మంత్రి కిరియాకోస్ను కలిసేందుకు వెళ్లిన సమయంలో మరో ఎటాక్ జరిగింది. అయితే అతని కాన్వాయ్ అతి సమిపంలోనే రష్యా క్షిపణిచే దాడి జరుగగా ఇద్దరు దేశాల నేతలు తృటిలో తప్పించుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గ్రీక్ ఎంబసీకి చేరుకున్నప్పుడు 100 మీటర్ల దూరంలో రష్యన్ క్షిపణి దాడి జరిగిందని తెలుస్తోంది. ఆ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వల్పంగా తప్పించుకున్నట్లు చెబుతున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత జెలెన్స్కీకి అతి సమిపంలో క్షిపణి దాడి జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘటన చాలా నష్టాన్ని కలిగించిందని తనకు తెలుసని జెలెన్స్కీఈ ఘటన తర్వాత అన్నారు. తన దగ్గర ఇంకా అన్ని వివరాలు లేవని, కానీ చాలా మంది మరణించారని వెల్లడించారు. మనం ముందుగా మనల్ని మనం రక్షించుకోవాలని అన్నారు. దానికి ఉత్తమ మార్గం బలమైన వాయు రక్షణ వ్యవస్థను కల్గి ఉండటమేనని చెప్పారు. అంతేకాదు రష్యా ఇంతకుముందు కూడా చాలాసార్లు ఒడెస్సాను లక్ష్యంగా చేసుకుంది.

## ఎల్పీజీ రాయితీ పొడిగింపు..

**- మరో ఏడాది పాటు రూ.300 తగ్గింపు**

**దిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర కేబినెట్ ఉజ్వల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వారికి వంట గ్యాస్ సిలిండర్‌పై ఇస్తున్న రాయితీ గడువును పొడిగించింది.ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం రూ.300 సబ్సిడీని కేంద్రం అందిస్తోంది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికీ ఈ రాయితీని వర్తింపజేసింది. ఏడాదికి 12 సిలిండర్లు వరకు ఈ రాయితీ లభిస్తుంది. మార్చి 31తో ఈ గడువు ముగియనున్న వేళ మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల 10 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై రూ.12వేల కోట్ల భారం పడనుందని చెప్పారు.2016లో ఉజ్వల పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇస్తారు. సిలిండర్‌ను మార్కెట్ ధరకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. 2022లో ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి ఒక్కో సిలిండర్‌పై రూ.200 సబ్సిడీని కేంద్రం ప్రకటించింది. గతేడాది అక్టోబర్‌లో సబ్సిడీ మొత్తాన్ని రూ.300కు పెంచింది. ప్రస్తుతం దిల్లీలో ఒక్కో సిలిండర్ ధర రూ.903గా ఉంది. ఆ లెక్కన వీరికి రూ.603కే లభిస్తుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంలో గతేడాది ఆగస్టులో రూ.200 చొప్పున గ్యాస్ సిలిండర్ ధర తగ్గించడంతో అటు ఉజ్వల లబ్ధిదారులతో పాటు ఇతర గ్యాస్ వినియోగదారులకు కాస్త ఊరట లభించింది. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులు సగటున ఏడాదికి 3.68 రీఫిల్స్ వినియోగిస్తున్నారు.

# వేములవాడ రాజన్నకు పట్టు వస్త్రాలు

**సమర్పించిన టీటీడీ జేఈవో లోకనాథం, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ •స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనంసాక్షి)** నాస్తికుడు దైవం గూర్చి ఏమి తెలుస్తుందని ప్రతి రోజు రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదని బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేటీఆర్ కు చురకలు అంటించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో లోకనాథం, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వారికి ఆలయ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జేఈవో లోకనాథం రాజన్నకు పట్టు వస్త్రాలుసమర్పించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, ఈ.



ఓ కృష్ణ ప్రసాద్ జాతర సమన్వయ కమిటీ సభ్యులు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు సార్లు సమీక్ష నిర్వహించగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకసారి పాల్గొని స్వామివారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవద్దని పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులకు మెరుగైన దర్శనం కల్పించే బాధ్యత ఆలయ అధికారులతో పాటు జిల్లాలోని అన్ని శాఖల అధికారులదే అని చెప్పారన్నారు.ఆ క్రమంలోనే అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను ప్రారంభించుకున్నామన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరకు సీఎం రేవంత్ రెడ్డి కొన్ని అనివార్య కారణాలు రాలేకపోయాడని వారం రోజుల్లో ఎన్నికల కోడ్ రాకపోతే సీఎం స్వామివారి దర్శనానికి వస్తాడన్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా నాస్తికుడికి దైవం గురించి ఏమి తెలుస్తుందని ప్రతిరోజు రాజకీయాలు చేయడం తగదని మేము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు స్వామివారూ మాకు శక్తి నివ్వాలని కోరుకున్నామన్నారు. ఆయన వెంట రేనోవేషన్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాపై కాంగ్రెస్ కసరత్తు

హాజరు కాగా.. రాహుల్ గాంధీ వర్చువల్‌గా పాల్గొన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీచేసే నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థుల తొలి జాబితాపై కసరత్తు చేస్తున్నారు. తొలుత దిల్లీ, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తెలంగాణ, లక్షద్వీప్, కేరళ, మేఘాలయ, త్రిపుర, సిక్కిం, మణిపుర్‌తో పాటు మొత్తం 10 రాష్ట్రాల్లో 60 సీట్లలో అభ్యర్థుల ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం.

## 15నుంచి ఒంటిపూట బడులు

**- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ**

హైదరాబాద్(జనంసాక్షి): వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## కార్గో నౌకపై హూతీల క్షిపణి దాడి..

**- ముగ్గురు సిబ్బంది మృతి.. భారత నేవీ డేరింగ్ రెస్క్యూ**

న్యూఢిల్లీ(జనంసాక్షి): సరకు రవాణా నౌకలను లక్ష్యంగా చేసుకొని హూతీ తిరుగుబాటుదారులు మరోసారి రెచ్చిపోయారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్ లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌకపై క్షిపణులతో దాడి చేశారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న సిబ్బందిని భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతా కాపాడింది. క్లిష్ట పరిస్థితుల్లో అత్యంత సాహసోపేతంగా వారిని రక్షించింది. ఇందుకు సంబంధించిన వీడియోను నౌకాదళ అధికార ప్రతినిధి సోషల్ మీడియాలో షేర్ చేశారు. "బార్బడోస్ జెండా ఉన్న కార్గో నౌక 'ట్రూ కాన్ఫిడెన్స్'పై దాడి జరగడంతో అగ్నిప్రమాదం జరిగింది. అందులో ప్రయాణిస్తున్న కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. నౌక కూడా తీవ్రంగా దెబ్బతింది. ఈ సమాచారమందుకున్న 'ఐఎన్ఎస్ కోల్‌కతా' సహాయక చర్యలు చేపట్టింది. హెలికాప్టర్, బోట్ల సాయంతో ఒక భారతీయుడు సహా 21 మంది సిబ్బందిని కాపాడింది. క్షతగాత్రులకు అత్యవసర ప్రాథమిక చికిత్స అందించింది. అనంతరం సిబ్బందిని జిబౌటీకి తరలించింది" అని నేవీ వెల్లడించింది.

## కాళేశ్వరం మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ కుట్రలు

**కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి):** మానవ బాంబులు ఎక్కడో లేరు.. రేవంత్ రెడ్డి పక్కనే ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులే రేవంత్‌ను ఖతం చేస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిన్న గాక మొన్న మోదీ తెలంగాణకు వచ్చారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మరోచోట పర్యటించి, ఒకట్రెండు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్లిపోయారు. ఆ సందర్భంగా రేవంత్ మాట్లాడిన మాటలు, నిన్న కూడా పాలమూరులో మాట్లాడిన మాటలు వినే ఉంటారు. మూడు నెలలుగా ఆయన మాటలు గమనిస్తూనే ఉన్నారు. ఆవేశంతో ఊగిపోతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉండి ఫ్రస్టేషన్‌కు గురవుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.నేను జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా. పిచ్చిపచ్చిగా మాట్లాడితే.. గొంతు కొస్తా.. కడుపు చింపుతా.. మీ పేగులు మెడల వేసుకొని తిరుగుతా.. మా ప్రభుత్వాన్ని ఏమన్న జేస్తే మానవ బాంబులైతాం అని రేవంత్ అంటున్నారు. ఆయన మాటలు వింటుంటే చాలా విచిత్రంగా అనిపిస్తుంది. జేబుల్లో కత్తెర్లు పెట్టుకుని.. జేబు దొంగలు తిరుగుతరు. కానీ ఆయన జేబుల కత్తెర్లు పెట్టుకుని తిరగడం ఏంటో అర్థం కావడం లేదు. అలాంటోడు మన ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. గతంలోనూ సెక్రటేరియట్‌లో మాట్లాడుతూ.. ఇక్కడ లంకె బిందెలు ఉన్నాయనుకొని వచ్చాను అని రేవంత్ అన్నారు. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు. ఈ లంకె బిందెల కథ, జేబుల కత్తెర్ల కథ అర్థం కావడం లేదు. నీ పక్కనే నల్లగొండ బాంబు, ఖమ్మం మానవ బాంబులు ఉన్నాయి. వాళ్లే నిన్ను ఖతం చేస్తారు. మేం ఏం చేయం. నీవు ఐదేండ్లు ఉండాలి అనిఅన్నారు.


**సూపరింటెండెంట్ కార్యాలయము**
**గాంధీ ఆస్పత్రి, హైదరాబాద్**

**టెండరు నోటిఫికేషన్**

**ఆర్‌సి.నం.జీహెచ్ఎస్/ఎంఎస్/పి1/2024-25/529** **తేది:07.03.2024**

2024-2026 అనగా రెండు(02) సంవత్సరాలకు గానూ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి గుర్తింపు పొందిన సంస్థలు/డీలర్స్/వెండర్స్‌లనుండి ల్యాబ్ రీజెంట్స్, కెమికల్స్,కల్చర్ మీడియా, గ్లాస్‌వేర్, కన్స్యూమెబుల్,టెస్ట్ పారామీటర్స్ మరియు కిట్స్ సరఫరాకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది.టెండరుఫారం జారీచేయు తేది:11.03.2024 నుండి 23.03.2024వరకు అన్ని పనిదినములలో ఉ॥10.30గం॥ల నుండి సాయంత్రం 4గం॥ల వరకు. జీహెచ్ఎస్ నుండి పీ1-పీ2 సెక్షన్‌లనుండి పొందవచ్చును.సీల్డ్ టెండరు దాఖలుకు చివరి తేది:26.03.2024. జీహెచ్ఎస్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో సీల్డ్ టెండర్లు తెరచుతేది:27.03.2024 మ॥12.30గం॥లకు.

**సం/- సూపరింటెండెంట్, గాంధీ హాస్పిటల్, సికింద్రాబాద్**

DIPR No.2462-DP/CL/ADVT/1/2023-24

# అంగన్‌వాడీలకు మంచిరోజులు..!

- సొంత భవనాల నిర్ణయాలతో మెరుగైన చర్యలు
- అంగన్‌వాడీల్లో ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న ఆశలు
- సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాలతో చురుగ్గా సేవలు





**నల్లగొండ బ్యూరో, మార్చి 7 (జనంసాక్షి) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తొలి ప్రాధాన్యంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తూ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు పర్చాలని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో అంగన్‌వాడీలకు మంచిరోజులు వచ్చినట్టేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు సరైన పర్యవేక్షణ లేకుండా కొనసాగిన కేంద్రాలు.. ఇకనుంచి మెరుగైన సేవలందించే దిశగా మారబోతున్నాయని తెలుస్తోంది. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న విధానాలను స్వాగతిస్తున్న అంగన్‌వాడీలు.. త్వరలో అన్ని సౌకర్యాలూ సమకూరిస్తే చురుగ్గా పనిచేసేందుకు సిద్ధంగా ఉంటామని చెబుతున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నల్లగొండ జిల్లాలో 2093 అంగన్వాడి కేంద్రాలు, ఇందులో 647 సొంత భవనాలు, 748 అద్దె భవనాలు, 698 రెంటు లేని భవనాలు, అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 1209 మొత్తం అంగన్వాడీ కేంద్రాల్లో.. 306 సొంత భవనాలు, 454 అద్దె భవనాలు, 449 రెంటు లేని భవనాలు, యాదాద్రి జిల్లాలో 901 మొత్తం అంగన్వాడీ కేంద్రాలుండగా ఇందులో 238 సొంత భవనాలు ఉన్నాయి. 242 అద్దె భవనాలు, 441 అద్దె లేని భవనాలున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అద్దలేని భవనాలు 1588 ఉండగా.. మొత్తం 4203 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1191 కేంద్రాలు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. మిగిలిన భవనాలు వివిధ వర్గాలకు సంబంధించిన సామాజిక భవనాలు, పాఠశాలలతో పాటు అద్దె భవనాల్లో ఉన్నాయి. ఇవన్నీ ప్రారంభం నుంచి అనేక అసౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి.

**తొలి ప్రాధాన్యం సొంత భవనాలు**

ముఖ్యమంత్రి ఎన్ఆర్ఈజిఎస్‌లో తొలి ప్రాధాన్యం కింద అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మించాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు ఆ దిశగా అడుగులు వేయబోతున్నారు. సొంత భవనాలు ఏర్పాటయితే కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు కనీస వసతులు సమకూరుతాయి. ప్రస్తుతం సామాజిక, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాల్లో కనీస వసతులు లేవు. మూత్రశాలలు, మరుగుదొడ్లు మచ్చుకైనా కనిపించవు. లబ్ధిదారుల్కెన పైవర్గాలు నిత్యం కేంద్రాలకు వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో మరుగుదొడ్డి కోసం ఇళ్లకు పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది.

**సిసి కెమెరాలు, బయోమెట్రిక్ అమలు..**

సిసి కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని కేంద్రాల నిర్వహకులు స్వాగతిస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వపరంగా ఏ చిన్న కార్యక్రమం నిర్వహించినా అంగన్‌వాడీ కార్యకర్తలే గుర్తుకు వస్తున్నారు. గ్రామ సభలు నిర్వహిస్తే జనం రావడం గగనమే. స్థానిక పాలకులు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను పిలిపించి సభలను మమ అనిపిస్తున్నారు. పల్స్‌పోలియో, ర్యాలీలు, బిఎల్ఓ విధులు ఎలా లెక్కలేనన్ని పనులు అప్పగిస్తున్నారు. ఇవన్నీ నోటిమాట ద్వారానే జరుగుతున్నాయి. పై అధికారుల మాటలు కాదనలేక కార్యకర్తలు వింటూనే ఉన్నారు. ఇప్పుడు సిసి కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని అమలులోకి తీసుకొస్తే కార్యకర్తలు కేంద్రాలను వదిలి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. ఒకవేళ స్థానిక పాలకులు, అధికారులు ఇతర పనులు అప్పగించాలని చూసినా ఒప్పుకోలేని పరిస్థితి. వీటన్నింటి నేపథ్యంలో ఈ విధానాన్ని సాధ్యమైనంత తొందరగా అమలుచేస్తే బాగుంటుందన్న అభిప్రాయం నిర్వాహకుల్ల వ్యక్తం అవుతోంది. ఇంతేకాకుండా కేంద్రాల నిర్వహణలో పారదర్శకత మరింత మెరుగుపడుతుంది. అపుడపుడు బియ్యం, గుడ్లు దారి మళ్లుతున్నాయని, పౌష్టికాహారంలో నాణ్యత లోపిస్తుందని, వేళల ప్రకారం విధులు నిర్వర్తించడం లేదన్న ఆరోపణలు కార్యకర్తలపై వస్తున్నాయి. సిసి కెమెరాలు, బయోమెట్రిక్ విధానాలతో పైవాటికి చెక్‌పెట్టినట్లు అవుతుంది.

# పార్టీలకు అతీతంగా కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనం సాక్షి) :** పార్టీలకు అతీతంగా కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి బల్దియా పాలకవర్గం సభ్యులు, అధికారులు సహకరించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మున్సిపల్ కమిషనర్ సుజాత, వైస్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల వెడల్పు పనులు, మునిసిపల్ స్థలాల పరిరక్షణ కు పాలకవర్గం సభ్యులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కొత్తగా నిర్మించిన గృహాలను అధికారులు పరిశీలించి కొలతల ఆధారంగా పన్నులు వసూలు చేయాలని చెప్పారు. రోడ్లపై చెత్త కుప్పలు వేస్తే వారికి జరిమానాలు విధించాలని సూచించారు. పట్టణ రోడ్లను పరిశుభ్రంగా ఉంచే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు అంకితభావంతో పని చేయాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టణ ప్రకృతి వనాలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని కోరారు. మున్సిపల్ సమావేశం ఎజెండా అంశాలు తమతో చర్చించకుండా మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు తయారు చేశారని, సమావేశాన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు తీర్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్ కు అందించారు. దీంతో సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి చెప్పారు. సమావేశంలో పలు అంశాలపై బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# కామారెడ్డి బల్దియా అప్పు 40కోట్లు

- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్7 (జనం సాక్షి) :** కామారెడ్డి బల్దియా అప్పు 40 కోట్లు ఉందని పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించే స్థితిలో కూడా లేదని, ఇకపై కామారెడ్డి అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరు కౌన్సిలర్ లు కలిసి పని చేయడానికి ముందుకు వచ్చారని, అధికారులు ప్రజలను భాగస్వామ్యం చేసి ముందుకు సాగుతామని,ఆదాయ మార్గం పెంచుకొని కామారెడ్డి ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని,శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన కామారెడ్డి పట్టణం మున్సిపల్ సర్వ సభ్య సమావేశనికి హాజరై, సమావేశం అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట విలేకరులతో శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడారు. కామారెడ్డి మున్సిపల్ పరిస్థితి దారుణంగా ఉందని, బల్దియా అప్పు 40కోట్లు అని, పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించే స్థితిలో కూడా లేదనీ అన్నారు. ఇలాగే కొనసాగితే వీధి దీపాల బిల్లులు చెల్లించడం కూడా కష్టం అని అన్నారు. నేటి సమావేశంలో అందరూ కౌన్సిలర్ ల సమక్షంలో అభివృద్ధి గురించి చర్చించామని, ఇకపై కామారెడ్డి అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరు కౌన్సిలర్ కలిసి పని చేయడానికి ముందుకు వచ్చారనీ అన్నారు. అధికారులు ప్రజలను భాగస్వామ్యం చేసి ముందుకు సాగుతామని అన్నారన్నారు. ఆదాయ మార్గం పెంచుకొని కామారెడ్డి ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని ఆశా భావం వ్యక్తం చేశారు.

# సీపీఆర్ ఎంఎస్‌పై సమావేశం

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

భువనేశ్వర్‌లోని మే ఫెయిర్ హెూటల్‌లో సిపిఆర్ ఎమ్మెఎస్, కోల్ ఇండియా బోర్డ్ ఆఫ్ ట్రస్టీల గ్రీవెన్స్ రీడ్రస్సల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏబికెఎంఎస్-బిఎంఎస్ తరుపున పి.మాధవ నాయక్, సీపీఆర్ ఎమ్మెస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సీపీఆర్ ఎంఎస్ - ఎన్ఈ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. సీపీఆర్ఎంఎస్ సభ్యులు ఎంప్యానెల్‌లో లేనటువంటి హాస్పిటల్లో ఎమర్జెన్సీగా ట్రీట్మెంట్ తీసుకుంటే వాటి బిల్స్ సిజిహెచ్ఎస్ టారిఫ్ ప్రకారం చెల్లించాలని, సిపీఆర్ఎంఎస్ సభ్యులు లైవ్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాన్ ద్వారా తీసుకునే ఏర్పాటు చేయాలని, సీపీ ఆర్ ఎం ఎస్ సభ్యులకు వైద్య/చికిత్స బిల్లులను ఏమాత్రం జాప్యం లేకుండా 45 రోజులులోగా తప్పనిసరిగా చెల్లించాలని, సిపీఆర్ ఎంఎస్ - ఎన్ఈ ట్రస్ట్ బోర్డు భవిష్యత్తులో కొనసాగింపునకు ఆర్థికపరమైన విషయాలు డిపాజిట్లు తదితర విషయాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ యోజన చేయాలని, ఈ విషయంపై ఉన్నత కమిటీలో చర్చింటకు ఏర్పాటు చేయాలని సూచించారు. సి పీ ఆర్ ఎం ఎస్ సభ్యుల డేటా ఆన్లైన్ చేయాలని, స్మార్ట్ కార్డు సభ్యులందరికీ జారీ చేయుటకు తగిన చర్యలు తీసుకొనుటకు సింగరేణి, ఎన్టిపిసి సంస్థల లో అమలు చేస్తున్న వాటిపై అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలి.

క్లిష్టమైన వ్యాధులు అనగా కిడ్నీ, గుండె, క్యాన్సర్, పెరాలసిస్ తదితర వ్యాధులకు అపరిమిత ఖర్చులు చేయవలసిన అవసరం ఉంది.కావున అట్టి వ్యాధులఖర్చులు 8 లక్షల వైద్య సౌకర్యం నుండి మినయించకూడదు. 8 లక్షల డబ్బులకు సంబంధం లేకుండానే అన్ లిమిటెడ్ గా ఖర్చు చేయాలని, దీనికి సంబంధించి మరొకసారి తగిన సర్కులర్ జారీ చేయాలి.లివర్ సిరోసిస్ రోగులను అన్లిమిటెడ్ క్లిష్టమైన వ్యాధిగా గుర్తించి వైద్యశాల సౌకర్యం కల్పించాలని కోరగా దీన్ని పరిశీలన చేయుటకు అంగీకరించారు. కోల్ ఇండియా కంపెనీలలో సి పీ ఆర్ ఎం ఎస్ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయని చోట వెంటనే ఏర్పాటు చేయుటకు తగిన ఆదేశాలు ఇవ్వాలి.ఈ సమావేశము సి పీ ఆర్ ఎం ఎస్ -ఎన్ఈ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ కార్యదర్శి గౌతమ్ బెనర్జీ అధ్యక్షతన జరిగినది.

## కేంద్ర సిఐఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 07 (జనం సాక్షి) :** రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీఐఎస్ఎఫ్ బలగాలతో గురువారం నాడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ నాఖా చౌరస్తా, హుస్సేనిపుర, ఖాన్ పుర, గాంధీ రోడ్, అశోక్ నగర్, కిసాన్ నగర్, మంచిర్యాల చౌరస్తా వద్ద ముగిసింది. జమ్మికుంట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విలాసాగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌నందు సి.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సి.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, జమ్మికుంట ఇన్స్పెక్టర్ రవికుమార్, సురేష్ (ఆర్.ఐ.అడ్మిన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 07 (జనం సాక్షి) :** ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం నాడు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిశీలించారు. పెండింగ్ లో వున్న కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కమిషనరేట్ ఫిర్యాదుల కేంద్రం ద్వారా వచ్చే ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరితగతిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణా, బెల్టు షాపుల నడిపేవారిపై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుబడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వివోఏ ఆకుల వసంత



**బయ్యారం ప్రతినిధి, మార్చి7(జనంసాక్షి ):** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. వివోఏలు గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న బాధ్యతలను అభినందిస్తూ వారిని మరింత ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన గ్రామస్థాయి వీవోఏలనుండి ఉత్తమ మహిళలను ఎంపిక చేయగా బయ్యారం మండలం బాలాజీపేట గ్రామానికి చెందిన వివోఏ ఆకుల వసంతను ఉత్తమ మహిళగా ఎంపికయ్యారు.ఉత్తమ మహిళగా ఎంపికైన ఆకుల వసంత(వివోఏ) కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఉత్తమ మహిళగా ఎంపికైన ఆకుల వసంత కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.వివోఏ లు అందరూ ఇదే స్థాయిలో ఎదగాలని అయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు అధికారులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# అది అనొద్దు.. ఆవిడ అనండి!

- మహిళా దినోత్సవ సభలో నోరు జారిన ఎమ్మెల్యే
- సరిచేసిన మున్సిపల్ చైర్ పర్సన్



**జగిత్యాల ప్రతినిధి, మార్చ్ 7 (జనం సాక్షి):** ఎంత ప్రేమ ప్రేమ ఉన్న మహిళా దినోత్సవ వేడుకల్లో వందలాది మంది మహిళల ముందు కట్టుకున్న భార్యను అది ఇది అని సంబోధించకూడదని ఒక ఎమ్మెల్యేకు కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ హితవు పలికే సంఘటన జగిత్యాల కలెక్టరేట్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జగిత్యాల కలెక్టరేట్ భవనంలో గురువారం ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవసభ ను జిల్లా మాత శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష అధ్యక్షతన సభకు ముఖ్య అతిథులుగా జగిత్యాల కోరుట్ల ఎమ్మెల్యేలు హాజరయ్యారు. వందల మంది మహిళ అధికారులు. మహిళలు ట్రాన్స్ జెండర్ లు కూడా పాల్గొన్నారు. ప్రసంగంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రావు మాట్లాడుతూ తన భార్యపై ఉన్న ప్రేమతో ఎమ్మెల్యే కు సంబంధించిన వ్యవహారాలన్నీ అదే చూసుకుంటుందని.. దాని సపోర్ట్ లేకపోతే ఇంత దూరం వచ్చే వాడిని కాదని ప్రసంగం మొదలుపెట్టారు. ఇంతలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎమ్మెల్యేను వారిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ముందు కట్టుకున్న భార్యను అది ఇది అనడం తప్పుకు దారితీస్తుందని మహిళలను అగౌరవపరచడమే అవుతుందని ఆవిడని సంబోధించమని హితవు పలికారు. దీంతో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రావు నేను మా భార్య ఇంట్లో కూడా ఇలానే పిలుస్తా కాబట్టి అదే అలవాటుగా మాట్లాడాను తప్పుగా అనుకోవద్దు అని ముందున్న మహిళలకు స్టేజి పైన ఉన్న మహిళా అధికారులకు సర్దు చెప్పుకునే ప్రయత్నం చేశారు. దీంతో సభకు హాజరైన మహిళలు గుసగుసలాడడం గమనార్హం.

## కాకతీయుల కాలంనాటి ఆలయానికి పూర్వవైభవం

- జనం సాక్షి కథనానికి స్పందించిన జిల్లా స్పెషల్ అధికారి సామ్యూల్
- శివరాత్రికి అంగరంగ వైభవంగా జరుగనున్న ఉత్సవాలు



**రేగొండ,మార్చ్07(జనం సాక్షి) :** అనునిత్యం ప్రజా సమస్యల కొరకై పాటుపడే జనం సాక్షి దినపత్రికలో ఈనెల 1వ తేదీన శివ శివా..ఇదేం ఘోరం..! శీర్షికన ప్రచురణ అయిన వార్తకు విశేష స్పందన లభించింది. ఐదవ శతాబ్దం నాటి ఆలయానికి ఆదరణ కరువైందని, ఒకే చోట ఐదుగురు దేవత మూర్తులు కొలువుదీరిన కనీస పూజలకు నోచుకోని వైనం కళ్ళకు కట్టినట్లు ప్రజల ముందు ఉంచిన విషయం తెలిసిందే.కాగా వార్తకు స్పందించిన జిల్లా స్పెషల్ అధికారి సామ్యూల్ ఆలయ ప్రదేశాన్ని సందర్శించి శివరాత్రికి భక్తులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు.శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం కాగా ఈ మేరకు గురువారం అంగరంగ వైభవంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా చేయడానికి కంకణం కట్టుకున్న జనం సాక్షి దినపత్రికకు భక్తులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలోనే పాలమూరు అభివృద్ధి

- అప్పుడు వలసల జిల్లాగా మార్చిన కాంగ్రెస్, టీడీపీలు
- రేవంత్ రెడ్డి విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- బిఆర్ఎస్ పై చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి టౌన్, మార్చి 7 (జనంసాక్షి) :** పాలమూరు జిల్లా వెనుకబడిన జిల్లాను అభివృద్ధి చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని వలసలకు వెళుతుంటే టిఆర్ఎస్ హయాంలో వలసలు లేకుండా చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు వేదికగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మహబూబ్ నగర్ వెనుకబాటు తనానికి కారణం నాటి టిడిపి, కాంగ్రెస్ పాలన రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలన్నారు. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు, పాలమూరు పాలిట శాపాలుగా మారాయన్నారు. పాలమూరు వలసలకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. గత పార్టీలు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదు. తాము పెండింగ్ ప్రాజెక్టును రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చామని, అలాంటి కేసీఆర్‌ను తిట్టడం అవివేకం తీవ్రంగా ఖండిస్తున్నామని, పేగులు మెడలో వేసుకొని రాక్షసులు తిరుగుతరు. ముఖ్యమంత్రి మాట్లాడే భాషనా పడిగట్టు పదాలు, పరుష పదజాలంతో పరిపాలన సాగదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నట్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మంచిపేరు తెచ్చుకోవాలంటే వల్గారిటీ కాదు, చిల్లర మల్లర భాష మాట్లాడి పదవి గౌరవం తగ్గించుకోవద్దని, తన ఎత్తు గురించి ఆయన మాట్లాడుతారని, తాను అలా మాట్లాడి విలువ తగ్గించుకోనన్నారు. కుసంస్కాంగా మాట్లాడటం వల్ల విలువ దిగజారుతుందన్నారు. భవిష్యత్‌లో రాజకీయాలకు వచ్చే వారికి స్ఫూర్తిగా మనం ఉండాలనే విలువలతో తానుంటన్నారు. ఎంత ఎత్తు ఉన్నమన్నది కాదు, ప్రజల కోసం ఎంత గట్టిక పని చేసినం అన్నది ముఖ్యమని, కేసీఆర్ కిట్లు తెస్తే, రేవంత్ రెడ్డి తిట్లతో పోటీ పడుతున్నడని, మహబూబ్ నగర్ జిల్లా ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నడని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ఎన్ని బతుకులు బాగుపడ్డాయి. ఎన్ని కొత్త జిల్లాలు ఏర్పడ్డాయని, ఎన్ని రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పడ్డాయని, చూస్తే కేసీఆర్ ఏం చేశారో రేవంత్ రెడ్డికి అర్థం అవుతుందని తెలిపారు. పదేళ్లు చంద్రబాబు దత్తత తీసుకొని ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని తెలిపారు.

వలసలకు నిలయం నాటి పాలకులు చేస్తే, వ్యవసాయానికి నిలయం చేసింది కేసీఆర్ తన తండ్రి చనిపోతే స్నానం చేసేందుకు నీళ్లు లేక నెత్తి మీద నీళ్లు చల్లుకొని వెళ్లినా అని స్వయంగా రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ సమయంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టులను కాగితాలకు పరిమితం చేసింది కాంగ్రెస్ కాదా? అని, పాలమూరు కరువుతో రాజకీయాలు చేసింది కాంగ్రెస్, టిడిపి అని తెలిపారు.

పోతిరెడ్డి పాడుకు బొక్క కొట్టి వైయస్ నీళ్లు తీసుకువెళ్తే రేవంత్ రెడ్డి మాట్లాడడా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి,బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను నాడు కాంగ్రెస్ ఎందుకు పూర్తి చేయలేదన్నారు. బొంబాయి బస్సులు బంద్ అయ్యేలా చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, వాస్తవాలు కప్పి పెట్టి కేసీఆర్ మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నడని, పాలమూరు ప్రాజెక్టు 80శాతం అయ్యిందని తెలిపారు. కాల్వలు పూర్తి చేసి నీళ్లు ఇవ్వండని, తాగు, సాగు, విద్య, పరిపాలనలో పాలమూరును అగ్రస్థానంలో నిలబెట్టింది కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. 5 మెడికల్ కాలేజీలు ప్రారంభించామని, 60 ఏండ్ల మీ పాలనలో ఒక్క కాలేజీ ఏర్పాటు చేయలేదని తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే ఆరు నెలల్లో నీళ్ల వాటా తేల్చే ప్రయత్నం చేయండని, తాము పోరాటం చేసి కొత్త ట్రిబ్యునల్ ఏర్పడేలా చేశామని, నికర జలాలు తెలంగాణ అప్పుడు వస్తాయని, మంచి వాదనలు వినిపించండని, పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ప్రజలను దృష్టి మరల్చే యత్నం సరికాదని, ఓట్లు సీట్లే కాదు నిజాయతీగా పని చేయాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వీరనారి సుమయ్య(రజి)



*అది క్రీస్తు శకం 7వ శతాబ్ది కాలం.అరబ్బు ఖండమంతా అగ్రవర్ణ అహంకారానికీ,మూఢ నమ్మకాలకూ ఆలవాలమైన కాలం.స్త్రీలు వారి దృష్టిలో పశువుల కన్నా హీనం.ఆడపిల్ల పుట్టడం అవమానంగా భావించి ఎడారుల్లో సజీవంగా పాతేసేవారు.అరబ్బు సర్దార్ల పురుషాహంకారానికీ,ఆగడాలకు హద్దులుండేవి కావు.మనుషులను అమ్మటం,కొనటం అనే బానిస విధానం అమలులో ఉండేది.అలాంటి గడ్డు కాలంలో ఓ బానిస స్త్రీ విన్పించిన ధిక్కార స్వరం మక్కా సర్దార్లను కుదిపేసింది.ఆమె పేరు సుమయ్య.*

సుమయ్య ఓ సామాన్య బానిస స్త్రీ.అబూహుజైఫా అనే యజమాని రక్షణలో ఉండేది.తనకు యాసిర్ అనే యువకునితో వివాహం జరిగాక అబూహుజైఫా ఉదారత్వంతో బానిసత్వం నుండి విముక్తి పొందింది.సమాజంలో తను,తన భర్త నిమ్నజాతి వారిలా చూడబడటం,అరబ్బు సర్దార్ల దయాదాక్షిణ్యాలపై బతకాల్సిరావటం ఆమెను కృంగదీసేది.మనుషుల్లో తెల్లవాళ్ళు,నల్లవాళ్ళు,అరబ్బులు,అరబ్బేతరులు అనే తేడాలతో కొనసాగుతున్న అసమ సమాజంపై అసంతృప్తి అధికంగా ఉండేది.తన కుమారుడైన అబూఅమ్మార్ ను సైతం ఇలాంటి విప్లవ భావాలతో పెంచింది.ఆ తరువాత చరిత్ర ఆమెను మర్చిపోయింది.ఆమె వృద్ధాప్యంలో అడుగు పెట్టేసరికి చరిత్రకు ఆమెను పట్టించుకోవటం అవసరమైంది.ఆమె ఒక మామూలు స్త్రీలా తన జీవితం గడిపివుంటే ఆమె చరిత్రకు అవసరమయ్యేది కాదు.ఆ వృద్ధనారి అరేబియా సర్దార్లకు వ్యతిరేకంగా గళమెత్తడంతో చరిత్ర ఆమెను గమనించడం మొదలుపెట్టింది.తను ఇలా మారడానికి కారణం దైవప్రవక్త ముహమ్మద్(స) ప్రారంభించిన ఉద్యమం.అరేబియా ధనిక భూస్వాముల దోపిడీకి,అగ్రవర్ణ అహంకారానికీ వ్యతిరేకంగా ప్రవక్త ముహమ్మద్(స)గొప్ప విప్లవాన్నే లేవదీసారు.నాటి విగ్రహారాధనకు వ్యతిరేకంగా ఏక దైవారాధన,మనుషులంతా ఒక్కటేనని చెప్పి సామాజిక అసమానతలను వ్యతిరేకించడం, అరేబియా సర్దార్ల ఆర్థిక దోపిడీని వ్యతిరేకించి ఆర్థిక సమానత్వాన్ని గురించి బోధించటం , శ్రమదోపిడీని ప్రశ్నించటం అరేబియా ధనిక వర్గానికి మింగుడుపడలేదు.ప్రవక్త పై,ఆయన సహచరులపై హింసా,దౌర్జన్యాలకు పాల్పడటం మొదలైంది.ఈ ఉద్యమ ప్రభావం సుమయ్య పై పడింది.తను,తన భర్త,కుమారుడు ప్రవక్త అనుచరులుగా మారి ఆ మహోద్యమంలో పాల్గొన్నారు.శివారు ప్రాంతంలో అర?మ్ అనే వ్యక్తి ఇల్లు ప్రవక్త ప్రారంభించిన సామాజిక, ఆధ్యాత్మిక ఉద్యమానికి కేంద్రంగా ఉండేది.సమాజంలోని దళితులు,నిరుపేదలు ,బానిసలు ప్రవక్తతో సమాలోచనలు జరిపేవారు.

ఈ కారణంగా సుమయ్య కుటుంబంపై నిషేధం విధించబడింది.అరేబియాలో ఇక ఏ మహిళ గళమెత్తకుండా సుమయ్యపై దాడికి దిగారు.క్రూరుడైన అబూజహల్ తన పరివారంతో సుమయ్య ఇంటిని చుట్టుముట్టాడు.సుమయ్యను, ఆమె కుటుంబాన్ని కొరడాలతో కొడుతూ దుర్భాషలాడుతూ వీధుల్లో నడిపించారు.తనతో సహా తన భర్త,బిడ్డ ప్రాణాలు సంకటంలో పడినప్పటికీ ఆ స్త్రీ మూర్తి చలించలేదు.అబూజహల్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా సరే తమ పెత్తందారీతనానికి వ్యతిరేకంగా నోరు విప్పినా,ప్రవక్త ముహమ్మద్(స)ను అనుసరించినా ఇదే గతి పట్టుందని హెచ్చరించాడు.సుమయ్య భర్తను కట్టేసి సమయ్యను జుట్టు పట్టి లాగుతూ తీవ్రంగా గాయపర్చాడు.సుమయ్య దేహమంతా రక్తసిక్తమయ్యింది.ఇప్పటికైనా మా హుకుంకు తలవంచుతావా అంటూ బెదిరించాడు.ఆ వీరనారి ప్రవక్త మార్గాన్ని వీడేది లేదని ఖరాఖండిగా చెప్పారు. సుమయ్య కడుపులో శూలాన్ని బలంగా దించుతాడు దుష్టుడైన అబూజహల. నెత్తుటి ముద్దగా మారిన సుమయ్య కాళ్ళకు చెరోవైపు తాళ్ళు కట్టి రెండుగుర్రాలతో దౌడు తీయిస్తారు.సుమయ్య భర్త,కుమారుడు చూస్తూ ఉండగానే ఆమె శరీరం రెండుగా చీలిపోతుంది.అలా ప్రాణం పోతుండగా ఆమె పలికిన చివరి పలుకులు "లాయిలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలుల్లాహ్".అలా ఇస్లాం చరిత్రలో హక్కుల కోసం అమరత్వం పొందిన వీరనారిగా ఆమెను చరిత్ర గౌరవించింది.

**- కవి కరీముల్లా**

# ఎదనిండా వెతలు మోస్తూ..

***ఎదనిండా వెతలు మోస్తూ.. మదినిండా.. మమతలు పంచేదే స్త్రీ!ఈ రోజు దేశంలో ఈ పురుషాధిక్య సమాజం లో తమ హక్కుల కోసం పోరాడే చైతన్యం ఉంటే తప్ప మన గలగడం కష్ట తరంగానే పరిస్థితులు ఉన్నాయి. గత పది ఏండ్ల కాలంలో దేశంలోని ఆడబిడ్డల పరిస్థితి చాలా, అంటే గతం లో ఎన్నడూ లేని విధంగా కష్టాల పాలు అవుతున్నది. కాపాడాల్సిన వారే కాటు వేస్తున్న పరిస్థితి ఉన్నది. మణిపూర్ లో జరుగుతున్న రెండు వర్గాల మధ్యన ఘర్షణల్లో నష్టపోతున్నది ఆడబిడ్డలే ఎక్కువ ఉన్నారు. అక్కడ దుండగులు ఇద్దరు యువతులను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన సంఘటన సభ్య దేశం లోని సమాజానికి సవాల్, సిగ్గు చేటు లాంటిది.***



దేశంలో బేటీ బచావో, బడావో, పడావో అనే నినాదం వట్టి మాట అయిపోయింది.పీఎం మోడీ మాటలకు, చేతలకు అస్సలు పొంతనే లేదు.ఆడబిడ్డ లకు రక్షణ లేదు!సభ్యసమాజం లో మహిళ కుటుంబం లో ఎన్ని బాధ్యతలు పోషించినప్పటికి అమ్మ బాధ్యత కూడా అందులో ఉంటుంది కాబట్టి మహిళ అంటే అమ్మే...భార్య లో అమ్మను చూసుకునే వారూ ఉన్నారు. కుటుంబం ప్రారంభం, పుట్టుక, అన్నింటికీ మహిళలే కారణం!వారు లేని సమాజం, జగము ను ఊహించుకోలేము!.. ఈ విషయాలు తెలిసి కూడా రోజు రోజుకు మహిళల పట్ల గౌరవం పెరగడం బదులు తగ్గుతుంది.గృహిణుల పరిస్థితి దేశంలో 60 శాతం ఆందోళనకరంగా ఉంది. మహిళల పై మైనారిటీ తీరని పిల్లల పైన హింస ..అత్యాచారాలు పెరుగుతూనే పోతున్నాయి. అంతర్గతంగా కుటుంబాల లోనే ఇవి ఎక్కువ కనిపిస్తున్నాయి. ఎదుటి వారి అవసరాలు బలహీనతలు ఆసరాగా చేసుకుని అమ్మాయిలను..పసి పిల్లలను అతి దగ్గర ఉన్న బంధువులు,మిత్రులు లొంగ తీసుకునే అవకాశం ను వినియోగించుకోవడం ఇటీవల పెరిగింది. ఇలాంటి సంఘటనలు చాలా వరకు వెలుగు చూశాయి.. చూస్తున్నాయి. ఇలాంటి వి జరుగకుండా ఆయా కుటుంబాల్లో జాగ్రత్తలు కట్టడులు పాటించే కన్నా ముందు ఇలాంటి మనుషులు సంఘటనలకు సంబంధించి పిల్లలను జాగృతమ్ చేయాలి. మంచి చెడులు ఉన్నాయని వారికి చెప్పాలి. ప్రేమ పేరుతో ఉన్మాదం పైన అవగాహన కూడా ఖచ్చితంగా ఉండాలి. కట్నం వేధింపులు కన్నా ప్రేమ వ్యవహారం వేధింపులు ఎక్కువ కనిపిస్తున్నాయి. మగ పిల్లలున్న కుటుంబాల్లో మహిళల పట్ల గౌరవం పెంచే విధంగా ఆయా ఇంటి పెద్దలు చిన్న తనం నుంచే పిల్లలను మార్గదర్శనం చేయాలి.. ప్రేమిస్తాలేదని యువతిని చంపడం.. అడ్డుతగులుతున్నాడని, ఆమె తండ్రిని చంపడం లాంటి సంఘటనలు. ఒంటరి మహిళ, యువతుల పై అత్యాచారం లాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఎన్ని విధాలుగా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి..

## పెరుగుతున్న దాష్టీకాలు

అయినా తగ్గే బదులు సంఘటనలు పెరుగుతున్నాయి.2019 లో దేశంలో మహిళలపై అత్యాచారాలు ఇతర దాష్టికాల సంఘటనలు ఎన్సీఆర్బీ రిపోర్ట్ ప్రకారం 405861 జరిగాయి. ప్రతీ రోజూ 66 అత్యాచార.. బలాత్కారం కేసులు నమోదు అవుతున్న దాఖలాలు ఉన్నాయి.2018 ని పోల్చితే 2019 లో 7.3 శాతం పెరుగుదల ఉంది. వరసగా2015లో 329243కేసులు..2016 లో 338984 కేసులు..2017లో359849 కేసులు నమోదు కాగా ఇందులో32559 అత్యాచారం కేసులు నమోదయ్యాయి..2018 లో 33356 కేసులున్న దాఖలాలు ఉన్నాయి. ఫాస్ట్ ట్రాక్లు ఏర్పాటు చేసిన నిందితులకు కేస్ లలో శిక్షలు పడింది తక్కువే...2017 లోని కేసులలో కేవలం 24 శాతం మాత్రమే శిక్షలు పడినై..నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ (ఎన్ సి డబ్ల్యు ) ప్రకారం2021లో మహిళల పై జరిగిన క్రైమ్ ల సంఖ్య ఫిర్యాదుల సంఖ్య31000ఉంది.2020 సంవత్సరాన్ని పోలిస్తే ఇది 46 శాతం ఎక్కువ ఎందుకంటే 2020లోఫిర్యాదుల సంఖ్య 23722 ఉంది.2019 కన్నా 2020లో30 శాతం పెరిగింది.ప్రతి రోజు 66మంది దేశంలో అత్యాచారాలు జరుగుతున్నాయని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి.2022 మొత్తం గా,2024 ఫిబ్రవరి దాక చూసినా మార్పు లేదు. భేటీ బచావో,భేటీ బడావో..నినాదం ప్రచారానికి పరిమితం అయింది.చాలా సంఘటనలు రిపోర్ట్ కూడా కావడం లేదు.ఉత్తరప్రదేశ్..ఢిల్లీ లు ఇందులో టాప్ లో ఉన్నాయి.2021-22లో యూపీలో10.084ఫిర్యాదులు అందగా ఢిల్లీలో 2147 ఫిర్యాదులు అందాయి. 2923 పెళ్లి అనంతరం వేధింపులకు గురి అయిన మహిళలు ఫిర్యాదులు చేశారు.1002మంది రేప్ కు గురి కాబడిన అట్టెం టూ రేప్ ఫిర్యాదులు ఎన్ సి డబ్ల్యు కు అందిన దాఖలాలు ఉన్నాయి.. 2023-24 లోను ఇదే పరిస్థితి ఉంది.మిగిలిన వారు నేరం చేసి బాజాప్త నిర్దోషులుగా బయటికి వచ్చి 50 శాతంకు పైగా తిరిగి నేరాలు చేస్తూనే ఉన్నారు... ఇక్కడ నేరం చేస్తున్న వారిలో 80 శాతం మందికి ఏదో ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన వారు లేదా అండ దండలతో ఉండడం,ఈ కారణంగా పోలీసులు వారికి మద్దతుగా నిలవడం.. అరెస్ట్ చేసి జైలుకు పంపినా కేస్ కోర్టులో వీగి పోయే విధంగా లేదా బాధితురాలు కుటుంబం బలహీనతలు లేదా వారి పై రాజకీయ ఇతరత్రా ఒత్తిళ్లు, బెదిరింపుల,ప్రభావం వల్ల కేసులు సాక్ష్యాలు లేక కొట్టివేత లు షరా మాములు అయిపోయింది. ఉత్తర భారతంలో ఇది ఎక్కువగా ఉంటుంది.. నిందితులు అంతకు ముందు ఆయా పార్టీల ప్రముఖులతో దిగిన ఫోటోలు నేరం జరిగిన తర్వాత ప్రత్యర్థులు బయట పెట్టడం ఒక కొత్త ట్రెండ్ అయింది...కాదేదీ తమ రాజకీయ ప్రయోజనాలకు అతీతం అనే విధంగా ఇలాంటి సంఘటనలను రాజఖ్రియులు వాడుకోవడం మన దేశంలో తురుపుముక్క దొరికిందని సంబురపడి పోయి.. బాధితుల పరువు ప్రతిష్టలు పట్టని వారు లీకులు ఇవ్వడానికి వెనుకాడటం లేదు... నేతల సంగతి ఇలాగే ఉంటుంది... మహిళల పై అత్యాచారాలు పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్ లోఎక్కువ జరుగుతున్నాయి.. హత్రాస్ లోనే యువతి పై అత్యాచారం, హత్య. కుటుంబ సభ్యులు పాల్గొనకుండానే శవాన్ని కాల్చేసిన సంఘటన.. మొదలు ఇటీవల ప్రేమించడం లేదని పెళ్లి చేసుకోనంటుందని ఒక యువతి తండ్రిని యువకుడు కాల్చి చంపిన సంఘటన ఉత్తరప్రదేశ్ లోనే జరిగింది..

## యూపీలోనే ఎక్కువ నేరాలు

దేశంలోని మహిళల పై జరుగుతున్న నేరాలు లో యూపీ లో 18 నుంచి22 శాతం ఉన్నాయి.ఎన్సిఆర్బి ప్రకారం దేశంలో 2022 లో 4,45,256 కేసులు మహిళల మీద దాష్టికాలకు సంబంధించి రిజిస్టర్డ్ అయ్యాయి. గంటకు 51 ఎఫ్ఐఆర్ లు జారీ అవుతున్న పరిస్థితి ఉన్నది.క్రైమ్ ఇన్ ఇండియా డేటా ప్రకారం లక్షలో 75.8 శాతం పిర్యాదుల్లో 66.4 శాతం మాత్రమే నమోదు అవుతున్నాయి.2022 లో 85,000 కేసులు కిడ్నాప్ సహా నమోదు కాగా,2024 ఫిబ్రవరి నాటికే రేప్ సహా 31,000 %౦%కేసులు నమోదు అయ్యాయి.2023 లో యూపీ లో 65,743, రాజస్థాన్ లో 45,058, బెంగాల్ లో 34,738, మహారాష్ట్ర లో 45,331, మధ్యప్రదేశ్ లో 32,765 కేసులు మహిళల మీద దాష్టికాలవి నమోదు అయ్యాయి.మొత్తం ఐదు రాష్ట్రాల్లోనే ఇలా 2,23,635 కేసులు నమోదు అయ్యాయి. ఇవి దేశంలోని మొత్తం కేసులలో 50.2 శాతం అన్నమాట.2023 డిసెంబర్ 5 నాటికి ఆ ఏడాది 3,635 అత్యాచారం కేసులు నమోదు కాగా ఇందులో 497 జైపూర్,370 ముంబై, ఢిల్లీ లో 1,204 కేసులు ఉన్నాయి. దేశ రాజధాని అయిన ఢిల్లీ దేశంలోనే మహిళలకు అన్సేఫ్ సిటీ గా పేర్కొన బడడం ఆందోళన కరం!ఇది మహా నగరాల పరిస్థితి ఉన్నది.

## స్వీయ రక్షణ కోసం

మొత్తానికి భారత దేశం కు స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ చెప్పినట్లు అర్ధరాత్రి కూడా ఒక స్త్రీ సురక్షితంగా బయటకు వెళ్లి ఇంటికి వచ్చే పరిస్థితులు ఎప్పుడు వస్తాయో అని వేచి చూసే కన్నా అందుకు అడ్డంకులను చైతన్య వంతులై మహిళలు తొలగించుకుంటు స్వీయ రక్షణ కోసం నూతన ఆలోచనా విధానం తో ముందుకు సాగాలి. కేంద్రం వద్దు మహాప్రభో అంటూ ఎంత మాత్రం రైతు గోడు పట్టకుండా ఆదాని.. అంబానీ లాంటి కార్పొరేట్ ల క్షేమం వారికి శ్రమను దోచిపెట్టే తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని..వాటిని రద్దు చేసే దాకా 378 రోజులు అన్నదాతలు ఢిల్లీ చుట్టూ బోర్డర్లలో చేసిన సత్యాగ్రహంలో ప్రధాన పాత్ర పోషించిన ఉద్యమానికి కొంగు బంగారంగా నిలిచిన మహిళల స్పూర్తితో ముందుకు సాగాలి! షాహిన్ భాగ్ పోరాటం, మహిళా రెజ్ లర్ ల పై బీజేపీ ఎంపీ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా సాగిన పోరు, బిల్ కీస్ బాను న్యాయ పోరాటం సాక్షిగా,..స్వీయ రక్షణ దిశ, నిర్దేశం తో సామాజిక ఆర్థిక గ్యారంటీ కోసం ఉద్యమించాలి... పురుషులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం.. ఆస్తి హక్కు.. చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్స్ కోసం సైతం ఉద్యమించాలి...ఉత్తరప్రదేశ్ లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ప్రియాంకా గాంధీ నేతృత్వంలో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 40 శాతం టిక్కెట్లు ఇవ్వడం మంచి పరిణామం. ఇది దేశమంతా ప్రస్తుతం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోను కొనసాగాలని ఆశిద్దాం.అన్ని రాజకీయ పార్టీలు ఇదే దిశన ముందుకు సాగుతాయని ఆశిద్దాం. మన ఆడబిడ్డలను కాపాడుకుందాం..మన కనురెప్పలు.. మనకు జన్మనిచ్చిన తల్లి ని గౌరవిద్దాం.... అమ్మలూ జిందాబాద్.. అందరు అమ్మలకు,అక్కలకు,చెల్లెండ్లకు,మొత్తం సకల మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

# ఆకాశమే హద్దుగా చట్టసభల్లో మగువ స్వరం!

***ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమితమన్న భావన అందరిలోను ఉండేది. కాని నేడు ఎందు లోనూ తీసిపోమ్మంటూ ముందుకు దూసుకెళ్తున్నారు మహిళలు. పలు రంగాల్లో ప్రతిభను కనబరుస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారు. లాలించే అమ్మగా....ప్రేమించే ప్రియురాలి గా.. అప్యాయతను పంచే సోదరిగా...ఇలా ఎన్నోపాత్రలు పోషిస్తూ అప్యాయత అనురాగాలను పంచుతున్నారు. అంది వచ్చిన అవకాశాలను ఆయుధంగా మల్చుకొని ఆకాశమే హద్దుగా...అన్నింటా ముందు వరుసలో నిలుస్తున్నారు మహిళలు.అయినా మహిళల పట్ల వివక్ష కొనసాగుతునే ఉంది. రోజు రోజుకు మహిళలపై వేదింపులు పెరిగిపోతున్నప్పటికీ మహిళ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లేదు.ఆడది అబల కాదు సబల అని నిరూపించుకుంటూ ఆధునిక సాంకేతిక యుగంలో అన్ని రంగాల్లో దూసుకపోతున్న ధీరవనితల స్ఫూర్తితో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను విశ్వ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.ఈ రోజు ఒక చారిత్రాత్మక ప్రాధాన్యత గల రోజుగా చరిత్ర పుటల్లో నిలుస్తుంది.1857లో అమెరికాలోని పశ్చిమ పెన్సిల్వేనియా ప్రాంతంలోని ఒక వస్త్ర మిల్లులో పురుషులతో సమానమైన వేతనం కోసం మహిళలు సమ్మెకు దిగి మార్చి 8న విజయం సాధించారని చరిత్ర చెప్పుచున్నది. భారతదేశంలోని ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన మగువలకు గుర్తింపుగా 'నారీ శక్తి పురస్కారం' అంతర్జాతీయ మహిళా దినోత్సవం "మార్చి 8" రోజున భారత రాష్ట్రపతి చే అందజేయపడుతుంది.***

రాజకీయ పార్టీల మనుగడ కోసం మహిళలను పతాకశీర్షికన నిలబెట్టే ప్రయత్నం పోటాపోటీగా జరుగుతుంది.నమ్మితే మగవారితో పోలిస్తే మహిళలు రాజకీయ రంగంలో మరింత రాణించవనే అభిప్రాయం ఏర్పడింది.మహిళలు నీతి, నిజాయతీ విషయంలో పురుషులకన్నా కూడా మెరుగేనని తాజాగా నిర్వహించిన అమెరికాలోని రైస్ యూనివర్సిటీకి చెందిన ఒక అంతర్జాతీయ సర్వే తేల్చిచెప్పింది.ఈ అధ్యయనంలో మగవారికన్నా కూడా మహిళలు ఎంతో నీతి, నిజాయతీతో ఉంటారని తేలింది.గత పదేళ్లలో రాజకీయాల్లో సమాజ సేవకు బదులుగా ఆస్తులను కూడబెట్టుకుని,డబ్బును పోగేసుకున్న మగవారి శాతం పెరిగిందని, సంపాదన విషయంలో ఆడవారు వెనుకబడి ఉన్నారని ఈ సర్వే వెల్లడించింది.అవినీతికి పాల్పడి అవినీతి నిరోధక శాఖకు దొరికిన, అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న సంఖ్యకూడా మగవారిదే అగ్రస్థానం.ఆయా దేశాల్లో బయటపడిన కుంభకోణాలు,రాజకీయ నాయకుల అక్రమాస్తులు, అవినీతి కేసులు ఇలా వివిధ రకాలకు సంబంధించిన సమాచారాన్ని తెప్పించుకుని తమ సర్వేని నిర్వహించారు.ఈ సర్వేలో మగవారికన్నా కూడా మగువలపై ఎక్కువగా నమ్మకాన్ని పెట్టుకోవచ్చని తేలింది.కానీ ఇప్పటికీ అనేక ఉద్యోగాల్లో ప్రభుత్వాలు స్త్రీల ప్రాతినిథ్యం కల్పించడం లేదు. స్త్రీ పురుషులు ఇరువురికి సమాన అవకాశాలు ప్రైవేటు రంగంలో కూడా ఖచ్చితంగా అమలు చేస్తే తప్ప "సమాన అవకాశాలు" అనే పదానికి అర్ధమే లేదు. మహిళలు వృత్తి, వ్యాపారాల్లో రాణించిన ప్రజా జీవితంలో వారి పాత్ర ఇప్పటికి పరిమితంగానే కొనసాగుతుంది.

మూడు దశాబ్దాలుగా హెచ్ డి దేవేగౌడ ,అటల్ బిహారీ వాజపేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో బిల్లు లోకసభ ఆమోదానికి నోచుకోలేదు. 2014 లో ఏర్పడిన మోడీ ప్రభుత్వం మొదటి దఫాలో అమలుకు శ్రద్ధ చూపించలేదు. మూడవసారి ఎన్నికల్లో గెలవాలనే సంకల్పముతో నూతన పార్లమెంట్ భవనంలో సరికొత్త ఆలోచనతో మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించబడిన 128వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు 454ఓట్లతో ఆమోదింపజేసింది. ఈ విషయంలో భారత రాజకీయ వ్యవస్థ అరుదైన ఏకాభిప్రాయం కనబర్చింది. మేము సగం ..మాకు సగం అనే నినాదానికి అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో జై కొట్టినాయి.తెలంగాణ రాష్ట్ర అవిర్భావం తర్వాత తొలి సీఎం కేసీఆర్ ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా అదనపు డీజీపీ స్థాయి అధికారి నేతృత్వంలో ప్రత్యేకంగా "ఉమెన్ సేఫ్టీ వింగ్"ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాడులు, అకృత్యాలు జరిగితే రక్షించే ప్రత్యేక వ్యవస్థ ఒకటి ఉందన్న ఆత్మవిశ్వాసం మహిళల్లో పెరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువైఉంటారనే భావంతో మహిళలను ఆర్థిక, రాజకీయ స్వాలంబన కోసం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగానే ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా మహిళా ఆర్థిక పరిపుష్టి ప్రధాన అంశంగా ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్,రాజీవ్ ఆరోగ్యశ్రీ అందిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు మహిళను విజయవంతంగా అమలు చేస్తున్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా భద్రతా విభాగం కింద 'షీ' టీమ్స్, భరోసా, షీ సైబర్ ల్యాబ్ ఉపవిభాగాలు సమర్థంగా పనిచేస్తున్నాయి. స్త్రీల రాజకీయ ప్రాతినిథ్యం పెరుగుతున్న కొద్దీ కాలక్రమంలో వారిలో రాజకీయ చైతన్యం పెరుగుతుందనేది జగద్విదితం. ప్రస్తుత మహిళా రిజర్వేషన్ చట్టం రూపకల్పన లోపభూయిష్టంగా ఉన్నప్పటికీ, ఏదో ఒక రూపంలో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి, చట్ట సభల్లో గట్టి స్వరం వినిపించడానికి చేసిన ప్రయత్నంగా స్వాగతించాలి.

**(మార్చి 8, అంతర్జాతీయ మహిళ దినోత్సవం)**



**డాక్టర్ సంగని మల్లేశ్వర్**
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

# ఒక్క పునాది రాయి రెండు పరిష్కారాల సోయి



ప్యారడైజ్-శామీర్ పేట మార్గంలో రాజీవ్ రాహదారి హఠాత్తుగా స్వాధీనం-రాకపోకల నిలిపివేతల వేదనకు డిసెంబరు 3నే కాలం చెల్లింది. దాదాపు పదేండ్ల ఆ పీడన తోక ముడిచింది. రోడ్డు పక్కన నిర్దాక్షిణ్యంగా ఎపుడు ఆపేస్తారో అనే రంది తీరింది. సమయానికి గమ్యం చేరడమనే మహద్భాగ్యం ఇక మనందరి "హస్తాల్లో" చిక్కే రోజులకు ముహూర్తం జరిగింది. ఒక్క పునాది రాయి. రెండు పరిష్కారాల సోయిగా అరుదైన రికార్డు. ఇదంతా మార్పు కోరుకుని తీర్పు ఇచ్చిన ప్రజలదే మహత్యం. తన వ్యవసాయ క్షేత్రం/ఫాం హౌస్ కు కడపటి పాలకుడిది "ఇదే రూటు"! ఎపుడు "మాజీ ప్రగతి భవన్" కు వెళ్తారో, ఎర్రవల్లి నివాసానికి ఎపుడు పోతారో వారికే తెలుసు. ఫలితంగా ఆయా దినాల్లో పొద్దస్తమానం రాజీవ్ రాహదారి మీద రోడ్ ఓపెనింగ్ పార్టీ (ఆర్వోపి-లా అండ్ ఆర్డర్ ఐండ్ ట్రాఫిక్ పోలీసులు) రోడ్డును కంప్లీట్ తమ నియంత్రణలో ఉంచుకునేది. సదరు వీవీఐపీ వాహన శ్రేణి దాటే దాకా బిట్లు బిట్లు, పాయింటు, పాయింట్లుగా రహదారి మీద పురుగు కూడా ఉండకుండా అమిత జాగ్రత్తలు కటువుగా పాటించే వారు. సారు వెళ్ళేదాకా అలిసి, సొలసి ఆగమైపోవుడు రకరకాల వాహనదారులకు అయాచిత ప్రాప్తం అయ్యేది. అసలే ట్రాఫికర్ నీడలా వెంటాడే ఆ సడక్ మీద పెద్ద సార్ వాహన పటాటోపం ఆంక్షలు బోనస్ గా ఉండేవి. ఎండా కాలంలోనైతే నరకం తోడై నాట్యమాడేది. ఆర్టీసీ సహా అన్ని వర్గాల ప్రయాణికులు తీవ్రంగా పెదవి విరిచే వారు. ఘోరంగా విసుక్కునే వారు. వాహనదారులు, పాసింజర్లు మరీ అంతలా నలిగిపోయేది. అసెంబ్లీ ఫలితాలు పూర్తిగా వెలువడీ వెలువడక ముందే ట్రెండ్ గ్రహించి..సారు సింగిల్ వాహనంలో ఏ రోజైతే ఇదే రాస్తాలో ఎర్రవల్లి పోయారో అదే రోజు నుంచి ఆకస్మిక ట్రాఫిక్ నిలిపివేతల వెతల నుంచి ప్రయాణికులకు విముక్తి దొరికింది. హైదరాబాద్ కు ఎంట్రీలో అక్షరాలకు అందని ఒత్తిడి ఉండే తొవ్వల్లో ఈ రాజీవ్ రహదారి ఒకటి. రాష్ట్ర రహదారుల్లో హైదరాబాద్-రామగుండం (స్టేట్ హైవే-1) మొదటిది. రద్దీ, ప్రమాదాల్లోనూ దాదాపు నెంబర్ వన్నే! సిద్దిపేట నుంచి శామీర్ పేటకు ఎంత టైం పడుతదో, శామీర్ పేట నుంచి జేబీఎస్/ప్యారడైజ్ కు అంత పడ్తది. సిటీ లోపల ఒక్కోసారి అంతకంటే ఎక్కువనే. ఇటువంటి రహదారి మీద యాతన గతం కానుంది. ప్యారడైజ్ నుంచి శామీర్ పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ కు అల్వాల్ వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మార్చి 7న భూమి పూజ చేశారు. 18.5 కిలోమీటర్ల నిడివి, ఆరు వరుసలతో హెచ్ఎండీఏ తలపెట్టిన ఈ ఛాలెంజింగ్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి.. పబ్లిక్ సుఖ, సురక్షిత, సకాల రాకపోకలను సుసంపన్నం చేయాలనే సీఎం ఆకాంక్ష నెరవేరిన నాటి నుంచి దశాబ్దాల చింత శాశ్వతంగా తీరుతుంది.

**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**హైదరాబాద్**
**9440850384**

## నవ్వుతూ బ్రతకాలి!

నేను పుట్టాను
ఈ లోకంలో ఏడ్చింది
నేను ఏడ్చాను
ఈ లోకం నవ్వింది
నాకింకా ఈ లోకంతో
పని ఏముంది డోంట్ కేర్...
అన్నాడు ఏనాడో
మన మనసుకవి ఆత్రేయ...
నవ్వు నాలుగు విధాల చేటని...
నవ్వు నాలుగు విధాల గ్రేటని...
నవ్వే వాడు భోగి అని...
నవ్వని వాడు రోగి అని...
నవ్వించే వాడు యోగి అని...
నవ్వేవాని చుట్టే
నలుగురుందురని...
ఏడ్చేవాని చుట్టూ ఎవరూ
ఉండరని...
అందుకే "ఏడ్పు" ఏకాంతంలో
నవ్వు నలుగురిలో అన్నారు మన
పెద్దలు
ఔను మిత్రమా..! ఒక్కోసారి నాకు
నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం
లేదు ....
నిజానికి ఎవరేమన్నా...
నవ్వు" నరులకు మాత్రమే ఆ
దైవం
అందించిన ఒక గొప్ప వరమని...
"నవ్వు" ఒక
ఔషధమని...నవ్వేవారంతా
అదృష్టవంతులని...ఆరోగ్యవంతుల
ని...
ఏడ్పు సైతం మంచిదని...
మన కడుపులోని బాధకు...
గుండెల్లోని గుబులుకు...
మనసులోని వ్యధలకు...
ఒక మంచి మందని...పలికిన
మానసిక శాస్త్రవేత్తల మాటే
శిరోధార్యం

**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

## తూట్లు పడ్డ పనిముట్టు...

ఒకరు ఆమెను అడిగారట ఆయన మీ నాన్నన అని...
ఇంకొకరు ఆయన్ని అడిగారట ఆమె నీ "పెద్ద బిడ్డన" అని...!!
వాళ్ల పెద్దవాళ్ళు అడిగినోళ్లను కూడా పెండ్లికి పిలిస్తే ఐపోవు...
వాళ్ళకి సమాధానం దొరికి...
ముక్కు మీద వేలేసుకునేవాళ్లు.
పెద్దోల్లు వాళ్ళ బంధాలు నిలుపుకోవడానికి వీళ్ళ దేహాలను అడ్డంగా వాడుకొని...
వాళ్ల రాకపోకలకు ముహూర్తం పెట్టుకున్నారు.....
ఆఖరికి ఆమె అత్తారింట్లో మూలకున్న చీపిరిలా మారింది...
ఇక ఆమెకి చీకటి అంటే భయం పట్టుకుంది...
ఆమెలా ఎన్నో మూగజీవులు ఆమె చుట్టూ ఉన్నవ్...
ఒక పక్క గంప కింద కోడి తన పిల్లల్ని రెక్కల కింద దాచుకొని నిద్ర పోతుంది.....
ఇంకో పక్క గొడ్లు తన దూడేను చూసుకుంటూ నెమరు వేస్తున్నావ్..
సజ్జ మీద పిల్లి తన కూనల్ని కడుపు కింద దాచుకొని కాపలా కాస్తుంది.
అప్పుడు ఆమె కండ్లు ఏడుస్తుంటే పెదవులు అమ్మా అని పిలిచాయి.....
చుట్టూ దయ్యాల్లా నిలబడ్డ దూలాలు...
ఆమె దేహదహనాన్ని చూడమని కట్టిన పరద ఆమె కాళ్ళను ముందుకు పడేసింది....
తప్పించుకునే దారి లేదు...
పడక మంచం పాములా కనిపించింది...
విషపుకాట్లకి గురికాక తప్పదనుకుంది...
ఒకవేళ తెగించి తప్పించుకున్న నిందలు తల్లికే తప్ప ఆమెకి కాదని తెలుసు....
అమ్మ కోసం చచ్చే వరకి కాలిపోయినా తప్పులేదనిపించింది....
ఆ రాత్రి ఆమె ఒక నిర్బంధ హత్యకి గురైంది...
పొత్తి కడుపు మీద కుట్లగాట్లు
ఆమెకి రోజు గుచ్చుతూనే ఉన్నవ్...
ఆమెలా ఇంకొకరికి జరుగద్దు అంటే..
ఆమె ఇంకో ఆడదానికి జన్మనియ్యద్దనుకుంది......
అంత కంటే ఆమె ఏం
చేయగలదు.....!
ఆమె ఎవరికీ జన్మనిచ్చిన
రెండు ప్రేమ లేని దేహాలకు.. ఒక
చచ్చిన శవానికి పుట్టినట్లే..



**(మహిళా దినోత్సవం సందర్భంగా)**
**తుమ్మల కల్పన రెడ్డి**
**9640462142**

# దుండిగల్ ఎమ్ఎల్ఆర్ఐటిలో కూల్చివేతలు





**కుత్బుల్లాపూర్ మార్చి 7 (జనం సాక్షి)**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే, ఎంఎల్ఆర్ఐటి విద్యాసంస్థల అధినేత మర్రి రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీ భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని గురువారం అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుండిగల్ పోలీస్ స్టేషన్ సి ఐ శంకరయ్య ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దుండిగల్ ఎమ్మార్వో సయ్యద్ తమర్ పర్యవేక్షణలో కూల్చివేతలు జరిగాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. చిన్న దామర చెరువు కు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

### కాలేజీ సిబ్బంది,విద్యార్థుల ఆందోళనతో కాసేపు ఉద్రిక్తత

కళాశాల సిబ్బంది, విద్యార్థులు కూల్చి వేతలు ఆపడానికి ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అకస్మాత్తుగా క్లాస్ రూమ్ లను కూల్చి వేయడం వలన తమ చదువుకు ఇబ్బంది కలుగుతుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

### చట్టపరంగానే చర్యలు తీసుకుంటున్నాం:అధికారులు

నిబంధనల ప్రకారం వారం రోజుల ముందు సంబంధిత వ్యక్తులకు నోటీసులను జారీ చేసి కూల్చివేతలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కూల్చివేతకు సంబంధించిన పూర్తి వివరాలు నోటీసుల్లో పేర్కొన్నట్లు వారు తెలిపారు. చట్ట పరిధిలోనే చర్యలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

### సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యేలు

కూల్చివేతల విషయం తెలుసుకున్న, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లు మర్రి రాజశేఖర్ రెడ్డి కి మద్దతుగా సంఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. ఇది పూర్తిగా కక్షపూరిత చర్యగా వారు అభిప్రాయపడ్డారు.

# దేశం కోసం ధర్మం కోసం బిజెపిని గెలిపించాలి



## కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**మహేశ్వరం, మార్చి 7 (జనం సాక్షి)**

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో నరేంద్ర మోడీకి చేవెళ్ల పార్లమెంట్ సీటును కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే ప్రతి ఒక్కరు పని చేశారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కృషి చేయాలని అంతేకాకుండా కేంద్రం చేపట్టిన అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ప్రతి గ్రామంలో ప్రతి భూత్‌లో ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పని చేయవలసిందిగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొలను శంకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడీ సూరకర్ణ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ మహిళలు విటమిన్ 'డి' లోపంతో పోరాటం

## అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు

**హైదరాబాద్, మార్చి 7 (జనం సాక్షి)**



భారతీయ మహిళలు విటమిన్ 'డి' లోపంతో పోరాడుతున్నారని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'స్ట్రాన్ ఉమెన్ స్ట్రాంగ్ భారత్' థీమ్తో అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్)లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటి కుశిత కల్లాపు హాజరయ్యారు. ఈ వేడుకలలో వైద్యులు మాట్లాడుతూ 90 శాతం మంది మహిళలు ఈ సమస్యతో సతమతమవుతున్నారని చెప్పారు. ఇది స్త్రీ ఎముకల ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ షర్మిల మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే ప్రగతిని వేగవంతం చేయవచ్చన్నారు. వివిధ రంగాలలో పోటీ పడుతున్నప్పుడు సహజమైన సామర్థ్యాన్ని కోల్పోకూడదన్నారు. సాధికారత పొందిన మహిళ నిజమైన సంకేతం.. ఆమె ఎంతమందికి అధికారం ఇవ్వగలదన్న దానిపై ఆధారపడి ఉంటుందన్నారు. మనిషి మీకు కావాల్సిన ప్రపంచాన్ని సృష్టించే వరకు వేచి ఉండేకన్నా, దానిని మీరే సృష్టించుకోవాలని తెలిపారు. ఈ ప్రకృతే ఆ శక్తిని ఇచ్చిందన్నారు. ఈ ప్రయాణంలో పురుషులను చేర్చుకోవాలని, ఆహ్లాదకరంగా మార్చుకోవాలని చెప్పారు.

# కొత్త టెక్నాలజితో..దంత విద్యను అందించాలి

- యువ డాక్టర్లు దేశ భవిష్యత్తుకు నిదర్శనంగా మారాలి
- తెలంగాణలోని వైద్యవిద్యా దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది
- ఆర్మీ డెంటల్ సైన్సెస్ కళాశాలలో వైభవంగా స్నాతకోత్సవ వేడుకలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**జవహర్ నగర్, మార్చి 7, (జనం సాక్షి):**

కొత్త టెక్నాలిజితో దంత విద్యను అందించాలని, దంతాలు మానిషికి అతిముఖ్యమైనవని, వైద్యం సున్నితమైందని, యువ డాక్టర్లు దేశ భవిష్యత్తుకు నిదర్శనంగా మారాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని ఆర్మీ డెంటల్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వైద్య రంగంలో తెలంగాణ కొత్త పుంతలు తొక్కుతుందని, ప్రభుత్వం వైద్యానికి పెద్దపీత వేస్తోందని, ఆధునిక కాలానికి అనుగుణంగా వైద్యం అభ్యసించి ప్రజలకు వైద్యం చేయాలని అన్నారు. అనంతరం 2020 బ్యాచ్‌లో మాస్టర్ డిగ్రీ చదివిన 15 మంది, 2018లో బ్యాచిలర్ డిగ్రీ చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఉత్తమ ఆల్రౌండర్ విద్యార్థిగా డాక్టర్ శ్రేయాశుక్లా చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రోలింగ్ ట్రోఫీని అందుకోగా, డాక్టర్ హర్నూర్ ధిల్లాన్, అనుష్క మీననక్కు అవార్డులు, నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మేజర్ జనరల్ రాకేష్ మనోడియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా ఛైర్మన్, ఆరీ డెంటల్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎల్ఆర్ఎస్ అమలు తీరు విషయంలో ప్రభుత్వ ద్వంద్వ వైఖరి గర్హనీయం

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టీకరణ

**శేరిలింగంపల్లి, మార్చి 07 (జనంసాక్షి) :**



ఎల్ఆర్ఎస్(ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు గందరగోళంగా ఉందని ఎన్నికలకు ముందు ఒక మాట.. ఎన్నికల తర్వాత ఒక మాట చెప్పడం వారి ద్వంద్వ వైఖరికి నిలువెత్తు నిదర్శనమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపుమేరకు గురువారం నియోజకవర్గం పరిధి కార్పొరేటర్లతో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వద్ద తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథరెడ్డి సింధు ఆదర్శ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు పలు డిమాండ్లతో కూడిన మెమొరాండమును అందజేశారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్‌కు పలు వినతులను నివేదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నిరుపేదలు ఆవాసం ఏర్పరచుకున్న భూములకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పి గద్దెనెక్కిన అనంతరం మాట మార్చి ప్రజల నుండి అందిన కాడికి దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే అరికపూడి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమును ఉచితంగా కొనసాగిస్తామని బూటకపు హామీని ఇచ్చి , ఇప్పుడు మాట తప్పి ప్రజల నుండి డబ్బులు వసూళుకి తెరలేపిన కాంగ్రెస్ పార్టీ నిరంకుశ, ద్వంద వైఖరికి నిరసనగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ కార్యలయంలో కార్పొరేటర్లతో కలిసి మెమరాండంను సమర్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ప్రజల్ని మోసంచేస్తూ ఎల్ఆర్ఎస్‌కి డబ్బులు వసూలు చేయడమంటే పేదల రక్తాన్ని జలగల్లా పీల్చడమేనని ఎమ్మెల్యే అభివర్ణించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం చేస్తుందని.. దీనికి నిరసనగా గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కేసీఆర్ ఆదేశానుసారం తాము శేరిలింగంపల్లి జోనల్ కార్యలయంలో, మండల తహసీల్దార్ కార్యలయంలో పలు డిమాండ్లతో కూడిన మెమోరాండంలను అందజేస్తూ ఇచ్చిన మాట ప్రకారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎల్ఆర్ఎస్ పథకాన్ని వర్తింప చేయడానికి ప్రజల నుండి ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేయకూడదని స్పష్టం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తానని చెప్పి ప్రజలను మభ్య పెట్టడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే ఆదాయ మార్గాలను సాకుగా చూపిస్తూ ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం దుర్మార్గమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల వద్ద నుండి పథకాల పేరు చెప్పి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించడాన్ని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులుగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పూర్తిగా మార్చుకునేంతవరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫోన్లు చేయడం వంటి పద్ధతుల ద్వారా ఫీజులు కట్టమని ప్రభుత్వాధికారులు ఒత్తిడి చేయకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో బల్దియా ప్రముఖ పాత్రను పోషించాలి

## స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి మార్చి 07 (జనం సాక్షి) :**

గ్రేటర్ హైదరాబాద్ మహానగరం విశ్వ నగరంగా వినుతికెక్కుతున్న ఈ తరుణంలో గ్రేటర్ నగర పాలక మండలి నీకు ఇష్టమైన క్రియాశీల పాత్రను పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు నగరంలోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి నేతృత్వంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి బుధవారం గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రాస్, ఇతర కమిటీ ప్రతినిధులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల పాటి మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా చివరి అంకానికి చేరుకుందని, ఈ తరుణంలో నగరపాలక సంస్థ పాలకమండలి ఒక గొప్ప విజన్ తో క్రియాశీల పాత్రను పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. మేయర్ గద్వాల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలసి పాల్గొనడం జరిగిందని, సమావేశంలో అనేక అంశాలకు సంబంధించిన విషయాలపై కూలంకశంగా చర్చించడం జరిగిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహానగర అభివృద్ధి విషయంలో బల్దియా ప్రముఖ పాత్ర పోషించాల్సి ఉందని పునరుద్ఘాటిస్తూనే చెరువుల సంరక్షణ, ప్రజల సౌకర్యాలు ఎస్ఆర్డీపీ సహా ఇతర అభివృద్ధి పనుల విషయంలో ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని వాటిపై సమీక్షా కార్యక్రమాలను నిర్వహించి వివిధ ప్రతిపాదనలను జాప్యం లేకుండా ఆమోదించాలని తాను సూచించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి పరిధి పలు శాఖలకు సంబంధించిన అధికారులు, బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారన్నారు.




# నగదు ట్రాన్సాక్షన్స్‌పై గట్టి నిఘా పెట్టాలి

## ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్ సిటీ, మార్చి 7 (జనం సాక్షి):**

అనుమానాస్పదమైన బ్యాంకు లావాదేవీలపై ప్రతేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ బ్యాంకర్లను కోరారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్, పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు కో-ఆర్డినేటర్లు, నగదు రవాణా ఏజెన్సీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు కో-ఆర్డినేటర్లకు, నగదు రవాణా ఏజెన్సీలకు ఎన్నికల నియమావళి, నగదు రవాణా మార్గదర్శకాలను వివరించారు. ఎన్నికల సమయంలో నిబంధనల మేరకు నడుచుకోవాలని, పారదర్శక, స్వేచ్ఛాయుత ఎన్నికలకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. నగదు రవాణాలో సరియైన ఆధారాలు లేని ఏజెన్సీలు, బ్యాంకు కో-ఆర్డినేటర్స్ వాహనాలను సీజ్ చేసే అధికారం ఉన్నందున అధికారిక అనుమతి పత్రాలతో బ్యాంకు నుండి ఏటిఎంలకు, నగదు చెస్ట్‌ల నుండి ఏటిఎం లకు రవాణా తదితర అంశాలపై వివరించారు.

### నిబంధనలకు మించి నగదు తీసుకెళ్లినట్లయితే జప్తు

ఎవరేని బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు లక్ష రూపాయల నగదు డిపాజిట్ చేసినా, విత్ డ్రా చేసినా, అదే విధంగా రూ. 10 లక్షలు పైబడి గానీ లేదా ట్రాన్స్ఫర్ చేసిన అనుమానాస్పదమైన బ్యాంకు లావాదేవీల వివరాలను, ఏటిఎం, యుపిఐ లావాదేవీలపై ఆయా బ్యాంకు అధికారులు అందించాలని కోరారు. రూ.పది లక్షలకు పైబడిన లావాదేవీలకు సంబంధించి ఆదాయ పన్ను శాఖకు వివరాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గత మూడు నెలలకు సంబంధించి నగదు లావాదేవీల నివేదికను బ్యాంకు బ్రాంచ్ వారీగా ఇవ్వాలని సూచించారు. క్యాష్ ట్రాన్స్ఫర్ ఏజెన్సీలు కూడా నిబంధనలకు మించి నగదు తీసుకెళ్లినట్లయితే, సీజర్ మేనేజ్మెంట్ జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, ఆర్‌బిఐ మేనేజర్ అంకిత్ అగర్వాల్, ఎల్‌డిఎం సుబ్రహ్మణ్యం, ఎలక్షన్ ఎక్స్ పెండేచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మానవ జాతికి మహిళ ఒక వరం

## మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున


**ఎల్బీ నగర్ మార్చి 7(జనం సాక్షి)**



మహిళలు సామాజిక ఆర్థిక సాధికారతతో పాటు రాజకీయ సాధికారతరం సాధించాలని ఈటల జమున రాజేందర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పిండి పుల్లారెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ రెడ్డి మహిళ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఈటెల జమున రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటి కుందేలు కాదని నేడు సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందు వరుసలో నిలుస్తున్నారు అనడంలో నేడు జరుగుతున్న పరిణామాలే నిదర్శనం అని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించి మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. అసోసియేషన్ ఫౌండర్ నూకల పద్మా రెడ్డి మాట్లాడుతూ నేడు ఒక్క పిలుపుతో దాదాపు 1000 మంది మహిళలు పాల్గొన్నారని, ఇది మహిళా సాధికారతకు నిదర్శనం అని అన్నారు.మానవ జాతికి మహిళ ఒక వరం అని, అలాగే మహిళా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.మహిళలు సామాజిక సేవలో ముందు ఉండాలని సూచించారు. మహిళలు వంట చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని, ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగించుకుంటూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వహించిన దాండియా, ఆటల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. మహిళలకు అత్యంత ఇష్టమైన ఆభరణాలు, వస్త్రాల ప్రదర్శనలు కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కవితా రెడ్డి, సరితా రెడ్డి, శిరీష రెడ్డి విమలారెడ్డి, రాజేశ్వరి రెడ్డి, ఉమా రెడ్డి, స్వప్న ప్రియా రెడ్డి ,పుష్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల్ బిజెపి పార్టీకి బిగ్ షాక్

**మొయినాబాద్, మార్చి 07 (జనం సాక్షి):**



చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ మరియు టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో మాజీ జెడ్పిటిసిలు కంచర్ల భాస్కర్, వై చంద్రా లింగం, మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, నాయకులు హైమద్, ఈశ్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువా వేసి పార్టీలోకి స్వాధారంగా ఆహ్వానించిన సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిలి మాణయ్య, చైర్మన్ చంద్రరెడ్డి, సీనియర్ నాయకులు డి మహేందర్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ మనోజ్ కుమార్, సద్గుణ చారి, కే సంజీవరెడ్డి, కే వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, ఎంపిటిసిలు రాంరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జంగారెడ్డి, జిల్లా ఫిషర్మెన్ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, మండల ఫిషర్మెన్ అధ్యక్షులు టి బిక్షపతి, మల్లేష్ రైతు సంమ సంఘం ఉపాధ్యక్షులు, చేవెళ్ల కాంసెన్సీ పి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దమంగళారం అనంతరెడ్డి, బి సంజీవ, దిలీప్, హిమాయత్ నగర్ దాసు సంఘం రాజు, రమేష్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బాలరాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొంగోడిబి ఇండియాతో కెఎల్‌హెచ్ ఒప్పందం

**మొయినాబాద్ మార్చి 07 (జనం సాక్షి)**

టెక్నాలజీ రంగంలో, ముఖ్యంగా డేటాబేస్ మేనేజ్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో ఆవిష్కరణ, పరిశోధన, విద్యను ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో భాగంగా కెఎల్‌హెచ్ హైదరాబాద్ ఇప్పుడు మొంగోడిబి ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మొంగోడిబి ఇండియా అకడమిక్ పార్టనర్‌షిప్ మేనేజర్ బసవదర్శన్ జిఎన్, కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ అకెళ్ళ హాజరైన కార్యక్రమంలో ఎంఓయు పై అధికారికంగా సంతకాలు చేయడం జరిగింది. ఈ భాగస్వామ్యం, ఈ రెండు సంస్థలు విజ్ఞానం, వనరుల మార్పిడిని ప్రోత్సహించే సహకార పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి తమ శక్తులను ఏకీకృతం చేసినందున ఇరు సంస్థలకూ అత్యంత కీలకమైన క్షణాన్ని సూచిస్తుంది. తమ నైపుణ్యాలను సమీకృతం చేయడం ద్వారా, కెఎల్‌హెచ్ హైదరాబాద్, మొంగోడిబి ఇండియా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు అత్యాధునిక ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాలు, జ్ఞాన-భాగస్వామ్య కార్యక్రమాలలో నిమగ్నమయ్యే అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సందర్భంగా కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ మాట్లాడుతూ.. 'ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు సుసంపన్నమైన, వినూత్నమైన విద్యా అనుభవాన్ని అందించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. సాంకేతిక పరిశ్రమలో ప్రముఖ సంస్థ మొంగోడిబి ఇండియాతో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, డేటాబేస్ మేనేజ్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్ డైనమిక్ రంగంలో రాణించడానికి మేము మా విద్యార్థులకు ఒక వేదికను సృష్టిస్తున్నాము. ఈ సహకారం సాంకేతిక పురోగతిలో అగ్రగామిగా ఉండాలనే మా లక్ష్యంతో సమానంగా ఉండటంతో పాటుగా సాంకేతిక రంగం వృద్ధికి దోహదపడుతుంది" అని అన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 08 మార్చి 2024



## సీఎం రేవంత్ నోట..మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పేరు

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వినతికి సీఎం అంగీకారం
- ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శమంటున్న కాంగ్రెస్ శ్రేణులు

**మక్తల్ మార్చి 07 (జనం సాక్షి)**

పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పేరును మక్తల్ -నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంగా మార్చాలని కోరుతూ.. ఈనెల 2వ తేదీన సీఎం రేవంత్ రెడ్డిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిసి వినతిపత్రం అందజేశారు. ఎత్తిపోతల పథకం మక్తల్ నియోజకవర్గంలోని భూత్పూర్ రిజర్వాయర్ నుంచి ప్రారంభమై..మక్తల్ నియోజకవర్గంలో దాదాపు 30వేల ఎకరాలకు సాగునీరు అందించనుందని, ఎత్తిపోతల పథకం పేరులో మక్తల్‌ను కూడా చేర్చాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఎం..పేరును మారుస్తామని హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగానే బుధవారం పాలమూరు వేదికగా జరిగిన ప్రజా దీవెన సభలో..ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టుల పేర్లను ప్రస్తావిస్తూ.. మక్తల్-నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంగా ప్రస్తావించారు. దీంతో పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పేరును మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంగా దాదాపుగా మార్పు ఖాయమైనట్లేనని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరిన నాలుగు రోజుల్లోనే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా ప్రస్తావించడం... స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పని తీరుకు నిదర్శనమని కొనియాడుతున్నారు. ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి రాకతో దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను సైతం పరిష్కరిస్తున్నారని ఇలాంటి నేత లభించడం మక్తల్ వాసుల అదృష్టమని కొనియాడుతున్నారు.

## కోడ్ పేరుతో కాంగ్రెస్ గ్యారెంటీలకు కొర్రీ

### బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు

**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 07 (జనం సాక్షి):**

ఎన్నికల ముందు ప్రజలను ప్రలోభపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికల కోడ్‌తో గ్యారెంటీలకు కర్రీలు పెడుతున్నాడని బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. మార్చి నుంచి కరెంటు బిల్లులు కట్టవద్దని 2వందల యూనిట్ల వరకు జీరో బిల్లులు ఇస్తామని చెప్పి ఇప్పుడు బిల్లుల మోత మోగిస్తోందని అన్నారు.అలాగే 5వందలకు సిలెండర్ అని చెప్పి ఎగనామం పెట్టిందని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అంటూ ముక్కుపిండి చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. కానీ గ్యారెంటీలు అన్నీ అమలు చేస్తున్నామని సిఎంతో సహా మంత్రులు ఉదరగొడుతున్నా వాస్తవ రూపం దాల్చిన దాఖలాలు లేవన్నారు. కాగా లోకసభ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ వస్తుందని నోటిఫికేషన్ వస్తే గ్యారెంటీలు గయాబ్ అవుతాయని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నాడని ప్రజలు ఎవరు నమ్మవద్దని లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని కోరారు.



## ప్రపంచ మూడవ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలంటే ప్రధానిగా మోడీని గెలిపించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**వనపర్తి బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)**

ప్రపంచ మూడవ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలంటే మరొక్కమారు మోడీ ప్రధాని కావాలని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. గురువారం కొత్తకోట పట్టణంలో మన కోసం మోడీ కోసం మనం, మరొకసారి మోదీ ప్రభుత్వం డిజిటల్ ప్రచార రథాలను జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో 25 కోట్ల మంది పేదలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారిదని మోదీ గారు హామీ ఇస్తే తప్పక నెరవేరుస్తాడని కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు హామీ ఇచ్చి నెరవేర్చాడని, అయోధ్య రామాలయం నిర్మాణానికి హామీ ఇచ్చి నెరవేర్చాడని, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ చట్టం రద్దు తీసుకొస్తారని హామీ ఇచ్చి నెరవేర్చాడని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చాడని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి పాలనకు వ్యతిరేకంగా అవినీతి లేని పాలన కొనసాగిస్తానని హామీ ఇచ్చి దాన్ని విజయవంతంగా అమలుపరుస్తున్నాడని పేద మహిళలకు కట్టెల పొయ్యి మీద వంట చేసే అసౌకర్యాన్ని దూరం చేసి 10 కోట్ల ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందించాడని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 4 కోట్ల పక్కా ఇళు నిర్మించాడని, కరోనా మహమ్మారితో అతలాకుతలమైన దేశ ప్రజలకు ఉచిత కరోనా వ్యాక్సిన్ తో జీవితాలు నిలబెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి దక్కిందని కావున హామీ ఇస్తే తప్పక నెరవేర్చే ప్రధానికి మరొకసారి అవకాశం ఇవ్వాలని తద్వారా భారత ఆర్థిక శక్తిని ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా నిలబెట్టే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఏ.సీతారాములు, ఆర్.వెంకటేశ్వర్రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాసమోని సాయిరాం, కొత్తకోట పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ నవీన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువమోర్చా నాయకుడు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అక్షరాస్యత శాతాన్ని పెంపొందించాలి

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి7(జనం సాక్షి):**

జిల్లాలో మహిళల అక్షరాస్యత శాతాన్ని పెంపొందించాలని, అందుకు అనుగుణంగా మహిళా సంఘాల సభ్యులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలను గౌరవించే వ్యవస్థలు, సంస్థలు పురోభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మహిళా అక్షరాస్యత తక్కువగా ఉందని, అది రాష్ట్రస్థాయిలో చివరి నుండి రెండో స్థానంలో ఉందని, మహిళా అక్షరాస్యత శాతాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లాలోని మహిళా సంఘాలలోని నిరక్షరాస్యత మహిళలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యతను మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు. అక్షరాస్యతతోనే మహిళలు ఆర్థికంగా సంపూర్ణంగా ఎదగ గలుగుతారని అందుకు అనుగుణంగానే ప్రతి నిరక్షరాస్యత మహిళను కనీసం చదవడం రాయడం నేర్పించాలని సూచించారు. అందుకు కార్యాచరణ ప్రణాళికను కూడా రూపొందించినట్లు తెలిపారు. రానున్న వేసవిలో పాఠశాలల విద్యార్థులచే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలు అన్ని అన్నారు.అన్ని రంగాల్లో మహిళలు మరింత పురోగతి సాధించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిడిపిఓ లను కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, సఖి కోఆర్డినేటర్ సునీత, డిహెచ్ డబ్ల్యు కోఆర్డినేటర్ శ్వేత, సిడిపివోలు అంగన్వాడి



రంగాల్లో రాణించాలంటే చదువు కీలకమని టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

## ఒబేదుల్లా కొత్వాల్ మరెన్నో ఉన్నతపదవులు అధిరోహించాలి



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న ఒబేదుల్లా కొత్వాల్ అంచలంచెలగా ఎదిగి ఈ రోజు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి వరకు ఎదిగారని, కొత్వాల్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ను కలిసి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒబేదుల్ల కొత్వాల్ కు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం తో మహబూబ్ నగర్ కే గౌరవం పెరిగిందని, చైర్మన్ పదవికి కొత్వాల్ వన్నెతేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు. పార్టీకి సేవలు చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా గుర్తిస్తుందని, నమ్మిన వారికి అండగా నిలుస్తూ వారికి మంచి భవిషత్తు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మహబూబ్ నగర్ మున్సిఫల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ అలి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పార్టీ నాయకులు అవేజ్, బండ సునీల్, ఇమ్రాన్, సల్మాన్, ఫైసల్, తాహెర్, జి చంద్రశేఖర్, ప్రశాంత్, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)**



తెలంగాణ ప్రయోజనాలు కాపాడే ఏకైక పార్టీ బిఅరెస్‌యేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణ బిఅరెస్ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఎన్నికలలో జరిగిన తప్పిదాలను సరిద్దిద్దుకొనీ రాబోవు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ,పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని అన్నారు. దళిత బహుజనులు అభివృద్ధి కోసం బీఎస్పీ. తో పొత్తు పెట్టుకోవడం జరిగిందని.ఈ రెండు నెలలు నాయకులు కార్యకర్తలు ప్రజలలో నిత్యం కలసి ఉండాలని అన్నారు. రెండు జాతీయ పార్టీలు బిఅర్‌యస్ పార్టీని టార్గెట్ చేసుకొని చీకటి ఒప్పందాలు చేసుకున్నాయని తెలంగాణ ప్రయోజనాలు కోసం కెసిఅర్ నాయకత్వం నిలుపుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నాయకుల కార్యకర్తల పనితీరుపై నేను పూర్తి విశ్వాసంతో ఉన్నానని మీరు కూడా అంతే విశ్వాసముతో పని చేసి మన నియోజకవర్గంలో మెజారిటీ సాధించాలని అన్నారు.



## యువత నామినేషన్ వేసే చివరి రోజు వరకు ఓటర్‌గా దరఖాస్తు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)**

ఏప్రిల్, 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత నామినేషన్ వేసే చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, తుది ఓటరు జాబిత అనంతరం వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఫారం 6,7,8ల పరిష్కారం, 1500 అంతకన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్‌ల నుండి మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు వంటి అంశాలపై సలహాలు సూచనలు తీసుకోడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ వెనాచారీ, టిడిపి కే. శంకర్, సిపియం మొహమ్మద్ జబ్బార్, బిఆర్ఎస్ సయ్యద్ జమిల్, సిపిఐ రమేష్,బిజెపి నుండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 7(జనం సాక్షి):**

మహిళలు అన్ని రంగాలలో రాణిస్తేనే సమాజం బాగుపడుతుందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 'మహిళా సేవా సమన్ అవార్డు' బుధవారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళలను గుర్తించి ఈ అవార్డుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా నుండి వికలాంగులకు పలు సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న ఎస్. నిర్మల వి.నిర్మల అను ఇద్దరు వికలాంగుల మహిళలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తేనే సమాజం బాగుపడుతుందని ఈ సృష్టిలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమే కానీ కొంతమంది పురుషులు తామే అధికులమని అహంకరిస్తున్నారని నిజానికి ఆమె లేనిదే అతడి జీవితం అర్థరహితమని



మగవారి జీవితంలో ఆమె మధురభావన ఆమె మానవ మనుగడలో మాధుర్యం నింపి వెలుగు నిస్తుందని ఆయన తెలిపారు. అతడి వెనుక ఆమె నిలబడి తగు సూచనలు సలహాలను ఇచ్చి విజయపథంలో నడిపిస్తుందని, ప్రపంచంలో మరే ఏ ఇతర దేశం స్త్రీకి ఇవ్వని సమున్నత స్థానం మన భారతదేశం ఇచ్చిందని కొనియాడారు. పకృతి వనరులు దేశ పశు పక్షాలు పరిసరాలు ఇలా అన్నింటికీ శ్రీ మూర్తిగా గౌరవించి నమస్కరించే సంస్కారం మన దేశంలో మాత్రమే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యా జయసింహ, వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ డా. సంపత్ కుమార్, సోషల్ వర్కర్, సునీత, రజిని, జయ లక్ష్మి, డాక్టర్ కుమారి, మాజీ యంపిపి సుజాత, మనస్నేహం ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ మున్నా, రాష్ట్ర అధ్యక్షులు షైక్ నయీమ్, రాష్ట్ర ప్రాధ్యాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడిగం ఆంజనేయులు, రాష్ట్ర గౌరవ వంగ శ్రీనివాస్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదరిశి కవిత, మహిళా విభాగం నాయకులు మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు బత్తిని బిక్షపతి పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ టికెట్ బండారి శాంతి కుమార్‌కు ఇవ్వాలి



### బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా శాంతి కుమార్ ను బిజెపి అధిష్టాన వర్గం ప్రకటించాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ కోరారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు తమ అభ్యర్థులుగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రకటించడం జరిగిందని, మిగిలిన భారతీయ జనతా పార్టీ తమ ఎంపీ అభ్యర్థిగా శాంతి కుమార్‌కు సీటు కేటాయించాలని, ఇప్పటికే బీసీ కుల సంఘాలన్నీ శాంతి కుమార్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. బిజెపి శాంతి కుమార్‌కు టికెట్ ఇస్తే ఆయనను గెలిపించుకొని బీసీల సత్తా ఏమిటో చాటుతామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీలు ఈసారి మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని, 65 శాతం ఉన్న బీసీ జనాభాను ఈ రెండు పార్టీలు విస్మరించాయని, ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. భారతీయ జనతా పార్టీ ఇంతవరకు మహబూబ్ నగర్ పార్లమెంట్‌లో ఎంపీ అభ్యర్థులుగా బీసీలకు అవకాశం ఇవ్వలేదనీ, ఈసారి మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన శాంతి కుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామంటూ ప్రకటించడం జరిగిందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అదే మాటకు కట్టుబడి తెలంగాణలో అత్యధిక జనాభా గలిగిన బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని బీసీ నాయకుడైన శాంతికుమార్ కు ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి మహబూబ్ నగర్ పార్లమెంటులో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం సాగర్, బీసీ జర్నలిస్ట్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. సత్యం పాల్గొన్నారు.



## మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు

- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్

**వనపర్తి బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)**

మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని, ప్రస్తుతం వారు అన్ని రంగాల్లో తమదైన శైలిలో సత్తా చాటుతున్నారని అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ తెలిపారు. వారు అభివృద్ధి చెందినపుడే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని, కాబట్టి మహిళలంతా అభ్యున్నతి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్లో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలకు వచ్చిన అందరూ (స్వీప్) ఓటరు ప్రతిజ్ఞ, బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క మహిళ చదువుకొని అక్షరాస్యులు కావాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని చెప్పారు. సమాజంలో లింగ వివక్షను పారద్రోలాలని, అందరికీ సమానత్వం ఉన్నప్పుడే సమాజం అభివ్రుద్ధి పథంలో పయనిస్తుందని చెప్పారు. సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ ముందుకు రావాలని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మహిళలే అన్ని రంగాల్లో ముందంజలో రాణిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మనదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితా కే మూర్తి కూడా మహిళలే కావడం విశేషం అని తెలిపారు. కాబట్టి బాలికలకు చక్కటి విద్యను అందించి ప్రోత్సహించాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్ మాట్లాడుతూ ఒక ఇంట్లో ఒక మహిళ చదవుకుంటే ఆ ఇల్లు మొత్తానికి వెలుగు పంచుతుందని చెప్పారు. మహిళలు పురుషులతో సమానం కాదు.. అంతకుమించి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఉమాదేవి, సీడబ్ల్యూసీ ఛైర్ పర్సన్ అలివేలమ్మ, స్వీప్ నోడల్ ఆఫీసర్, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి డీఎస్సీడీవో సుషిత, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, వైద్య కళాశాల ప్రొఫెసర్ కిరణ్మయి, మహిళా సంఘాలు, సీడీపీవోలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జక్లేర్‌లో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్, మార్చి7(జనం సాక్షి)**

మక్తల్ మండలంలోని జక్లేర్ లో నూతనంగా జామియా మసీదును ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జక్లేర్ గ్రామంలో నూతనంగా అన్ని హంగులతో మసీదు నిర్మాణం జరుపుకోవడం అభినందనీయమన్నారు. ప్రతినిత్యం ముస్లింల సంప్రదాయం మేరకు ప్రార్థనలు జరిపే మసీదు నిర్మాణం వల్ల జక్లేర్ తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ షదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న మసీదులో ముస్లింలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం అల్లాను ప్రార్థించాల్సిందిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆధ్యాత్మిక చింతన పై వివరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా సయ్య ద్ అలీ సాబ్, అబ్దుల్ నాసిర్, మౌలానా ఆఫీస్, సయ్యద్ షా, హైమద్ హుస్సేన్, అశ్రఫీ, ఖాజీ షాబుద్దీన్, అబ్దుల్ కవి, జక్లేర్ మజీద్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.








# పురుషాధిక్య సమాజాన్ని తయారు చేసింది మహిళలే!!



'మహిళాలు పురుషాధిక్య సమాజంలో బతుకుతున్నారని చెబుతుంటారు. ఈ సమాజాన్ని తయారు చేసింది మహిళలే ఐనప్పుడు పురుషులు ఆకాశం మీది నుంచి దిగి రాలేదు కదా? సృష్టికి మూలం స్త్రీ అన్నప్పుడు ఇందులో పురుషులు ఉంటారు. కనడం, పెంచడం, పెద్ద చేయడంతో పాటు మహిళల పట్ల గౌరవంగా ఉండాలనే అంశాన్ని ఉగ్గుపాలతో పట్టిస్తే పురుషాధిక్యత ఉండకపోయేది' అని జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె 'జనంసాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అనేక కీలక అంశాలు వెల్లడించారు.

జగిత్యాల ప్రతినిధి, (జనంసాక్షి)



**సగం ఏదని అడిగితే ఇవ్వరు.. పోరాడి సాధించుకుంటేనే సాధికారత**

**'జనంసాక్షి'తో మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడవాల జ్యోతి**

**కొత్తగా మున్సిపల్ చైర్పర్సన్ పదవిలోకి వచ్చారు. పట్టణ మహిళలకు ఏం చెప్తారు.?**

**జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ మహిళలందరికీ నాదొకటే విన్నపం. హక్కులు అడిగితే ఎవరూ ఇవ్వరు. పోరాడి సాధించుకోవాలి. మగ పిల్లల్ని పెంచే తల్లుల్లో మార్పు రావాలి. మహిళ ఏ బంధుత్వంతో ఉన్నా గౌరవించడం నేర్వాలి. ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించి పెళ్లిళ్లు చేయాలి. పనిచేసే చోట మహిళలకు జరుగుతున్న వివక్ష అవమానాలను కట్టడి చేయడానికి పదునైన చట్టాలున్నాయి. వాటిని వాడుకోవడంలో ఉన్నత చదువులు చదివిన మహిళలు కూడా విఫలమవుతున్నారు. ఇందుకు కారణం కుటుంబ సభ్యుల నిరాధారణ. పరువు ప్రతిష్ట అనే అడ్డుగోడలను దాటుకొని రాలేకపోతున్నారు. నిగ్గదీసి మహిళా చట్టాలను వాడుకొని ముందుకు నడవాలి.

**జగిత్యాల మున్సిపాలిటీ అనేక వివాదాలతో అవినీతి గడ్డగా మారింది. ఎలా గాడిలో పెడతారు?**

**జ్యోతి :** 36వ వార్డు నుంచి నా భర్త నేను రెండుసార్లు కౌన్సిలర్గా ఉన్నాను. మున్సిపాలిటీపై పూర్తి అవగాహన ఉంది. గడిచిన నాలుగేళ్ల కౌన్సిల్ కాలంలో అనేక దురదృష్టకరమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వీటికి తోడు మున్సిపాలిటీలో తీవ్రమైన అవినీతి కూడా జరిగిందని పత్రికల ద్వారా చూశాను. కొన్ని అంశాలు నాక్కూడా వ్యక్తిగతంగా తెలుసు. ఒక కౌన్సిలర్గా అప్పటి అధికార పార్టీలో ఉండి ప్రేక్షకురాలినయ్యాను. పెద్దలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నేతృత్వంలో పట్టణ ప్రజలకు పారదర్శకమైన పనులు అందించేందుకు కృషి చేస్తా.

**మీకున్న ఎనిమిది నెలల పదవీకాలంలో ఏ అంశానికి ప్రాధాన్యతనిస్తారు?**

**జ్యోతి :** నాకో దృఢమైన సంకల్పం ఉంది. దానికి తగ్గట్టు ఎజెండా ఉంది. అంతకుమించి చైర్ పర్సన్గా పూర్తి స్వాతంత్రంతో పనిచేయడానికి ఎమ్మెల్సీ జీవన్రెడ్డి అండ ఉంది. నా భర్తతో పాటు కుటుంబ సభ్యుల సహకారం ఉంది. గతంలో మా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో కౌన్సిలర్గా వార్డులో స్వేచ్ఛతో పనిచేయగలిగాం. ఇప్పటి కౌన్సిల్లో అనేక నిర్బంధాలు అంక్షల మధ్య వార్డు ప్రజలకే న్యాయం చేయలేకపోయాను. చైర్పర్సన్గా పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ముందు పారిశుధ్యాన్ని గాడిలో పెట్టి ఆపై అవినీతి సంగతి తేలుద్దామనుకుంటున్న. కార్యాలయంలో సిబ్బంది అధికారుల కొరత వెంటాడుతోంది. ఇంకా అనేక బాలారిష్టాలు తిష్ట వేశాయి. నా పదవి కాల పరిపాలన మున్సిపల్ చరిత్రలో రోల్ మోడల్గా ఉండాలనేది నా కోరిక.

**పట్టణంలో నిరుపేదలను విస్మరించి ధనవంతులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారు కదా.. మీ అభిప్రాయం?**

**జ్యోతి :** ఇల్లు లేని వారి కోసమే డబుల్ బెడ్ రూమ్ పథకం. ఇందులో కూడా ప్రజాప్రతినిధులు బ్రోకర్లు మధ్యవర్తులు చేరి అర్హులకు దక్కాల్సిన ఇళ్లను తనకు పోవడం నిజంగా దుర్మార్గమే. పెద్దలు జీవన్ రెడ్డి సహకారంతో డబుల్ బెడ్ రూమ్లో పంపిణీపై విచారణ జరిపించి అనర్హులపై చర్యలు తీసుకోవడమే కాకుండా అర్హులకు ఇల్లు అందేలా చూసే ప్రయత్నం చేస్తాను.



# కోదాడ మహిళ సుష్మాకు అంతర్జాతీయ గుర్తింపు

**మహిళా దినోత్సవం సంధర్భంగా ఒక కేస్ స్టడి**



వైజాగ్లో పుట్టి పెరిగి కోదాడ దగ్గర్లోని వెంకట్రామపురం అనే గ్రామంలోని మెట్టినిం టికి వచ్చింది సుష్మా కల్లెంపూడి. గ్రామాల్లో, పట్టణాలలో మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్తితి గమనించిన సుష్మా ఎదో ఒకటి చేయాలి అన్న తాపత్ర యం తో తన భర్త తో కలిసి మొబైల్ షీ టాయిలెట్ డిజైన్ చేసి ప్రభుత్వ పెద్దలు, అధికారులకు ప్రాజెక్ట్ వివరాలు అందిం చింది. లక్షల రుపాయలు పెట్టి కడుతున్న మరుగు దొడ్లు సరైన మెయింటనెన్స్ లేక వినియోగించలేకపోవటం తో మొబైల్ షీ టాయిలెట్ ల అవసరాన్ని స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్ కోసం సుష్మా వివరిస్తూ దీనితో మహిళలు షాపింగ్ కార్ట్ కూడ ఎర్పాటు చేసుకుని ఉపాధి పొందవచ్చని తెలిపారు. మహిళ డ్రైవర్లకు మునిసిపాలిటిల్లో ఉద్యోగా లు కూడ కల్పించాల్సిన అవసరం ను ప్రభుత్వానికి వివరిస్తూ సుమారు 10 లక్షల ఖర్చుతో సొంతంగా రిసేర్చ్ చేసి యూనివ ర్సిటి ఆఫ్ వెస్ట్ ఇంగ్లాండ్, గేట్స్ ఫౌండెషన్ సహకారం తో మూత్రం నుండి విద్యుత్ ఉత్పత్తి మీద కూడ ఆలొచనలు చేశారు.

దేశం లోనే ప్రప్రధమంగా పైలట్ ప్రాజెక్ట్ కిందా కోదాడలో సుమారు 5 లక్షల విలువైన మొబైల్ షీ టాయిలెట్ వినియోగం లోకి తీసుకువచ్చి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. పలు జాతీయ పత్రికలతో పాటు కెన్యా, ఘనా, నైజిరియా, ఉగండా, కెనడా, అమెరికా దేశాల్లోని పలు సంఘాలు సుష్మా ప్రతిభను అభినందించాయి. మొబైల్ షీ టాయిలెట్ తో పాటు మిని లైబ్రరిలు, డిగ్నిటి ఆఫ్ లేబర్ కిందా అనేక మంది కార్మికులకు ప్రోత్సహకాలు కూడా సుష్మా అందించారు.సుష్మా ప్రస్తుతం అమెరికాలో ఒక ప్రముఖ కంపనిలో సాఫ్ట్ వేర్ మేనేజర్గా పనిచేస్తున్నారు.






# ప్రతి ఆడపిల్ల విద్యావంతురాలు కావాలి

**- బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయదేవి**



హైదరాబాద్, (జనంసాక్షి) : మాసాబ్ ట్యాంక్లోని బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి మాట్లాడుతూ విద్య ద్వారా మహిళల జీవితాల్లో మార్పు వస్తుందని, ప్రతి ఆడపిల్ల విద్యావంతు రాలు కావాలన్నారు. లింగ వివక్ష లేకుండా పిల్లలను పెంచాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జె పి కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు చంద్రశేఖర్, అలోక్ కుమార్, సంధ్య, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు : కేటిఆర్



కరీంనగర్ బ్యూరో, మార్చి 07 (జనంసాక్షి) :

కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండి పడ్డారు. రాత్రి 11:15 గంటల నుంచి వ్యవసాయానికి త్రీ ఫేజ్ కరెంట్ వస్తుందని ఎన్పీడీసీఎల్ రైతులకు మేసేజ్లు పంపుతుందని ఆయన తెలిపారు. దీంతో రైతులు అర్ధరాత్రి పూట బావుల వద్ద పండుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా ఇరుకుళ్ళ గ్రామంలో సాగు నీరందక ఎండిన వరి పంట పొలాలను వినోద్ కుమార్ నేతృత్వంలో కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ రైతులతో మాట్లాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితిని చూడలేదని రైతులు తెలిపారు. మొదటిసారి ఇవాళ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నేల నెర్రెలు బారుతోందని, మార్చి మొదటి వారంలోనే ఇట్ల పరిస్థితి ఉందంటే ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఏందోనని రైతులు భయపడు తున్నారన్నారు. ఎస్సారెస్పీలో నీళ్లు ఉన్నప్పటికీ కక్షతో కొన్ని నియోజకవర్గాలకు నీళ్లు ఇస్తాలేరని రైతులు వాపోయారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తోందని మండిప డ్డారు. ఏ నియోజకవర్గంలోనైనా రైతులు రైతులే అని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం కాపలా కాసే పరిస్థితి.

12 ఏండ్ల తర్వాత మళ్లీ మొదటిసారి కరెంట్ కోసం అర్ధరాత్రి పూట బావుల వద్ద పండుకునే పరిస్థితి వచ్చిందని రైతులు చెబుతున్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి మొన్నటి వరకు ఆ పరిస్థితి లేకుండే అని ఇవాళ కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం కాపలా కాసే పరిస్థితి వచ్చిందని రైతులు చెప్పారని తెలిపారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని ఎందుకంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి ఒక కామధేనువు, కల్పతరువు లాంటి ప్రాజెక్టు మేడిగడ్డలో రిపేర్లు చేయకుండా రైతుల కొంప పుచ్చుకుంటుందని ఈ ప్రభుత్వం రైతుల మీద ప్రేమ ఉంటే కాఫర్ డ్యామ్ కట్టి నీళ్లు మళ్లించి, లిఫ్ట్ చేసి పంటలను కాపాడాలని కోరుతున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

24 గంటల కరెంట్ ఇస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు.

బయట ముఖ్యమంత్రేమో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని నరుకుతున్నాడని రైతాంగానికి అది చేస్తున్నామని ఇది చేస్తున్నాం అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నాడని ఇక్కడ క్షేత్రంలో చూస్తే పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందన్నారు. ఇవాళ నా పది ఎకరాల పంట పోయింది ఎవరు బాధ్యులు అని ఓ రైతు ప్రశ్నించాడని సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేదంటే ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని క్వింటాల్కు రూ. 500 బోనస్పై నిర్ణయం తీసుకొని జీవో ఇవ్వండి అని పార్లమెంట్ ఎన్నికల కోడ్ అని తప్పించుకోకండని ఈ పంట సీజన్లోనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

# రాజ్యాంగం,లౌకికత్వం ప్రమాదంలో ఉంది

- బీఎస్పీపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వెనుక సీఎం రేవంత్ హస్తం
- ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో 3,000 ఖాళీలు మిగిలాయి : డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



హైదరాబాద్, మార్చి 7 (జనంసాక్షి) :
దేశంలో రాజ్యాంగానికి,లౌకికత్వానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొనే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ,భారాస పార్టీలు కలసి పోటీ చేయనున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం కొల్లాపూర్లో ఏర్పాటు చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాని కి ముఖ్యఅతిథిగా హాజరై మీడియాతో మాట్లాడారు.బహుజన సాధికారత, రక్షణలే భవిష్యత్ లక్ష్యంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసమే బీఎస్పీ,భారాస పార్టీల మధ్య పొత్తు కుదిరిందన్నారు.

బిజెపి పాలనలో లౌకికత్వం ప్రమాదంలో పడిందన్నారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీలు రహస్య ఒప్పందంతో రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నాయని విమర్శించారు.కూటమిగా ఏర్పడడం సరైందో కాదో చరిత్రనే సమాధానం చెబుతుందని అన్నారు.జన్వాడలో ప్రార్థన మందిరంపై దాడి జరిగితే ముఖ్యమంత్రి స్పందించలేదని విమర్శించారు.

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి హస్తం మంత్రి కొండా సురేఖ తనను గుండా అంటూ,బీఎస్పీని అసాంఘిక శక్తుల ముఠాగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా మాట్లాడకుండా మంత్రులతో తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో మతపరమైన స్వేచ్ఛ లేకుండా పోతుందన్న ఆయన మునుపెన్నడూ లేనివిధంగా బహుజన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో ఖాళీలు

గురుకుల ఉద్యోగాల భర్తీలో రీలింకిష్ మెంట్, డిసెండింగ్ ఆర్డర్ విధానంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంవల్లే సుమారు 3,000 పోస్టులు బ్యాక్ లాగ్ గా మిగులుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను చేసిన ఎక్స్ (ట్విట్టర్) స్పందించారే తప్ప,కింది స్థాయి అధికారులకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు.ప్రభుత్వం ఉద్యోగాలను డిసెండింగ్ ఆర్డర్ లో భర్తీ చేయకుండా 3000 మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిందని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

**నేషనల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరీ ఎస్ స్వరూప్**

హైదరాబాద్, మార్చి 7 (జనంసాక్షి) :
మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరీ ఎస్ స్వరూప్ తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో అతిపెద్ద బీఎన్ఐ చాప్టర్ 'బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్' ఆధ్వర్యంలో హైదరాబాద్ పార్క్ హయత్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ ఎస్ స్వరూప్ మాట్లాడుతూ బీఎన్ఐ నెట్వర్కింగ్ శక్తి అద్భుతమైనదన్నారు. ఎంఎస్ఎంఈ అనేది ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సంస్థ అన్నారు. ఇది ఎంఎస్ఎంఈ, ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ రంగంలో అగ్రగామిగా ఉందన్నారు. ఇన్స్టిట్యూట్ కెపాసిటీ బిల్డింగ్, రీసెర్చ్, కన్సల్టెన్సీ, స్కిల్లింగ్, ఎడ్యుకేషన్, ఎక్స్టెన్షన్పై దృష్టి పెట్టి అనేక సేవలు అందిస్తుందన్నారు.

ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు సమాన హక్కులు ఉండాలన్నారు. మహిళలకు ప్రత్యేకమైన అనేక లక్షణాలు ఉన్నాయన్నారు. వాటిలో మహిళలు మాత్రమే సమర్థంగా ఉంటారన్నారు. అందులో ముఖ్యంగా సహనం, సామాజిక నైపుణ్యాలు, ఒప్పించే శక్తి, సానుభూతి, చర్చల నైపుణ్యాలు కావచ్చున్నారు. వీరు సేల్స్, హెచ్ఆర్, కౌన్సెలింగ్, క్రియేటివిటీ, రిలేషన్ షిప్ మేనేజర్లు, అకౌంట్ సర్వీసింగ్ తదితర వృత్తులలో రాణిస్తారన్నారు. అయితే, మహిళలను భాగస్వామ్యం చేయకపోవడం, సమాన అవకాశాలు ఇవ్వకపోవడం వల్ల, వాళ్ల ప్రతిభను సమర్థవంతంగా ఉపయోగించుకోలేక పోతున్నామని తెలిపారు.

## వేములవాడ మున్సిపల్

# వైస్ చైర్మన్గా బింగి మహేష్

**కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన బాజపా, బిఆర్ఎస్ కౌన్సిలర్లు**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 7 (జనంసాక్షి) :
వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్గా 14వ వార్డు కౌన్సిలర్ బింగి మహేష్ గురువారం ఎన్నికయ్యారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నికల కమిషన్ వైస్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఎన్నికల అధికారిగా హాజరయ్యారు. కౌన్సిల్ లో 28 మంది కౌన్సిలర్లు ఉండగా కాంగ్రెస్ పార్టీ నుంచి బింగి మహేష్, బీఆర్ఎస్ పార్టీ నుండి మారం కుమార్ పోటీలో వున్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో పాటు ఎక్స్ ఆఫీషియో సభ్యునిగా ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు భాజపా,బిఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిపి 18 మంది బింగి మహేష్ కు మద్దతు తెలిపారు.మారం కుమార్ కు 11 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.బిఆర్ఎస్ కౌన్సిలర్లు ముగ్గురు,భాజపా కౌన్సిలర్లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బింగి మహేష్ మద్దతు తెలిపారు.మహేష్ కు మెజార్టీ ఉండడంతో వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పూజారి గౌతమి ప్రకటించి అతడితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా కౌన్సిలర్లు తనకు మద్దతు తెలిపి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ల అందరి సహకారంతో తన పదవికి న్యాయం చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాజేందర్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
08 మార్చి 2024
తెలంగాణ

**జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలు**

# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్ ప్రతినిధి మార్చి 7 (జనంసాక్షి):** మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్‌పి ప్రావీణ్య పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని నాయుడు పెట్రోల్ పంప్ సమీపంలో గల వినయ్ గార్డెన్స్ లో గురువారం జిల్లా సంక్షేమ అధికారి శారద అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, సంధ్యారాణి, అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఈ సంవత్సరం మహిళలలో పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక పెట్టుబడి తో పాటు విద్య, ఉన్నత విద్య, ఆరోగ్యపరంగా పెట్టుబడులు పెట్టి సమగ్ర అభివృద్ధి చెందాలన్నారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఆరోగ్యపరంగా మహిళలతోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్య వంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 54 వేల పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీల ద్వారా విద్య అందించడం జరుగుతుందన్నారు. సఖి కేంద్రాల ద్వారా జిల్లాలోని 700 మంది కేసులను పరిష్కరించడం జరిగిందని, సఖీ, సిడబ్ల్యుసి, అంగన్వాడీల సమన్వయ సహకారంతో జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టామని, బాధితులకు 50 లక్షల రూపాయల పరిహారం అందించడం జరిగిందన్నారు. మహిళలు సాధించిన ప్రగతి హక్కుల సాధనకు చక్కటి వేదిక అన్నారు. ఈ సంవత్సరం మహిళల్లో పెట్టుబడులు ఆర్థికంగా పురోభివృద్ధి అంశంతో నిర్వహిస్తున్న మహిళ దినోత్సవాలను మన రాష్ట్రంలో 90వ దశకంలోనే ఆర్థిక ఎదుగుదలకు మహిళా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు మహిళల ఆరోగ్యం కొరకు, శిశు మరణాలు తగ్గించుటకు నిరంతరం శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు



అందించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడిలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ రిజవానా శమిమ్ మసూద్, స్థానిక కార్పొరేటర్లు అరుణ విక్టర్, గుండు చందనా పూర్ణ చందర్, పోశాల పద్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకట రమణ, జిల్లా క్రీడల అధికారి సత్యవాణి, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మహిళల్లో పెట్టుబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి అనే నినాదంతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు.


# తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం రూరల్, మార్చ్ 7 (జనంసాక్షి):** మహాశివరాత్రి సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి గైడ్ లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి : జిల్లా యస్.పి చందనా దీప్తి






**నల్గొండటౌన్, మార్చి 07 (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై డియస్పిలు, సి.ఐలు, యస్.హెచ్.ఓ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్పీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ,పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటం తో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారు సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు, ఉద్దేశపూర్వకమైన, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విదంగా మెస్సెజే లు పెట్టె వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రజల్లో పోలీసు శాఖ పైన పూర్తి నమ్మకం కలిగే విదంగా పని చేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అధికారులకు కోడ్ అమలులోకి రాగానే పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదికారులు విధుల పట్ల ఎన్నికల కోడ్ సమయంలో రాజకీయ పార్టీల ర్యాలీలు, మీటింగుల అనుమతులు, నాయకుల కు ఇచ్చే భద్రతా,పోలింగ్ కేంద్రాల వద్ద న ఎన్నికల ముందు,ఎన్నికల రోజు,ఎన్నికల తరువాత నిర్వర్తించాల్సిన విధులు, వర్నరబుల్ పోలింగ్ కేంద్రాలు మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే విధానం ,పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఏర్పడితే ఎన్నికల నిబంధనలకు లోబడి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు,చెక్ పోస్టుల దగ్గర ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం,క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనల పై శిక్షణా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బి.రాములు నాయక్, యస్.బి డిఎస్పీ జి.రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరి బాబు, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి డిఎస్పీ సైదా, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్, సిఐ లు మరియు యస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

## జిల్లా కలెక్టర్ వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి అని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.గురువారం కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సమాజ సేవలో మహిళలు ముందుండటంతో పాటు ఓర్పు, సహనంతో కుటుంబాలను తీర్చిదిద్దుతారని అన్నారు.జిల్లాలో అదనపు కలెక్టర్లు ఇద్దరు కూడా మహిళలు కావటం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, వారి సహకారంతో జిల్లాను అభివృద్ధిలో ముందుంజలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు.అర్హులైన వారు చివరి వరసలో ఉన్న వారికి పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో మహిళలు గ్రూపులుగా ఏర్పడి, బ్యాంక్ ల ద్వారా లోన్లు తీసుకొని నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేస్తూ, వేరే జిల్లాలకు కూడా ఎగుమతి చేయటం శుభపరిణామం అని తెలిపారు. పిఎంఎఫ్ఎంఈలో జిల్లాను మొదటి ర్యాంక్ లో నిలిపిన మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని అన్నారు.పని చేసే ప్రదేశాలలో మహిళలను ఎవరైనా వేధించిన, అగౌరవపర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మహిళలు గురించి పాడిన పాటలు బాగున్నాయని అభినందించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ మహిళలపై ఎవరు వివక్షత చూపరాదని అన్నారు.పిల్లలు తప్పటడుగులు వేయకుండా మహిళల పట్ల గౌరవంగా ఉండేలా పెంచాలని, కుటుంబ బంధాలను భాధ్యతగా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.మహిళలు విద్య, వైద్యం, ఆస్తి, ఓటు హక్కు అనేవి సమానంగా రాజ్యాంగం ద్వారా పొందారని అన్నారు. మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. దివ్యాంగులకు15 స్కూటీలను, ఛార్జింగ్ బ్యాటరీతో నడిచే 6 త్రి వీలర్ చైర్లను, సుమారు 25 లక్షల రూపాయలు విలువ గల వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. వినికిడి లోపం ఉన్న ఎనిమిది మందికి వినికిడి యంత్రాలు అందజేశారు. మాటలు రాని నలుగురు మూగ విద్యార్థులకు చదువుకొనుటకు నాలుగు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ వేడుకలలో భాగంగా జిల్లా ఆదనప కలెక్టర్ బిఎస్ లత, డిడబ్ల్యూఓ వెంకటరమణ, జడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ లత, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,మహిళా ప్రతినిధులను,ప్రభుత్వ అధికారులను ఘనంగా సన్మానించారు.

# సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

- ఒక తల్లిగా, భార్యగా, సోదరిగా స్త్రీ పాత్ర సమాజంలో ఎంతో కీలకమైనది..
- అమ్మ అనే పదం చాలా పవిత్రమైనది..
- శాస్త్ర సాంకేతిక రాజకీయ రంగాలలో మహిళలు రాణించాలి..






**మణుగూరు,మార్చి 07 (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలనీ మణుగూరు ఏరియా ప్రధాన అధికారి దుర్గం రా%శీ%చందర్ అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్ లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా అయన పాల్గొని మాట్లాడారు... అమ్మ అనే పదం చాలా పవిత్ర మైందని అమ్మ,పెద్దమ్మ, అమ్మమ్మ, నానమ్మ , ఇలా అన్ని తెలుగు పదాలలో ఆప్యాయతను పెంచే అమ్మకు ఎంతో విశిష్టత ఉన్నదని ఆ విశిష్టతను కాపాడుకుంటూనే నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతు న్నారని ఐఏఎస్, లాయర్లు డాక్టర్ , అటవీ శాఖ, పోలీసు శాఖ, సైనికులుగా , పైలెట్ లు గా సమర్థవంతమైన అన్ని రంగాలలో రాణిస్తూనే అంతరిక్ష పరిశోధకులు గానే గాక శాస్త్ర సాంకేతిక రాజకీయ రంగాలలో కూడా నేటి మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని అన్నారు. ఇంతటి తోనే సంతృప్తి చెందక స్వశక్తి తో మరింత పురోగమించాలని మహిళల అభివృద్ధి తోటే దేశాభివృద్ధి సాధ్యమని అందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ..**

సమాజంలో, దేశాభివృద్ధి లో స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది. నేడు స్త్రీ జాతి ఎన్నో రకాల వేధింపులకు గురవుతున్నారు. అసమానత్వం వంటి సమస్యల పరిష్కారానికి మహిళా లోకం నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉంది. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందాలన్న, అసమానాతలు పోవాలన్న మహిళలకు విద్య ఎంతో అవసరం. నేటి యువతులే రేపటి మహిళలు కాబట్టి యువతులందరు తమ శక్తి యుక్తులతో, స్వయం శక్తితో ముందుకు సాగాలి. నేడు మహిళలు అన్నీ రంగాలలో ముందున్నారు. ఇది మనం గర్వించదగిన విషయం. ఒక తల్లిగా, భార్యగా, ఒక సోదరిగా, గృహిణిగా స్త్రీ యొక్క పాత్ర సమాజంలో ఎంతో కీలకమైనది. మంచి పౌరులను తీర్చిదిద్దడంలో తల్లి పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు.

మన సింగరేణి సంస్థ మన యువత కోసం మహిళల కోసం అనేక వృత్తి విద్య కోర్సులను సింగరేణి సేవ సమితి ద్వారా ఉచితంగా నేర్పిస్తోంది. వీటిని మన సింగరేణి పిల్లలు, స్థానిక యువత సద్వినియోగ చేసుకొని స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే మన సేవ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు కూడా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా డిజిఎం (ఫీనాన్స్) ఎం. అనురాధ , తెలుగు టీచర్, సింగరేణి హై స్కూల్, బోడ సరిత, కుమారి, మ్యాథ్స్ టీచర్ జి. ప్రియాంకా, వారి సేవలను అభినందిస్తూ... శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు మహిళలు, యువతులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఎం నర్సీ రెడ్డి, డిజియం(పర్సనల్) యస్. రమేష్ , సిఎంఓఏఐ ప్రతినిధి, డిజిఎం డి శ్రీనివాస్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, డివై.పిఎం పి.బి అవినాష్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , వి రామేశ్వర రావు , యం డి మదర్ సాహెబ్ , సేవా సెక్రటరీ షాకిర, ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ కవిత , లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల మహిళలు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ , మాజీ సేవా కో ఆర్డినేటర్ ఎండీ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు తప్పని కష్టాలు

## ఐదు నిమిషాల గ్రేస్ నిబంధనలు పాటించని అధికారులు..!



**దేవరకొండ, మార్చి 07 జనంసాక్షి :** ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల సమయంలో కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం నిమిషం నిబంధన తో మొదటి రోజు చాలామంది విద్యార్థులు సమయానికి హాజరు కాకపోవడంతో పరీక్షలకు గైరాజరయ్యారు. ఈ సంఘటనల వల్ల ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు దిగివచ్చి పరీక్ష సమయానికి ఐదు నిమిషాల పాటు గ్రేస్ కేటాయించారు. అయినా కూడా కొన్ని ప్రాంతాలలో అధికారులు నిబంధనలు పాటించడం లేదు. మూడు నిమిషాల పాటు ఆలస్యంగా వచ్చిన పరీక్ష హాల్లోకి విద్యార్థిని అక్కడి అధికారులు రానివ్వలేదు. ఈ సంఘటన నల్గొండ జిల్లా దేవరకొండ బాలికల జూనియర్ కళాశాలలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం జింకల భాను అనే విద్యార్థి దేవరకొండ వివేకనంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుకోవడం జరుగుతుంది. గురువారం ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష మైక్రో బైలేజీ పేపర్ 2 పరీక్ష ఉండడం వలన అతని పరీక్ష కేంద్రం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో సెంటర్ పడడం జరిగింది. మైక్రో బైలేజి పరీక్షకు మూడు నిమిషాలు ఆలస్యంగా వెళ్ళాడు. ప్రభుత్వం అధికారికంగా నిమిషం నిబంధనలు ఎత్తేసి ఐదు నిమిషాల వరకు పెంచడం జరిగింది. కానీ అక్కడి అధికారులు ఆ విద్యార్థిని పరీక్షకు హాజరు రనివ్వలేదు. దాంతో అతడు గైర్హాజరయ్యాడు. కానీ దేవరకొండ బాలికల జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలో పనిచేయమంటూ సీఎస్ విద్యార్థికి వివరించడం జరిగింది . విద్యార్థి పేరెంట్స్ కి సమాచారం ఇవ్వడంతో విద్యార్థి పేరెంట్స్ విద్యార్థి సంఘాలు నాయకులు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోగా విద్యార్థుల పేరెంట్స్ ని విద్యార్థి సంఘ నాయకులను మందలించి అధికారిని ఇక్కడి నుంచి మీరు వెళ్లిపోవాలి. వెళ్లకుంటే పోలీస్ కంప్లేట్ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు.అక్కడ ఉన్నటువంటి విద్యార్థి సంఘం నాయకుడు యు ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సౌభాన్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి సి ఎస్ ను తక్షణం మే సస్పెండ్ చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా తన ఇష్ట సారంగను విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకునే స్థితిలో లేరని, విద్యార్థులకు న్యాయం చేయాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షాన విద్యాశాఖ అధికారుల మీద జిల్లావ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# మరో స్త్రీకి అన్యాయం కలగ కుండా ఉన్నరోజే నిజమైన ఉమన్స్ డే : హాజిరా సదప్

**ఖమ్మం ఆర్సి,మార్చ్ 7(జనంసాక్షి):** స్త్రీ అంటే మూర్తీభవించిన సహనం, స్త్రీ అంటే ప్రేమకు ప్రతీక, స్త్రీ అంటే త్యాగానికి ప్రతిరూపం, స్త్రీ అంటే ప్రపంచం, స్రీ అంటే విశ్వం, స్త్రీ అంటే సర్వం, స్త్రీ లేనిది జగమే లేదు. స్త్రీ లేనిది జీవితమే లేదు, స్త్రీ లేనిది మనిషేలేడు. ఓ గురువుకు, ఓ వైద్యుడికి, ఒక ఇంజనీరుకు, సమాజంలో మార్పు తెచ్చే నాయకుడికి జన్మనిచ్చేది స్త్రీ అటువంటి స్త్రీలపై ఆక్రందనలు, అవేదనలు, అత్యాచారాలు హింస, దౌర్జన్యాలకు గురికాకుండా ఉన్నా జానెడు జాగా లేదు. ప్రతి క్షణం కొన్ని వేల ప్రాణాలు ఏదో ఒక హింసకు గర్రై కాల గర్భంలో కలసిపోతున్నాయి ఇది ప్రతి రోజూ జరిగే వ్యవహరమే. ఈ వార్తలకు మనం అలవాటు పడి పోయాము. రోజులు ఎవరి కోసం ఆగవు. జరిగే నేరాలూ ఆగవు. అదుపు చేసేవారే లేకపోతే ఎలా ఆగుతాయి గాయాలు ఉన్నా ఎన్ని బాధలు అనుభవించినా అన్నింటిని విస్మరించి మళ్ళీ వేడుకలు జరుపుకుంటునే ఉంటాము.మొదటగా 1911 లో దీన్ని ఆంతర్జాతీయ ఉద్యోగ మహిళా దినోత్సంవంగా జరుపుకోగా 1914 నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పరిగణించడం జరిగింది.మానవ ప్రపంచంలో పురుషులకు సమభాగమైన స్త్రీ స్థానాన్ని ఆదరించడంలో యావత్ ప్రపంచం ఘోరంగా విఫలమైంది. ఒకనాడు స్త్రీని నిర్ధాక్షిణ్యంగా అణిచివేయడం జరిగితే నేడు ఆమెను విచ్చలవిడిగా వ్యవహరించే పరిస్థితులకు వదిలివేయడం జరిగింది. ఇవి రెండు కూడా అతివాదాలే. ఈ గందరగోళాల మధ్య స్త్రీ జాతి తీవ్రమైన నష్టానికి లోనయింది. వారి హక్కులు సరిసమానమే కాని బాధ్యతలు మాత్రమే వేరు అని గ్రహించాలిఅదునికతకు అలవాటుపడిన స్త్రీలు నేడు కుటుంబం అనే వ్యవస్థను గుదిబండగా, తమ ప్రగతికి అవరోధంగా చూస్తున్నారు. ఏ బాదరబందీ లేని ప్రకృతి విరుద్ధమైన సంభంధాలపై మొగ్గుచూపుతున్నారు. స్త్రీని అర్థికంగా అభివృద్దధి పథం వైపు నడిపిస్తామని అభివృద్ధి పేరట కొందరిని విశ్వ సుందరిగా, అందాల బామలుగా చూపిస్తూ దైవం మానవ జాతికి ప్రసాదించిన స్త్రీ ఆనే సంపదను ప్రదర్శనకు పెట్టి వ్యాపారం సాగిస్తున్నారు. సమాజంలో స్త్రీపురుష సమానత్వం సాకుతో, స్వేచ్ఛ పేరట స్త్రీలు ఎంతగా మోస పోతున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. లివింగ్ రిలేషన్ యువతులను ఎంతటి దుర్భరస్థితుల్లోకి నెట్టేస్తుందో మనం చూస్తున్నాము. పుట్టబోయే బిడ్డకు తండ్రి ఎవరో తేల్చుకోలేని సంస్కతిని చూసి చంకలు గుద్దుకుంటున్నాము లివింగ్ రిలేషన్ ముదిరి గే సంస్కృతి వచ్చింది. ఆడాళ్ళు ఆడళ్లతో, మగాళ్లు మగాళ్లతో లైంగిక వాంఛ తీర్చుకోవడం కూడా చట్టబద్ధతైకూర్చుంది గడ్డం గీసుకునే బ్లేడు మొదలు బాడి స్ప్రే దాక ప్రచారం కోసం అడవాళ్లను అర్ధ నగ్నంగా చూపించి సోమ్ము చేసుకుంటున్నారు. ఎ ప్రకటన చూసిన ప్రచర చిత్రం చూసిన ఆడాళ్ల అస్తిత్వాన్ని దెబ్బతీసేలానే ఉన్నాయి స్వేచ్ఛ పేరుతు రెచ్చగొట్టే దుస్తులు , ఫ్యాషన్ షోలు, యువతీ , యువకులు విచ్చలవిడి కలియిక వల్ల కలిగే అనర్థాలు ఇప్పుడు మనం చవిచూస్తున్నాము. ఆదునికతకు గుర్తింపుగా భావిస్తు విధ్యార్థి దశ నుండే కళాశాలల్లో దీన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ రంగంలో ఉన్న మహిళలు చెడు అలవాట్లకు బానిసైఅనుకున్న రంగంలో రాణించలేక ఆత్మహత్యలే పరిష్కారంగా జీవితాలకు ముగింపు పలుకుతున్నారు ఈ మహిళా దినోత్సవం స్త్రీల సామాజిక సమస్యలపై ఉద్యమించాలి. పెరుగుతున్న అశ్లీలతను నియంత్రించేందుకు. దాన్ని ప్రోత్సహించే సాధనాలకు కూడా అభివృద్ధి చెందనీయకుండా ఆపి వేయాలి స్త్రీల రక్షణ కోసం ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పరుస్తున్నామని చెప్పి తమ బాధ్యత అక్కడితో అయిపోయిందనే అధికారులు ధోరణి సరయినది కాదు. రక్షణ చట్టాలను సరిచేయవలసిన బాధ్యత కూడా ఎంతో ఉందని మరువరాదు.స్త్రీలను అశ్లీలంగా చూపించేవారికి వ్యతిరేకంగా నినాదాలు. అవసరమైతే ఉద్యమాలు చేయాలి. ఎవరో వస్తారు. ఏదో చేస్తారు అంటే సరిపోదు మనలోనే చైతన్యం రావాలి. ఒక నిర్భయ, ఇంకో ఆసిఫా, మరో దీశ, అయేషా ఇలా మరెందరో స్త్రీలు బలి కాకుండా మనమే కాపాడుకోవాలి. స్త్రీ తన అందచందాలను ప్రదర్శించకుండా తన సంప్రదాయాల్ని నైతిక విలువలు, కట్టుబాట్లకు విలువనిస్తు తన వల్ల తన కుటుంబానికి, సమాజానికి, తన లాంటి మరో స్త్రీకి అన్యాయం కలగ కుండా ఉన్నరోజే నిజమైన ఉమన్స్ డే.

# ఇష్టంలేని పని ఇంకెన్నాళ్లు..

## వెంటనే రాజీనామా చేయండి

పెరుగుతున్న ఆర్థికమాంద్యం భయాల నేపథ్యంలో చాలా టెక్ కంపెనీలు కాస్ట్‌కటింగ్ పేరిట ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. అందులో కొన్ని కంపెనీలు నేరుగా ఉద్యోగులకు కొలువుల నుంచి తొలగించినట్లు మెయిల్ పంపుతున్నాయి.

ఇంకొన్ని కంపెనీలు ఉద్యోగులనే వారి కొలువులకు రాజీనామా చేయాలని కోరుతున్నాయి. ఇప్పటికే కంపెనీ మారాలనుకుంటున్న వారికి ఇదో అవకాశంగా ఆ కంపెనీలు చెబుతున్నాయి.

ఉద్యోగుల సంఖ్యను కుదించాలని యోచిస్తున్న ఐబీఎం ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కోరుతోంది. కంపెనీలో పనిచేయాలని కోరుకోని వారు స్వచ్ఛందంగా తప్పుకోవచ్చని ఐబీఎం చెబుతోంది. ఇష్టంలేని పని చేయకూడదని చెప్పింది. ఐబీఎం నుంచి బయటకు వెళ్లాలని కోరుకోని ఉద్యోగులను మాత్రం కంపెనీ తొలగించాలనుకోవడం లేదని ఓ వార్తా కథనం ద్వారా తెలిసింది.

ఉద్యోగుల సంఖ్యను కుదించే క్రమంలో ఐబీఎం ధోరణిలో మార్పు కనిపిస్తోంది. స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని భావించే ఉద్యోగులు ముందుకు రావాలని ఐబీఎం కోరుతోంది. ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో కంపెనీ చేపట్టే చర్యల్లో ఇది ఓ భాగమని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. ఐబీఎం ఈ చర్యను రిసోర్స్ యాక్షన్‌గా అభివర్ణిస్తోంది.




గత నెలలో నాలుగో త్రైమాసిక ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా స్వచ్ఛంద రాజీనామాల ప్రతిపాదనకు కంపెనీ ఆమోదం తెలిపింది. కంపెనీని వీడటం ఇష్టం లేని వారిని లేఆఫ్స్‌తో తొలగించడం కంటే స్వచ్ఛందంగా తప్పుకునే ఉద్దేశం ఉన్న ఉద్యోగులను గుర్తించాలని ఐబీఎం ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చింది.

### నెక్ గుడ్ల ధరలు

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 534 | ₹ 64 |
| వరంగల్ | ₹ 536 | ₹ 64 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹64,090 (24 క్యారెట్లు)

₹58,750 (22 క్యారెట్లు)

చెన్నై

₹59,390 (22 క్యారెట్లు)

₹48,070 (18 క్యారెట్లు)

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹76,900



## ఏఐపై కీలక వివరాలు వెల్లడించిన తాజా అధ్యయనం

ఏఐ రాకతో మనుషులు చేసే పలు ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో తాజా అధ్యయనం భిన్న కోణాన్ని ఆవిష్కరించింది. ఏఐ ఉద్యోగులకు సహకరిస్తుంద ని, వాస్తవంగా ఇది వారి పని అనుభవాన్ని, సామర్థ్యాన్ని పెంచుతుందని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. వర్క్ రిలేషన్‌షిప్ ఇండెక్స్ పేరిట హెచ్‌పీ చేపట్టిన ఈ తాజా అధ్యయనం ఆసక్తికర వివరాలు వెల్లడించింది


ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతూ విపరీతమైన ఒత్తిడికి గురువుతం డగా ఏఐ వారి పనిభారాన్ని తగ్గిస్తూ, వారి టాస్క్‌లను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఒత్తిడిని నివారిస్తుందని ఈ అధ్యయనంలో వెల్లడైంది. పనిలో ఒత్తిళ్లను ఎదుర్కొనే క్రమంలో ఏఐ తమకు సాయపడుతుందని ఉద్యోగులు నమ్ముతున్నారు. భారత్ సహా 12 దేశాల్లోని 15,600 మందిని ఈ సర్వే పలుకరించి కీలక వివరాలు రాబట్టింది. ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఏఐ తమ ఉద్యోగాన్ని సరళతరం చేస్తుందని 76 శాతం మంది ప్రొఫెషనల్స్ వెల్లడించారు.

ఏఐ పట్ల చాలా ఆసక్తికరంగా ఉన్నామని 75 శాతం మంది వెల్లడించగా, పరిణితి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో పనిచేసే ఉద్యోగులు 44 శాతం మంది ఈ తరహా అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఉద్యోగుల సామర్థ్యాలకు పదునుపెట్టి, ఉత్పాదక వాతావరణాన్ని సానుకూలంగా మార్చే సత్తా ఏఐకి ఉందని అధ్యయనం వెల్లడించింది. ఏఐ సామర్థ్యాన్ని ఉద్యోగులకు వివరించేలా బిజినెస్ లీడర్స్ చొరవచూపాలని, ఏఐని అర్థం చేసుకుని ఆమోదించాలని హెచ్‌పీ వర్క్‌ఫోర్స్ సొల్యూషన్స్, హెచ్‌పీ ఇంక్ ప్రెసిడెంట్ డేవ్ షల్ పేర్కొన్నారు.

## ఇకపై ఆండ్రాయిడ్ యాప్స్‌ను వాడలేరు!

ఆండ్రాయిడ్ యాప్స్‌ను మొబైళ్లతోపాటు పర్సనల్ కంప్యూటర్లలో కూడా చాలామంది వినియోగిస్తుంటారు. అలాంటి వారికి ఇది బ్యాడ్ న్యూస్. విండోస్ 11 పీసీ వినియోగదారులు ఇకపై వచ్చే ఏడాది నుంచి ఆండ్రాయిడ్ యాప్స్‌ను వినియోగించలేరని మైక్రోసాఫ్ట్ కంపెనీ తెలిపింది.

ఆండ్రాయిడ్ సబ్ సిస్టమ్‌కు మైక్రోసాఫ్ట్ తన సపోర్ట్‌ను నిలిపివేయనుంది. దాంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. 2025 మార్చి 5 నుంచి ఆండ్రాయిడ్ యాప్స్‌ను వినియోగించడం కుదరదు. ఈ మేరకు తన సపోర్ట్ డాక్యుమెంట్‌లో తెలియజేసింది. మైక్రోసాఫ్ట్ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా విండోస్ సబ్‌సిస్టమ్ ఫర్ ఆండ్రాయిడ్‌పై ఆధారపడి పనిచేస్తున్న అప్లికేషన్లు, గేమ్స్ ఎంతమాత్రం పనిచేయవు. అంతేకాదు 2024 మార్చి 5 తర్వాత కొత్త యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయడం కూడా కుదరదు. ఒకవేళ ఇప్పటికే డౌన్‌లోడ్ చేసి యాప్స్‌ను వినియోగిస్తున్నట్లయితే కటాఫ్ డేట్ వరకు మాత్రమే వినియోగించుకోవడానికి వీలుంటుందని తేల్చి చెప్పింది.



## ప్రపంచం వాడుతున్న జర్మన్ ఆవిష్కరణలు

**హైదరాబాద్, (జనంసాక్షి) :** మార్పు నిత్యం. అదే సత్యం. శాస్త్ర, సాంకేతిక రంగంలో ఇది కొట్టొచ్చినట్టూ కనిపిస్తుంది. జర్మనీలోని రాజకీయ సామాజిక పరిస్థితులు విషయం కాసేపు పక్కనపెడితే..

చరిత్రలో కొత్త ఆవిష్కరణలు చేయడంలో మాత్రం ఆ దేశం చొరవ చూపినట్లు తెలుస్తుంది. మొబైల్‌లో వాడే సిమ్‌కార్డు, మోటార్‌సైకిల్, న్యూస్‌పేపర్, ఎయిర్‌బ్యాగ్, టెలిస్కోప్..వంటి దాదాపు ప్రపంచం ఉపయోగించే ప్రధానం ఆవిష్కరణలు జర్మనీ దేశానికి చెందిన పరిశోధకులు కనిపెట్టినవని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. అందులో కొన్ని ఆవిష్కరణలు కింది తెలుపబడ్డాయి.

## యూకో బ్యాంక్‌లో రూ.820 కోట్ల స్కాం..


### 67 ప్రాంతాల్లో సీబీఐ దాడులు




దేశంలో గతంలో ఐసీఐసీఐ, ఎస్ బ్యాంక్ వంటి పేర్లతో అనేక స్కామ్స్ వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరో బ్యాంక్ కుంభకోణం విషయంలో సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు. యూకో బ్యాంక్‌లో రూ.820 కోట్ల ఐఎంపీఎస్ స్కామ్‌కు సంబంధించి అధికారులు రాజస్థాన్, మహారాష్ట్రలోని ఏడు నగరాల్లోని 67 చోట్ల ఈరోజు సోదాలు చేశారు. యూకో బ్యాంక్ ఫిర్యాదు మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థ 2023 నవంబర్ 21న కేసు నమోదు చేసింది. ఫిర్యాదు ప్రకారం నవంబర్ 10 నుంచి నవంబర్ 13, 2023 మధ్య, ఏడు ప్రైవేట్ బ్యాంకులకు చెందిన 14,600 మంది ఖాతాదారులు, UCO బ్యాంక్‌లోని 41,000 మంది ఖాతాదారుల ఖాతాలలో రూ.820 కోట్ల UCO లావాదేవీలను తప్పుగా నమోదు చేశారు. ఆ సందర్భంలో మొత్తం ఖాతాలలో నగదు జమ చేయబడినా కూడా మరోవైపు ఆ మొత్తం బదిలీ చేయబడిన ఖాతాల నుంచి ఎటువంటి నగదు డెబిట్ కాలేదు. దీంతో డబ్బులు పడ్డాయని తెలిసిన చాలా మంది ఖాతాదారులు వారి ఖాతాలలోని ఆకస్మిక మొత్తాన్ని విత్‌డ్రా కూడా చేసుకున్నారు.

ఆ క్రమంలో డిసెంబర్ 2023లో కోల్‌కతా, మంగళూరులో ప్రైవేట్ బ్యాంక్ హోల్డర్లు, యూకో బ్యాంక్ అధికారుల 13 స్థానాలపై సీబీఐ దాడులు చేసింది. ఈ తర్వాత 2024 మార్చి 6న జోధ్‌పూర్, జైపూర్, జలోర్, నాగ్‌పూర్, బార్మెడ్, రాజస్థాన్‌లోని పలాడి, మహారాష్ట్రలోని పూణేలో కూడా సీబీఐ దాడులు నిర్వహించింది. దాడుల్లో 40 మొబైల్ ఫోన్లు, 2 హార్డ్ డిస్క్‌లు, ఇంటర్నెట్ డాంగిల్ సహా యూకో బ్యాంక్, ఐడీఎఫ్‌సి బ్యాంకులకు సంబంధించిన 130 అనుమానాస్పద పత్రాలు, 43 డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షకు పంపించారు. మరో 30 మంది అనుమానిత వ్యక్తులను అక్కడిక్కడే పరిశీలించారు. దాడుల సమయంలో శాంతిభద్రతలు క్షీణించకుండా చూసేందుకు, సాయుధ బలగాలతో సహా 120 మంది రాజస్థాన్ పోలీసులను కూడా చేర్చారు. 130 మంది సీబీఐ అధికారులతో సహా 210 మందితో కూడిన 40 బృందాలు 80 మంది ప్రైవేట్ సాక్షులు, వివిధ విభాగాలకు చెందిన వ్యక్తులను కూడా ఆపరేషన్‌లో చేర్చారు. మొత్తం అనుమానాస్పద లావాదేవీపై ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అయితే అలా ఎందుకు జరిగింది, ఎక్కడ లోపం ఉంది, ఎవరైనా కావాలనే చేశారా, లేదా సాంకేతిక లోపం కారణంగా తలెత్తిందా అనే కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## దేశీ జీ-సెక్యూరిటీలకు సై




**న్యూఢిల్లీ, మార్చి 7 (జనంసాక్షి) :** వచ్చే ఏడాదిలో దేశీ జీ–సెక్యూరిటీలను వర్ధమాన మార్కెట్(ఈఎం) స్థానిక ప్రభుత్వ ఇండెక్స్, సంబంధిత సూచీలలో చేర్చనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ తాజాగా పేర్కొంది.

దీంతో ప్రభుత్వ నిధుల సమీకరణ వ్యయాలు తగ్గేందుకు వీలు చిక్కనుంది. 2025 జనవరి 31 నుంచి ఇండియన్ ఫుల్లీ యాక్సెసబుల్ రూట్(ఎఫ్ ఏఆర్) బాండ్లను బ్లూమ్‌బెర్గ్ ఈఎం లోకల్ కరెన్సీ గవర్నమెంట్ ఇండెక్సులలో చోటు కల్పించనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. తొలి దశలో బాండ్ల పూర్తి మార్కెట్ విలువకు 10 శాతం వెయిటేజీతో వీటిని చేర్చనున్నట్లు తెలియజేసింది.తదుపరి ఎఫ్ఏఆర్ బాండ్ల పూర్తి మార్కెట్ విలువకు 10 శాతం చొప్పున ప్రతీ నెలా వెయిటేజీ పెరగనున్నట్లు వివరించింది. 10 నెలలపాటు వెయిటేజీ పెరగడం ద్వారా 2025 అక్టోబర్‌కల్లా పూర్తి మార్కెట్ విలువకు వెయిటేజీ చేరనున్నట్లు వెల్లడించింది. బ్లూమ్‌బెర్గ్ ఈఎం లోకల్ కరెన్సీ గవర్నమెంట్ ఇండెక్స్, 10 శాతం కంట్రీ క్యాప్డ్ ఇండెక్స్‌తోపాటు సంబంధిత సహచర ఇండెక్సులలోనూ వీటికి చోటు కల్పించనున్నట్లు పేర్కొంది.

కాగా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2020–21 బడ్జెట్ ప్రసంగంలో కొన్ని ప్రత్యేకించిన విభాగాల ప్రభుత్వ సెక్యూరిటీలు నాన్‌రెసిడెంట్ ఇన్వెస్టర్లకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు ప్రకటించారు. దేశీ ఇన్వెస్టర్లకు సైతం ఇవి అందుబాటులో ఉంటాయని, ఇండెక్సులలో లిస్ట్‌కానున్న వీటికి లాకిన్ అమలుకాబోదని తెలియజేశారు. బ్లూమ్‌బెర్గ్ ఈఎం మార్కెట్ 10 శాతం కంట్రీ క్యాప్డ్ ఇండెక్స్‌లో చేరాక చైనా, దక్షిణ కొరియా మార్కెట్ల జాబితాలో భారత్ చేరనుంది.

# నిరంకుశ వైసీపి ప్రభుత్వాన్ని ఓడించాలి

### సిపిఎం ఎన్నికల విస్తృతస్థాయి సమావేశంలో నేతల పిలుపు

**కురుపాం,మార్చి 7 (జనంసాక్షి) :**రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాది బిజెపి ప్రభుత్వాన్నిగద్దె దించాలని, బిజెపికి వంతపాడే టిడిపి–జనసేన, నిరంకుశ వైసీపి ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. తులసీదాస్ పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అవినాష్ ఆధ్వర్యంలో సిపిఎం ఎన్నికల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాస్ పాల్గొని మాట్లాడుతూ.. కురుపాం నియోజకవర్గంలో సిపిఎం గిరిజన, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాడి వారి హక్కులను సాధించిందన్నారు. అంతేకాకుండా నిరంతరం వారితో ఉంటూ వారి పక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిపిఎంకు ప్రజలు మద్దతిస్తూనే ఉంటారన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో ఒకసారి సిపిఎం అభ్యర్థి గెలుపొందాడని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిని ఎన్నికల బరిలో దించుతామన్నారు. ప్రజలందరూ సంపూర్ణంగా మద్దతిచ్చి గెలిపించాలని కోరారు. మతోన్మాద సిద్ధాంతాలతో కేంద్ర ప్రభుత్వం క్రిస్టియన్, ముస్లిం మతాల ప్రజలపై దాడులు జరిపి చిత్రహింసలకు గురిచేస్తూ.. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. ఆంధ్రకు ఇస్తామన్న ప్రత్యేకహోదా ఊసేలేకుండా చేసిందని మండిపడ్డారు. 32 మంది ప్రాణ త్యాగం చేసి విశాఖ ఉక్కును సాధించుకుంటే దాన్ని ప్రైవేటుపరం చేయడానికి బిజెపి చూస్తుందన్నారు. ఆ పార్టీకి తొత్తులుగా రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. అటువంటి పార్టీలకు సాగనింపడానికి సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఏకమై రానున్న ఎన్నికల్లో కూటమిగా రాష్ట్రంలో పోటీ చేయనున్నామన్నారు. ప్రజలందరూ గమనించి ఈ కూటమిని గెలిపించడానికి ముందుకు రావాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కురుపాం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థికి గతంలో ఒకసారి ప్రజలు అవకాశం ఇచ్చారాని.. మళ్లీ మనమందరం ఒక తాటిపైకి వచ్చి ప్రచారానికి వెళ్తే కచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. కావున సిపిఎం శ్రేణులు నాయకులందరూ కష్టపడి రానున్న ఎన్నికల్లో మన అభ్యర్థి గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. 10వ తేదీన జరిగే మన్యం బంద్‌తోనే మన ఎన్నికల ప్రచారం ప్రారంభం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుబ్బారావమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.మన్మధరావు, కె.గంగునాయుడు, ఎం.రమణ, ఎం.తిరుపతిరావు, వి.ఇందిరా, నియోజకవర్గంలో గల సిపిఎం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే

- మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు
- చంద్రబాబును నమ్మడమంటే కాటేసే పామును నమ్మడమే
- అనకాపల్లి సభలో ఏకిపారేసిన సిఎం జగన్
- చేసిన మంచిని గుర్తుంచుకోవాలని మహిళలకు వినతి

**అనకాపల్లి,మార్చి 7 (జనంసాక్షి) :**చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుందన్నారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ పవన్ కళ్యాణ్‌పై సీఎం ధ్వజమెత్తారు. వీరద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు. 2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే తినేసే పులిని ఇంటికి తెచ్చుకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారు. కేజీ బంగారం, ప్రతీ ఇంటికీ బెంజ్‌కారు ఇస్తామంటారు. చంద్రబాబు, దత్త పుత్రుడు కలిసి మేనిఫెస్టో పేరుతో మోసం చేస్తారు.

## జాతీయం అంతర్జాతీయం

## రేషన్ కార్డు అడ్రస్ ప్రూఫ్ కాదు..

### ప్రజా పంపిణీ కోసమే: హైకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 7 (జనంసాక్షి) :**

రేషన్ కార్డు అడ్రస్ ప్రూఫ్ కాదని, ప్రజా పంపిణీ కోసం మాత్రమేనని ఢిల్లీహైకోర్టు తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నిత్యావసర వస్తువులను పొందేందుకు ప్రత్యేకంగా రేషన్ కార్డు జారీ చేస్తారని పేర్కొంది. ఈ నేపథ్యంలో రేషన్ కార్డును చిరునామా లేదా నివాసానికి సంబంధించిన రుజువుగా పరిగణించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీలోని కాత్పుత్లీ కాలనీని అభివృద్ధి చేసిన తర్వాత పునరావాస పథకం కింద ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని కోరుతూ పూర్వపు నివాసితులు దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి చంద్ర ధారి సింగ్ విచారణ జరిపారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందేందుకు తప్పనిసరి ధృవీకరణ పత్రంగా రేషన్ కార్డు ఉండాలని అధికార నోటీస్‌లో పేర్కొనడాన్ని తప్పుపట్టారు. ఈ నిర్ణయం ఏకపక్షం, చట్టవిరుద్ధమని అన్నారు. రేషన్ కార్డు నిర్వచనం ప్రకారం దానిని జారీ చేయడంలో ప్రభుత్వం ఉద్దేశాన్ని న్యాయమూర్తి వివరించారు. ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలను సరసమైన ధరలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించడమే రేషన్ కార్డు లక్ష్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డును అడ్రస్ ప్రూఫ్ లేదా నివాస గుర్తింపు రుజువుగా పరిగణించలేమని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

### చైనాకు గట్టి హెచ్చరిక చేసిన రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, మార్చి 7 (జనంసాక్షి) :** భారత్– చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనాకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి.. ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'ఢిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటు చేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు.

తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు. 2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

## 75 శాతం గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కనెక్షన్లు

### భారీ మైలురాయిని చేరుకున్నామన్న కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ, మార్చి 7 (ఆర్ఎన్ఎ):** దేశంలోని 75 శాతం గ్రామిణ కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందించామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం వెల్లడించారు. దీనిని 'భారీ మైలురాయి'గా పేర్కొన్న షెకావత్, లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్న అన్ని రాష్ట్రాలను అభినందించారు. ఈ దిశగా 75శాతం గ్రామాలను చేరుకున్నాం. ఇది మా ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన కుళాయి నీటిని అందించాలనే ప్రధానమంత్రి మోదీ కల సాకారం అయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. కల సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న రాష్ట్రాలు, అధికారులకు జల్ జీవన్ మిషన్ తరఫున అభినందనలు. మేం బలమైన, ఆరోగ్యకరమైన భారత్‌ను నిర్మిస్తున్నాం' అని ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో కేంద్ర మంత్రి అన్నారు. అధికారిక సమాచారం ప్రకారం 19,27,94,822 గ్రామిణ కుటుంబాలకు గాను 14,46,57,889 కుటుంబాలకు ఇప్పటి వరకు నీటి కనెక్షన్‌లు అందించారు. పదకొండు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 100 శాతం ఇళ్లకు కుళాయిలు బిగించాయి. 15 రాష్ట్రాలు, జిలు 75–100 శాతం మధ్య కుళాయిలను కలిగి ఉన్నాయి. ఆరు రాష్ట్రాలు 50–75 శాతం కవరేజీని కలిగి ఉన్నాయి. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు 50 శాతం కంటే తక్కువ కవరేజీని కలిగి ఉన్నాయి. జల్ జీవన్ మిషన్‌ని కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించింది. 2024 నాటికి గ్రామిణ భారత్‌లోని అన్ని గృహాలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌పై క్షిపణిదాడి

### తృటిలో తప్పించుకున్న ఇరు దేశాధినేతలు

**న్యూఢిల్లీ, మార్చి 7 (ఆర్ఎన్ఎ):** రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలై గత నెల నాటికి రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. అయినా కూడా పలు దేశాల నేతలు ప్రయత్నాలు చేసినా కూడా ఇప్పటి వరకు ఈ దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఉక్రేనియన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, గ్రీస్ ప్రధాన మంత్రి కిరియాకోస్ను కలిసేందుకు వెళ్లిన సమయంలో మరో ఎటాక్ జరిగింది. అయితే అతని కాన్వాయ్ అతి సమీపంలోనే రష్యా క్షిపణిచే దాడి జరుగగా ఇద్దరు దేశాల నేతలు తృటిలో తప్పించుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గ్రీక్ ఎంబసీకి చేరుకున్నప్పుడు 100 మీటర్ల దూరంలో రష్యన్ క్షిపణి దాడి జరిగిందని తెలుస్తోంది. ఆ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వల్పంగా తప్పించుకున్నట్లు చెబుతున్నారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత జెలెన్స్కీకి అతి సమీపంలో క్షిపణి దాడి జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘటన చాలా నష్టాన్ని కలిగించిందని తనకు తెలుసని జెలెన్స్కీఈ ఘటన తర్వాత అన్నారు. తన దగ్గర ఇంకా అన్ని వివరాలు లేవని, కానీ చాలా మంది మరణించారని వెల్లడించారు. మనం ముందుగా మనల్ని మనం రక్షించుకోవాలని అన్నారు. దానికి ఉత్తమ మార్గం బలమైన వాయు రక్షణ వ్యవస్థను కల్గి ఉండటమేనని చెప్పారు. అంతేకాదు రష్యా ఇంతకుముందు కూడా చాలాసార్లు ఒడెస్సాను లక్ష్యంగా చేసుకుంది.

# ఫిలడెల్ఫియాలో కాల్పుల ఘటన

### ఏడుగురికి గాయాలు




**ఫిలడెల్ఫియా, మార్చి 7 (జనంసాక్షి) :** అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు గాయపడ్డారు. సిటీ బస్ స్టాప్ వద్ద కాల్పుల ఘటన జరిగింది. గత కొన్ని రోజుల్లో అమెరికాలో జరిగిన నాలుగవ కాల్పుల ఘటన ఇది. గాయపడ్డవారిని ఐన్‌స్టీన్ మెడికల్ సెంటర్‌కు తీసుకెళ్లారు. తుపాకీ కాల్పుల్లో రూట్ 18 బస్సు, రూట్ 67 బస్సు చిక్కుకున్నాయి. ఆ బస్సుల వద్ద గన్‌ఫైర్ జరిగినా.. వాటిల్లో ఉన్న ప్రయాణికులకు మాత్రం ఎటువంటి గాయాలు కాలేదు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో 911 కాల్స్ వచ్చినట్లు పోలీసు ప్రతినిధి టాన్య లిటిల్ తెలిపారు. క్రాస్ ఆన్ ఎలిమెంటరీ స్కూల్ సమీపంలో కాల్పుల ఘటన జరిగింది. ఆ బాధితుల్లో విద్యార్థులు ఎవరైనా ఉన్నారో లేదో తెలియదని పోలీసులు తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో.. స్కూల్ విడిచిపెట్టారు. కానీ కాల్పుల శబ్దాలు వినగానే.. ఆ పిల్లలను మళ్లీ స్కూల్‌లో లాక్ చేశారు. బస్సులోని ఇద్దరు ప్రయాణికుల మధ్య జరిగిన మాటల ఘర్షణ ఆ తర్వాత అది భౌతిక దాడికి దారి తీసింది. ఓ వ్యక్తి 9ఎంఎం గన్‌తో ఫైర్ చేశాడు.

### హౌతీ క్షిపణి దాడికి గురైన కార్గో షిప్ నుంచి..

# 21 మందిని రక్షించిన ఇండియన్ నేవీ



న్యూఢిల్లీ: హౌతీ క్షిపణి దాడికి గురైన కార్గో షిప్‌కు చెందిన 21 మంది సిబ్బందిని ఇండియన్ నేవీ రక్షించింది. వీరిలో ఒక భారతీయ పౌరుడు కూడా ఉన్నాడు. ) గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో ఈ సంఘటన జరిగింది. బార్బడోస్ దేశానికి చెందిన బల్క్ క్యారియర్ ఎంవీ ట్రూ కాన్ఫిడెన్స్‌పై మార్చి6న హౌతీలు డ్రోన్లు, క్షిపణులతో దాడి చేశారు. దీంతో కార్గో పిష్‌లో మంటలు చెలరేగాయి. ఈ దాడిలో ముగ్గురు సిబ్బంది మరణించగా పలువురు గాయపడ్డారు. ఆ షిప్ ధ్వంసం కావడంతో అందులోని సిబ్బంది దానిని వీడారు. లైఫ్ బోట్లలో సముద్రంలో ప్రయాణించారు. తమను కాపాడాలంటూ అత్యవసర సందేశాలు పంపారు. కాగా, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో భద్రత కోసం మోహరించిన ఐఎన్ఎస్ కోల్‌కతా వెంటనే స్పందించింది. లైఫ్ బోట్లలో ఉన్న కార్గో షిప్ సిబ్బందిని కాపాడింది. హెలికాప్టర్, బోట్లు ద్వారా వారిని నౌకలోకి చేర్చింది. గాయపడిన వారికి వెంటనే వైద్య చికిత్స అందించింది. అనంతరం వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చింది. హౌతీ క్షిపణి దాడికి గురైన కార్గో షిప్ సిబ్బందిని రక్షించిన వీడియో క్లిప్‌ను ఇండియన్ నేవీ షేర్ చేసింది.



# త్రికూటేశ్వర ఆలయ దర్శనానికి మంత్రి పొన్నం ప్రభాకర్

## గతంలో మాజీ ఎంపీగా ఆలయ దర్శనం - ప్రస్తుతం మంత్రి

**భీమదేవరపల్లి మార్చి 07 (జనంసాక్షి) :**
కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధ కట్టడం మండలంలోని ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి జాతర వేడుకలకు బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో శిథిలావస్థలో ఉన్న సమయంలో మాజీ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా ఆలయ దర్శనానికి వచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఆలయ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని మాట ఇచ్చారు. ప్రస్తుతం మంత్రిగా ముత్తారం త్రికుటేశ్వర ఆలయానికి రావడం పట్ల భక్తులు, ఆలయ నిర్వహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి మంత్రిగా సహకారం అందించి ఆలయ అభివృద్ధిలో భాగస్వామి కావాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాల తనిఖీ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో (జనంసాక్షి):**
గురువారం నాడు, జిల్లాలోని మునిసిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహజ్యోతి, మహాలక్ష్మి దరఖాస్తుల నమోదు ప్రక్రియ పరిశీలించారు. అలాగే దరఖాస్తుల నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల నమోదుపై అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా



**మల్హర్, మార్చి 07 (జనంసాక్షి):**
ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగకల్పన కొరకు 65 కంపెనిలు ఐదు వేల ఉద్యోగాలు కల్పన లక్ష్యం తో మార్చి 10న మంథని లోఉదయం 10 గం. నుంచి సాయంత్రం 4 గం.వరకు మెగా జాబ్ మేళా నిర్వహించబడును.మల్హార్ మండలం లోని నిరుద్యోగులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి అని మండల కాంగ్రెస్ నాయకులు ఎంపిపి మలహాల్ రావు, మండల అధ్యక్షులు బడితేల రాజయ్య ఒక ప్రకటన లో తెలిపారు. మెగా జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు తమ పేర్లు ఉచితంగా నమోదు చేసుకోగలరు.ఈ జాబ్ మేళా కి హాజరు అయ్యే అభ్యర్థులు 10 రెజ్యూమ్‌లను తీసుకు వెళ్ళాలి అని తెలిపారు.వయసు 18 నుంచి 35సంవత్సరాల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని యువజన కాంగ్రెస్ నాయకులు కేసారపు సురేందర్ తెలియజేసారు. సమాచారం కొరకు హెచ్ ఆర్ హెల్ప్ లైన్ నెం 8886111981, అభ్యర్థుల కోసం హెల్ప్ లైన్ నెం 9030047303, 9642333668 ని సంప్రదించగలరని తెలియజేసారు.

# లీకేజీలుంటే 15లోగా మరమ్మతులు చేయాలి..

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
మంచినీటి పైపు లైన్ లీకేజీ, బోరువెల్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, ఈ నెల15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ప్రస్తుత వేసవిలో మంచినీటి సమస్య పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో గురువారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారిగా పైపులైను లీకేజి, బోర్వెల్స్ మరమ్మత్తు పనులను గుర్తించాలని చెప్పారు. గుర్తించిన పనులకు తక్షణమే పరిపాలన అనుమతులు తీసుకోవాలని, అనుమతులు జారీ చేసిన పనులను తక్షణమే చేపట్టాలని చెప్పారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జాప్యం వల్ల నీటి సమస్య ఏర్పడుతుందని, తక్షణమే పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంచినీటి సమస్య ఏర్పడితే అందుకు ఎంపిడిఓలను బాధ్యులను చేసి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పంచాయతీల వారిగా అందుబాటులో ఉన్న నిధులపై ఎంపిడిఓలు ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు. మంచినీటి వనరులు మరమ్మత్తులు చేపట్టేందుకు అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధులను బట్టి మంచినీటికి ఎంత మేరకు వినియోగించుకోడానికి అవకాశం ఉందో నివేదికలు ఇవ్వాలని, ప్రాధాన్యతను బట్టి అదనపు నిధులను మంజూరు చేస్తామని తెలియజేశారు. తప్పుడు నివేదికలు ఇస్తే ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఆర్ డబ్ల్యుఎస్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంచినీటి సమస్యపై అధికారులకు గ్రామ పంచాయతీల వారిగా సమగ్రమైన, స్పష్టమైన అవగాహన ఉండాలని, అవగాహన లేకపోవడం వల్ల సకాలంలో సమస్యను పరిష్కరించడానికి జాప్యం జరుగుతుందని, అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తుగా గ్రామ పంచాయతిల పరిధిలోని మంచినీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ముందస్తు పరిశీలన వల్ల స్పష్టమైన అవగాహన వస్తుందని, తద్వారా సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. మండలంలోని మంచినీటి వనరులపై అవగాహన కలిగి ఉండాలని, వేసవిలో మంచినీటి సమస్య వస్తే ప్రత్యామ్నాయంగా మంచినీరు సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యతను బట్టి చేపట్టిన పనులను నూరు శాతం పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, ఆర్ డబ్ల్యుఎస్ ఈఈ నిర్మల, డిఆర్ డిఓ నరేష్, డిపిఓ నారాయణరావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు పాల్గొన్నారు.





# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్..

**నిర్మల్ బ్యూరో, మార్చ్ 07,జనంసాక్షి:**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జార?ండ్ రాష్ట్రం లో జరిగిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా క్రీడాపోటీల్లో పథకాలు సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీలలో రాణించాలని అన్నారు. ఉన్నత స్థానాల్లో నిలిచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల జార?ండ్ రాజధాని రాంచీలో జరిగిన జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీల్లో 7వ ర్యాంకు సాధించిన ఎన్. మాధురిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తమిళనాడులో ఫిబ్రవరి 18 నుండి 21 వరకు జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో పథకాలు సాధించిన జె.నిర్విజ్ఞ, బి.స్వేచ్ఛా రెడ్డి, జె.కావేరి, డి.నిఖిత, ఆర్.స్వాతి లను పథకాలు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 26 నుండి జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో జరగనున్న సబ్ జూనియర్ క్రీడా పోటీల్లో భైంసా మండలం పాంగ్రి గ్రామానికి చెందిన విద్యార్థి రామ్ చరణ్ పాల్గొననున్నారని తెలిపారు. వ్యాయమ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీ.వై.ఎస్.వో నఫే ఖాన్, వ్యాయమ ఉపాధ్యాయులు సాయి కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ కె. మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఉపాధి కూలీకి 100 రోజుల పని కల్పించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 7 (జనంసాక్షి) :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులలో ప్రతి ఉపాధిహామీ కూలీకి 100 రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంటలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి దత్తుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పనులలో ఉపాధిహామీ కూలీలకు 100 రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవికాలం కావడంతో పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాబ్కార్డు గల ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం జైపూర్ మండల తహశిల్దార్ కార్యాలయం నుండి నిర్వహించిన ఓటు హక్కు అవగాహన ర్యాలీలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల తహశిల్దార్ వనజారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో 18 సం॥లు వయస్సు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిస్పక్షపాతంగా, పారదర్శకంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా దేశ అభివృద్ధి సాధ్య పడుతుందని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, 18 సం॥లు నిండిన వారు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలు పని చేయలేదు..

## బీఆర్ఎస్ కే వైస్ చైర్మన్ పదవి దక్కింది..

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలు పని చేయలేదని, బీఆర్ఎస్ కే వైస్ చైర్మన్ పదవి దక్కిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎన్నికైన వైస్ చైర్మన్ కొత్త హరిబాబు రాజీనామా చేయడం కారణంగా భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు గురువారం అధికారులు ఎన్నిక నిర్వహించగా మున్సిపల్ వైస్ చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంత మంది ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, ఇబ్బందులు, బెదిరింపులు చేసినా, వాటి అన్నిటినీ ఎదుర్కొంటు నా వెంట ఉండి, పార్టీ బలోపేతానికి పనిచేస్తూ, భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ పార్టీకి కానుకగా ఇచ్చిన కౌన్సిలర్లకు, అందుకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్పూర్తితో ముమ్ముందు మరిన్ని పార్టీ పదవులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వైస్ చైర్మన్ గా ఎన్నికైన గండ్ర హరీష్ రెడ్డిని శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం లో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ

**వెంకటాపూర్ (రామప్ప) మార్చి 07 (జనంసాక్షి):**
రామప్ప దేవాలయం లోమహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ అన్నారు.గురువారం రోజున వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం రామప్ప దేవాలయంలో ఈనెల శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అన్నారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో త్రాగునీరు వైద్య ఆరోగ్య సదుపాయాలు ఏర్పాట్లు చేయడం లో సంబంధిత అధికారులకు సూచించారు.శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు హనుమకొండ,ములుగు , పరకాల కేంద్రాల నుండి రామప్ప దేవాలయం వరకు ఆర్టీసీ బస్సులు ప్రతి 15 నిమిషాలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్ బ్యూరో, మార్చి 07 (జనంసాక్షి):**
హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలోని వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించాలన్నారు. ఉన్నత విద్యతోపాటు జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచేందుకు విద్యార్థినులు ముందుకు సాగాలన్నారు. కళాశాల విద్యార్థినులు సంఖ్య అధికంగా ఉండడంతో కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.బలరాం మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. కళాశాల విద్యార్థినులు కిక్ బాక్సింగ్ లో బంగారు పతకాలను గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వి. సృజన ప్రియ ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక ఆరోగ్య సమస్యలను గురించి వివరించారు. అదేవిధంగా హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తేనే అన్ని రంగాలలో ప్రతిభను చాటవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ చైర్మన్ డాక్టర్ సిహెచ్. అనూష, అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఎస్. సౌజన్య, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, బోధనేతర సిబ్బందితోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# శివరాత్రి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు..

- కాళేశ్వరం, కోటగుళ్లలో ఏర్పాట్లు పూర్తి..
- మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న కార్యక్రమాలు..
- విద్యుత్ దీపాలంకరణలతో వెలుగులు విరజిమ్ముతున్న శైవక్షేత్రాలు..
- భక్తులకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తోపాటు, గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలను నిర్వహించేందుకు నిర్వాహకులు కట్టుదిడ్డమైన చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని శైవక్షేత్రాలన్నీ విద్యుత్ దీపాలంకరణలతో కాంతులీనుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే ఈ వేడుకల సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడనున్నాయి.



**- కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో..**
దక్షిణ కాశీగా పేరొందిన, ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర - ముక్తీశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన కాళేశ్వరంలో వేడుకలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. గతంలో మాదిరిగానే ఈ సారి కూడా శివరాత్రి వేడుకలకు తెలంగాణ రాష్ట్రం సహా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి సుమారు 4 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశాలున్నాయని, అందుకు తగినవిధంగా భక్తులకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 7న ప్రారంభమై 9 వరకు ఈ ఉత్సవాలు జరుగనుండగా ఇప్పటికే రంగురంగుల విద్యుద్దీపాలతో ఆలయాన్ని అలంకరించారు. అదేవిధంగా శివరాత్రి సందర్భంగా ఉపవాసాలు, జాగారాలు ఉండే భక్తుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం హనుమాన్ గుడి సమీపంలోని ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయించనున్నారు. వీఐపీలకు మాత్రం దేవస్థానం పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కోసం కేటాయించారు. దివ్యాంగుల కోసం నేరుగా గోదావరి నది వద్దే వాహన పార్కింగ్‌కు నిర్వాహకులు అవకాశం కల్పించారు.

**- గణపురం కోటగుళ్లలో పగడ్బందీ ఏర్పాట్లు..**
మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలో గల కోటగుళ్లలో నిర్వాహకులు పగడ్బందీ ఏర్పాట్లు చేశారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. సాయంత్రం 7 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం జరగనుంది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు నిర్వహించనున్నారు. శివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివరాత్రి పర్వదినం అనంతరం శనివారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ, ఆదివారం సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పద్మ దంపతులు, హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులతో పాటు, పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర ప్రసాద్, భూపాలపల్లి జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దుమ్మాటి నరేష్ కుమార్ లక్ష్మి, పెద్దపల్లి ధర్మారం తహసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు హాజరుకానున్నారు. శివరాత్రి జాగరణకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు.

# ఆట



## దినేశ్ కార్తిక్ రిటైర్మెంట్..?

**- ఐపీఎల్ సీజన్‌తో ముగింపు..!**

ధర్మశాల: టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ దినేశ్ కార్తిక్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌కు అతడు వీడ్కోలు పలకనున్నట్లు సమాచారం. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్ 17వ సీజనే అతడికి చివరి లీగ్ టోర్నీ కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీని తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌పై కార్తిక్ నిర్ణయం తీసుకోనున్నట్లు బీసీసీఐ వర్గాలు పీటీఐకి వెల్లడించాయి. ఐపీఎల్‌లో అత్యంత అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్ బ్యాటర్లలో డీకే ఒకడు. 2008 నాటి తొలి ఎడిషన్ నుంచి అన్ని సీజన్లలో ఆడాడు. ఈ లీగ్ టోర్నీలో ఇప్పటివరకు ఆరు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2008లో నాటి ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్)తో ఐపీఎల్ కెరీర్ ఆరంభించాడు. ఆ తర్వాత కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లకు ఆడాడు. ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 16 సీజన్లలో ఇప్పటి వరకు 242 మ్యాచ్‌లు ఆడిన కార్తిక్.. 4516 పరుగులు చేశాడు. ఇందులో 20 అర్ధశతకాలు ఉన్నాయి. కీపర్‌గా 141 క్యాచ్‌లు పట్టుకున్నాడు. 36 స్టంప్ ఔట్లు చేశాడు. 2022లో జరిగిన టీ20 ప్రపంచకప్ టోర్నీలో ఆడాడు. అయితే, అందులో పెద్దగా రాణించలేదు. ఆ తర్వాత నుంచి జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న డీకే.. అంతర్జాతీయ మ్యాచ్‌లకు వ్యాఖ్యాతగా మారాడు. 2004లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేసిన అతడు.. 26 టెస్టులు ఆడాడు. 1025 పరుగులు చేసి.. 57 క్యాచ్‌లు, ఆరు స్టంపింగ్‌లు తన ఖాతాలో వేసుకున్నాడు. చివరిసారిగా 2018లో టెస్టు మ్యాచ్ ఆడాడు. వన్డేల్లో 94 మ్యాచ్‌లు ఆడిన డీకే.. 1752 పరుగులు సాధించాడు. కీపర్‌గా 64 క్యాచ్‌లు పట్టుకున్నాడు.



# తిప్పేసి.. దంచేసి..

## ధర్మశాలలో ఇంగ్లాండ్‌ను ముప్పుతిప్పలు పెట్టిన టీమిండియా

### కుల్దీప్, అశ్విన్ విజృంభణతో తొలి ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే చాపచుట్టేసిన ఇంగ్లాండ్

### ఆపై భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఆటముగిసేసరికి 135/1.. రాణించిన జైస్వాల్,రోహిత్

ధర్మశాల: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో తొలి రోజు టీమ్‌ఇండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇటు బౌలింగ్‌లో, అటు బ్యాటింగ్‌లో అదరగొట్టి శీతల ప్రాంతమైన ధర్మశాలలో ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ముచ్చెమటలు పట్టించింది. భారత స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (5/72), అశ్విన్ (4/51) విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 218 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ జాక్ క్రాలే (79; 108 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగిలిన బ్యాటర్లు అంతగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్.. తొలిరోజు ఆట ముగిసేసరికి 135/1 స్కోరుతో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా ఇంకా 83 పరుగుల వెనకంజలో ఉంది. యశస్వి జైస్వాల్ (57; 58 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) మరోసారి ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. రోహిత్ శర్మ (52; 83 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు), శుభ్‌మన్ గిల్ (26; 39 బంతుల్లో ) క్రీజులో ఉన్నారు. భారత ఓపెనర్లు బ్యాటింగ్ చేసిన తీరు టీ20 మ్యాచ్‌ని తలపించింది. వీరిద్దరూ పోటాపోటీగా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జైస్వాల్ ఔటైన తర్వాత వచ్చిన గిల్ కూడా నిలకడగా ఆడాడు.

## కమిన్స్ సన్‌రైజర్స్ రాత మార్చేనా..!

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ గత మూడు సంవత్సరాలూ లీగ్ స్టేజీకే పరిమితమైంది. కెప్టెన్లను మారుస్తున్నా పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. అయితే ఈసారి యాజమాన్యం రూ.20.5 కోట్లు పెట్టి వేలంలో దక్కించుకున్న పాట్ కమిన్స్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఈ ఆల్‌రౌండర్ ఆ జట్టుకు ఇటీవల వన్డే ప్రపంచకప్ అందించాడు.



## కొత్త పాత్రకు సిద్ధం

### అంటూ ధోని ఎఫ్‌బీలో పోస్టు




మహేంద్రసింగ్ ధోని.. ఈ పేరు చెప్పగానే గుర్తొచ్చేది.. మెడ వరకు వేలాడే జట్టు.. బలమైన దేహం. కానీ, కెరీర్ గడుస్తున్నకొద్దీ మహీ మారుతూ వచ్చాడు. ఒకప్పటి ఆ జుట్టూ లేదు, ఆ బలమూ తగ్గింది. అయితే ఐపీఎల్-17 కోసం చెన్నైకి వచ్చిన ధోనిని చూస్తే ఒకప్పటి మహీ గుర్తొచ్చాడు. అదే పొడవైన జట్టు.. బలమైన దేహంతో వింటేజ్ ఎంఎస్‌డీలా కనిపిస్తున్నాడు. ఈసారి మహేంద్రసింగ్ ధోనిపై అభిమానుల దృష్టి ఎక్కువగా ఉండబోతోంది. బహుశా ఇదే అతడికి చివరి ఐపీఎల్ కావచ్చనే వార్తలే ఇందుకు కారణం. నిజానికి ఐపీఎల్-16తోనే ధోని ఆఖరి టోర్నీ ఆడేశాడని ఫ్యాన్స్ అనుకున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ టైటిల్ గెలవడంతో ధోని అంతటితో ముగిస్తాడని భావించారు. కానీ అలాంటి సంకేతాలు ఇవ్వలేదు. 2024లోనూ ఆడతానని చెప్పాడు. చెప్పడమే కాదు ఈ టోర్నీలో బరిలో దిగేందుకు సర్వసిద్ధమై చెన్నైలో దిగిపోయాడు. ఒకప్పటి ధోనిని గుర్తుకుతెచ్చే రూపంలో అభిమానులను అలరిస్తున్నాడు. గత మూడేళ్లతో పోలిస్తే ఎంతో బలంగా కనిపిస్తున్నాడు. దీంతో నాయకుడి ఉత్సాహం చూసి ఈసారి కూడా కప్పు మనదే అని ఫ్యాన్స్ ధీమాను ప్రదర్శిస్తున్నారు. ఈ టోర్నీకి వచ్చే ముందు ఈ సీజన్లో కొత్త పాత్రకు సిద్ధం అని సామాజిక మాధ్యమంలో మహీ చేసిన పోస్టు వైరల్ అయింది. దీంతో ఆ కొత్త పాత్ర ఏంటి? అని అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. ఎందుకంటే మహీకి దాదాపు ఇదే చివరి సీజన్ కావచ్చు. ఈనేపథ్యంలో కెప్టెన్సీని సగం నుంచే ఎవరికైనా అప్పజెబుతాడా? లేక ఇంకా ఏదైనా పాత్ర పోషిస్తాడా? అనేది చూడాలి. జడేజాకు కెప్టెన్సీ అప్పగిస్తే ఒత్తిడి భరించలేక మధ్యలోనే వదిలేశాడు. మరి ఈసారి అలాంటి ఇబ్బందిలేకుండా ఇంకొకరికి ఎవరికైనా ఆ బాధ్యతలను సాఫీగా బదలాయిస్తాడా అనేది ఆసక్తికరం. ఐపీఎల్ మొదలై 16 సంవత్సరాలు అయిపోయింది. అన్ని జట్లు మారాయి. అన్ని జట్ల కెప్టెన్లు ఛేంజ్ అయ్యారు. ఆటగాళ్లు మారారు. మారనిది మహేంద్రసింగ్ ధోని ఒక్కడే. 2008లో చెన్నై కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ఇప్పటివరకు మహీ ప్రస్థానం చిరస్మరణీయం. ఏకంగా ఐదుసార్లు సీఎస్కేని విజేతగా నిలిపిన ధోని.. మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. ముంబయి ఇండియన్స్‌ను అయిదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టిన రోహిత్‌శర్మ కూడా ఈసారి సాధారణ ఆటగాడినే బరిలో దిగనున్నాడు. కానీ ధోని మాత్రం ఎవర్‌గ్రీన్ కెప్టెన్‌లా అలాగే ఉన్నాడు. అందుకే ఐపీఎల్-17లో మహీ ఏం చేస్తాడో ఎలా రాణిస్తాడో?, చెన్నైని ఎలా ముందుకు తీసుకెళ్తాడో? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత ఐపీఎల్ సీజన్లో ధోని కొన్ని ఫినిషింగ్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈసారి బ్యాటర్‌గానూ అతడు సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే అదంత తేలిక కాదు. ఎందుకంటే మహీ కాంపిటేటివ్ మ్యాచ్‌లో బరిలో దిగి ఏడాది అయింది. గత కొన్ని నెలలుగా బ్యాటింగ్ సాధన చేస్తున్నా కూడా మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా నేరుగా ఆడడం ఇబ్బంది కలిగించేదే. మరి ఈ ప్రతికూలతలను తట్టుకుని ధోని అటు బ్యాటర్‌గా, కీపర్‌గా.. సారథిగా చెన్నైని ఎలా ముందుకు తీసుకెళ్తాడో చూడాలి.

## బిగ్‌బాస్ విన్నర్ చేతిలో సచిన్ ఔట్..



క్రికెట్ దిగ్గజాలు, సెలబ్రిటీల సందడి మధ్య ఇండియన్ స్ట్రీట్ క్రికెట్ లీగ్ ఘనంగా ఆరంభమైంది. బుధవారం తొలి మ్యాచ్ జరిగింది. ఆ సమయంలో అనూహ్య సంఘటన చోటు చేసుకొంది. బిగ్‌బాస్ విన్నర్ మునావర్ ఫరూఖీ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఏకంగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. మహారాష్ట్రలోని థానెకు చెందిన దాదోజీ కొండదేవ్ స్టేడియం ఇందుకు వేదికైంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఐఎస్‌పీఎల్ తొలి ఎడిషన్‌లో భాగంగా ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సచిన్ సారథ్యంలోని 'మాస్టర్ లెవెన్'.. ప్రముఖ నటుడు అక్షయ్ కుమార్ నేతృత్వంలోని 'ఖిలాడీ లెవెన్' దీనిలో పోటీ పడ్డాయి. 16 బంతుల్లో 30 పరుగులతో సచిన్ మంచి ఊపు మీదున్న సమయంలో ఫరూఖీ ఆయన్ను ఔట్ చేశాడు. చివరకు మాజీ క్రికెటర్ టీమ్‌కే విజయం దక్కింది. ఇదిలా ఉంటే.. ఈ లీగ్‌లో హైదరాబాద్ జట్టును హీరో రామ్‌చరణ్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ స్టార్లు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, హృతిక్ రోషన్ వరుసగా ముంబయి, శ్రీనగర్, బెంగళూరు జట్లను కొనుగోలు చేశారు.




# నేడు కన్నప్ప ఫస్ట్‌లుక్

టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా 'కన్నప్ప' దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మేకర్స్ 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అయితే భక్త కన్నపస్ప పేరుతో కృష్ణంరాజు గతంలోనే హిట్ సినిమా అందించారు.

## నేడు గామి విడుదల

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన తాజా చిత్రం 'గామి' విద్యాధర్ కాగిత ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. చాందినీ చౌదరి కథానాయిక. మార్చి 8న విడుదలకానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. అడివి శేష్, హనురాఘవపూడి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 'విద్యాధర్ కాగిత వంటి గొప్ప వ్యక్తిని నేను జీవితంలో చూడలేదు. తన మాటపై ఉన్న నమ్మకంతో ఈ సినిమా చేశాను. మంచి కథ కచ్చితంగా హిట్ అవుతుంది. ప్రేక్షకుల్ని కట్టిపడేసే సన్నివేశాలు ఇందులో ఉన్నాయి. శివరాత్రికి విడుదల చేయాలని అనుకోలేదు. ఇది దైవ నిర్ణయం అని అన్నారు.


## నటులకు ఆత్మగౌరవం ముఖ్యం

**కంగనా పోస్ట్‌తో మరోమారు మంటలు**

కంగనా రనౌత్ మరోసారి వార్తల్లోకెక్కారు. ఈసారి ఇన్‌డైరెక్ట్‌గా తన ఇండస్ట్రీపైన, సెలబ్రిటీలపైనే సెటైర్లు వేసి బాలీవుడ్‌లో మంట లేపింది. ఏ విషయం మనసు లో దాచుకోకుండా మోహం మీద కొట్టినట్లు చెప్పే ఈ ముద్దుగుమ్మ తాజాగా నటులకు ఆత్మగౌ రవం ముఖ్యమంటూ ఓ పోస్టు పెట్టి అగ్గి రాజేసింది. విషయానికొస్తే.. ఈ మధ్య గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అంబానీ ఇంట్లో అనంత్, రాధికల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ మూడు రోజుల పాటు జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకలకుదే , విదేశాల నుంచి చాలా మంది పెద్ద ప్రముఖులు హ జరైన సంగతి తెలిసిందే. అదేవిధంగా బాలీవుడ్ నుంచి కూడా దాదాపు టాప్ స్టార్స్ హీరో హీరో యిన్స్ అందరు పాల్గొనడమే కాక ఆడి పాడారు. ఆ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో బాగానే వైరల్ అయ్యాయి. అయితే ఈ కార్యక్రమంలో బాలీవుడ్ క్వీన్‌గా పేరు సంపాదించుకున్న కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ పార్టిసిపేట్ చేయలేదు కానీ పరోక్షంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కామెంట్లు చేసింది. దీంతో ఈ అంశం నార్త్‌లో బాగా చర్చనీయాంశం అవుతోంది. అసలు ఆమె సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టు సారాంశం ఏంటంటే.. ప్రతి ఒక్కరికి డబ్బుకంటే ఆత్మగౌరవం ముఖ్యమని నేను నా సెల్ఫ్ రెస్పెక్ట్‌ను చంపుకోలేనంటూ గతంలో లతా మంగేష్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాటలను కంగనా రనౌత్ గుర్తు చేసింది. గతంలో లతా మంగేష్కర్ గారు చెప్పిన మాటలను నేను ఇప్పటికీ తూచా తప్పకుండా పాటిస్తానని, అవతలి వారు ఎంత ధనవంతులైనా వారెంత డబ్బిచ్చినా పెళ్లిళ్లలో పాడనని చెప్పి తను మరణించేంత వరకు ఆ మాట మీదనే ఉందన్నారు.

## విమానంలో ప్రభాస్..

### ఫోటో క్లిక్‌మనిపించిన దిశాపటాని



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయి తే కల్కి టీం ప్రస్తుతం ఇటలీలో ఉన్నారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటా నీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. తాజాగా చిత్ర యూనిట్ మరో ఆసక్తికర ఫోటోని పోస్ట్ చేసింది. ఈ షూటింగ్‌లో భాగంగా..ఫ్లైట్‌లో వెళుతున్న ప్రభాస్‌ను దిశాపటానీ ఫొటో తీసింది. ఇక దిశా ఈ ఫొటో తీస్తున్న సమయం లో తీసిన ఫోటోని కల్కి టీం సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ స్టిల్ నెట్టింట ఫుల్ వైరల్‌గా మారింది.

## బాలకృష్ణకు సెట్‌లో కోపం ఎక్కువ

### దర్శకుడు రవికుమార్ వ్యాఖ్యలపై అభిమానుల ఆగ్రహం



నందమూరి బాలకృష్ణ, తమిళ దర్శకుడు కెఎస్ రవికుమార్ తో రెండు సినిమాలు వరసగా చేశారు. 2018లో 'జై సింహ' ఆ తరువాత మరుసటి సంవత్సరం అంటే 2019లో 'రూలర్' అనే సినిమాకి పనిచేశారు. ఇప్పుడు రవికుమార్ వార్తల్లో వున్నారు, ఎందుకంటే అతను బాలకృష్ణపై చేసిన కొన్ని వ్యాఖ్యలకు అభిమానులు రవికుమార్ పై ఫైర్ అవుతున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే రవికుమార్ 'గార్డియన్' అనే తమిళ సినిమా మీడియా సమావేశానికి హాజరయి అక్కడ బాలకృష్ణపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి, అందుకని బాలకృష్ణ అభిమానులు రవికుమార్ ట్రోల్ చేస్తున్నారు. ఇంతకీ రవికుమార్ బాలకృష్ణ గురించి ఏమ్మన్నారంటే 'షూటింగ్ సమయంలో ఎవరేనా నవ్వితే బాలకృష్ణకి కోపం వస్తుందని, వెంటనే ఆ నవ్విన వ్యక్తిని పిలిచి కొడతారని' చెప్పారు రవి కుమార్. అలా ఒకసారి బాలకృష్ణతో సినిమా చేస్తున్నప్పుడు తన సహాయ దర్శకుడు అయిన శరవణన్ ని ఫ్యాన్ తనవైపు తిప్పమన్నాను అని, అతను అనుకోకుండా ఆ ఫ్యాన్ బాలకృష్ణ వేపు తిప్పాడని, ఆ గాలికి బాలకృష్ణ విగ్ ఒక్కసారిగా కదిలిందని, అది చూసి సహాయ దర్శకుడు వెంటనే నవ్వాడని చెప్పారు రవికుమార్. అతను నవ్వటం చూసి బాలకృష్ణకి వెంటనే కోపం వచ్చిందని, 'ఎందుకు నవ్వుతున్నావ్' అని గట్టిగా అతనిపై అరిచారని, ఎక్కడ సహాయ దర్శకుడిని కొడతాడో అని నేను బాలకృష్ణ దగ్గరికి వెళ్లి సర్ది చెప్పాను అని రవికుమార్ చెప్పుకొచ్చారు. అయినా కూడా బాలకృష్ణ వినలేదు అని, ఆ సహాయ దర్శకుడిపై అరిచి అక్కడనుంచి వెళ్లిపొమ్మని చెప్పారని రవికుమార్ అప్పుడు జరిగిన సంఘటనలను చెపుతూ బాలకృష్ణ గురించి చెప్పుకొచ్చారు. బాలకృష్ణ అభిమానులు రవి కుమార్ చేసిన వ్యాఖ్యలని తప్పుపట్టారు. బాలకృష్ణ వ్యక్తిత్వం తెలిసినవాళ్ళు ఎవరూ అలా మాట్లాడరని, ఎందుకంటే రవికుమార్ కి సినిమాలు ఎవరూ ఇవ్వనటువంటి సమయంలో బాలకృష్ణ పిలిచి మరీ అతనితో రెండు సినిమాలకి దర్శకత్వం ఇప్పించారని, అటువంటి బాలకృష్ణపై రవికుమార్ ఆలా వ్యాఖ్యలు చెయ్యడం తగదని అంటున్నారు.

# జనంసాక్షి సినిమా

## 23న నాయక్...

### రీ రిలీజ్‌కు సన్నాహాలు

### రామ్‌చరణ్ బర్త్‌డే కానుక

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బర్త్ డే కానుకగా ఆయన నటించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం నాయక్ రీ రిలీజ్ కానుంది. రామ్ చరణ్ సరసన అందాల భామలు కాజల్ అగర్వాల్ అమలాపాల్ నటించిన ఈ చిత్రానికి వి.వి.వినాయక్ దర్శకత్వం వహించగా, డి.వి.వి.దానయ్య నిర్మించిన సంగతి తెలిసిందే. దాదాపు పన్నెండేళ్ల క్రితం వచ్చిన ఈ చిత్రం అభిమానులతో పాటు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం రీ రిలీజ్ అయితే మళ్ళీ చూడాలని ప్రేక్షకాభిమానులు కోరుకుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సందర్భంగా నట్టి కుమార్ మాట్లాడుతూ, 'మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డేని పురస్కరించుకుని, కాస్త ముందుగా మార్చి 23న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నాం. ఇందులో రామ్ చరణ్ తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు. హీరోయిన్లు కూడా పోటీ పడి నటించారు. మిగతా పాత్రధారులు కూడా తమ పాత్రలలో ఒదిగిపోయారు. చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయి. కామెడీకి కూడా పెద్ద పీట వేశారు. తమన్ సంగీతాన్ని అందించిన ప్రతీ పాట హైలైట్ గా ఉంటుంది. ఛోటా కె.నాయుడు సినిమాటోగ్రఫీ ఓ ఆకర్షణగా నిలుస్తుంది' అని అన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- టీఎస్ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం: ఎండీ వీసీ సజ్జనర్
- ఘనంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ అవార్డుల ప్రదానోత్సవం



**హైదరాబాద్, (జనంసాక్షి) :** టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు అన్నారు. సీసీఎస్, పీఎఫ్, ఇతర పెండింగ్ విషయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి.. త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా నని ఆయన తెలిపారు. హైదరాబాద్ లోని టీఎస్ఆర్టీసీ కళాభవన్ లో గురువారం గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌తో పాటు మేడారం జాతరలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు, దసరా లక్కీ డ్రా విజేతలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గారు.. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్‌తో కలిసి 157 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేసి వారిని సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకం మాట్లాడుతూ.. కండక్టర్లు, డ్రైవర్లు టీఎస్ఆర్టీసీకి పునాదిలాంటి వారని, నిబద్దత, అంకితభావంతో పనిచేస్తోన్న సిబ్బందిని గుర్తించి అవార్డులను అందజేసి సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో టీఎస్ఆర్టీసీకి సత్ఫలితాలు వస్తున్నాయని, గతంలో నష్టాల్లో ఉన్న సంస్థ ఈ స్కీం వల్ల లాభాల్లోకి వస్తోందని తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని 24 కోట్ల మహిళలు ఇప్పటివరకు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

మహాలక్ష్మి పథకం పేరుతో అత్యుత్తమ విధులు నిర్వహిస్తోన్న మహిళా ఉద్యోగులను అవార్డులు అందజేయాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్‌కి సూచించారు. సంస్థలో మహిళా డ్రైవర్లనూ నియమించుకునే అంశాన్ని పరిశీలించాలన్నారు. మహాలక్ష్మి స్కీం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని, అందుకు ప్రభుత్వ సహకారం కూడా అంది స్తున్నట్లు తెలిపారు. కొత్త బస్సులకు అనుగుణంగా సంస్థలో నియామకాలు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. టీఎస్ఆర్టీసీ బాగుకోసం ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలను సంస్థ స్వీకరిస్తోందని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. మేడారం మహాజాతరలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారని, భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలనే ఉద్దేశంతో కొందరు డ్రైవర్లు భోజనం కూడా చేయకుండా విధులు నిర్వర్తించారన్నారు. మహాలక్ష్మి స్కీం అమలు తర్వాత సిబ్బందిపై కొంత పని ఒత్తిడి పెరిగిందని, ఒత్తిడిలోనూ ఓపికతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోన్న సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సిబ్బంది నిజాయతీతో ఉత్తమ సేవలందించడం వల్లే జాతీయస్థాయిలో సంస్థకు గుర్తింపు లభిస్తోందన్నారు. ఇటీవల ఏఎస్ఆర్టీయూ ప్రతి ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక ఐదు నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డులను టీఎస్ఆర్టీసీ గెలుచుకుందని గుర్తు చేశారు. ప్రయాణికుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషి, అధికారుల ప్రణాళిక, రాష్ట్ర ప్రభుత్వ సహకారం వల్ల సంస్థకు సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు.

ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లిందని, రాష్ట్రప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహాలక్ష్మితో పెరిగిన రద్దీకి అనుగుణంగా మరో 2 వేల కొత్త బస్సుల కొనుగోలుకు సంస్థ ప్లాన్ చేస్తోందని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు మహాలక్ష్మి పథకం అమలులో అత్యుత్తమ విధులు నిర్వహిస్తోన్న మహిళా ఉద్యోగులకు అవార్డులు అందజేస్తామని, సంస్థలో మహిళా డ్రైవర్లనూ నియమించుకునే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

**గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన రీజియన్లు!**

మహాలక్ష్మి పథకం అమలుకు ముందు: ఫస్ట్ బెస్ట్ రీజియన్ కరీంనగర్, సెకండ్ బెస్ట్ రీజియన్ మహబుబ్‌నగర్, థర్డ్ బెస్ట్ రీజియన్ నిజామాబాద్.

మహాలక్ష్మి పథకం అమలు తర్వాత: ఫస్ట్ బెస్ట్ రీజియన్ హైదరాబాద్, సెకండ్ బెస్ట్ రీజియన్ సికింద్రాబాద్, థర్డ్ బెస్ట్ రీజియన్ వరంగల్.

ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర

- కార్మికులను చైతన్యపర్చండి - సింగరేణిని అగ్రస్థానంలో నిలపండి
- అధికారుల సంఘం నాయకులకు సంస్థ చైర్మన్, ఎండి ఎన్. బలరామ్ పిలుపు



**ప్రత్యేక ప్రతినిధి (జనంసాక్షి) :**

సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ అధికారులను కోరారు.

హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం ఉదయం తనతో సమావేశమైన సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు.

నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు, ఈ సందర్భంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషం గా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు.

కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అధికారుల సంఘం నూతన అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ పెద్దినరసింహులు సారథ్యంలో 12 ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టులలో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి వారి కష్టసుఖాలు ఎదిగిన వ్యక్తిగా ఉన్న ఎన్.బలరామ్ ను సంస్థ చైర్మన్ మరియు ఎండిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు. ఆయన సారథ్యంలో కంపెనీ మరెంతగానో అభివృద్ధి చెంది, దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు సంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు కూడా తగిన ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు ఉచిత లాప్టాప్ లు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు కార్మికులకు మాదిరిగానే ఫీజ్ రియంబర్స్మెంట్ చేయాలని విజ్ఞప్తి చేయగా చైర్మన్ ఈ అంశాలపై పరిశీలించి తగునిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ అన్ని ఏరియాలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## పనిపైనే దృష్టి పెట్టి పాలన

# సాగించిన ఘనత కేసీఆర్‌దే : నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, (జనంసాక్షి) :**



పనిపైనే దృష్టి పెట్టి పాలన సాగించిన ఘనత కేసీఆర్ దక్కుతందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చిన్న ఘర్షణ లేకుండా కేసీఆర్ పాలన సాగిందని గుర్తు చేశారు. అత్యంత స్నేహ పూర్వక వాతావరణంలో ప్రజలు మెలిగేలా సుపరిపాలన అందించారని చెప్పారు. ఎంతో మంది ఎన్నో ఆరోపణలు చేసినా, ఇష్టారీతిగా మాట్లాడినా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదన్నారు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి రోజు కేసీఆర్‌ను విమర్శించడాన్నే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను తిడితేనే పెద్దవాళ్లం అవుతామనకుంటే ప్రయోజనం ఉండదన్నారు. చేసే పని ద్వారా కేసీఆర్‌ను మరిపించేలా పాలన ఉండాలని హితవు పలికారు. ఇప్పటికైనా దూషణలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని నిరంజన్‌రెడ్డి సూచించారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడి కాలేజీలో కూల్చివేతలు

**హైదరాబాద్, (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో నిర్మించిన అక్రమ కట్టడాలపై మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. దుండిగల్ పరిధిలో అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఎంఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ... స్థలాలను ఆక్రమించి నట్టు ఫిర్యాదులు రావడంతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఇతర అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించారు. చిన్న దామరచెరువు ను కబ్జా చేసి భవనాలను నిర్మించారని నిర్ధారణ కావడంతో కూల్చివేతలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఫలించిన డిప్యూటీ సీఎం కృషి

- సింగరేణికి తాడిచర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపు
- కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద జోషి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మధ్య కుదిరిన ఒప్పందం



**హైదరాబాద్, (జనంసాక్షి) :**

సింగరేణిని బలోపేతం చేసేందుకు తాడిచెర్ల బ్లాక్ 2 బొగ్గు గని కేటాయించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు గురువారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద జోషికి విజ్ఞప్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల రెండవ బ్లాక్ 2 బొగ్గు గని కేటాయింపుకు పూర్తి అనుకూలత ఉందని డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం విజ్ఞప్తి మేరకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. త్వరలో సింగరేణి కాలరీస్ కు కేంద్రం నుంచి బొగ్గు గని కేటాయింపుకు సంబంధించిన ముందస్తు అనుమతి లేఖను ఇస్తామన్నారు. తాజా గని కేటాయింపుతో సింగరేణిలో ప్రతి ఏడాది ఐదు మిలియన్ టన్నుల ఉత్పత్తి పెరగనుంది. 30 ఏళ్ల పాటు కొత్త గనిలో తవ్వకాలు జరుపుకునేందుకు అవకాశం ఏర్పడింది. తాడిచర్ల బ్లాక్ 2 కొత్తగని ద్వారా 30 ఏళ్ల జీవితకాలంలో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు అవకాశం ఏర్పడింది. సింగరేణికి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ బ్లాక్ లోను సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అడ్డంకులు తొలగించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాలని కేంద్ర మంత్రుని డిప్యూటీ సీఎం కోరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో డిప్యూటీ సీఎం వెంట సింగరేణి కాలరీస్ చైర్మన్ బలరాం నాయక్, సిఎండి సయ్యద్ అలీ రిజ్వీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్. సింగరేణి డైరెక్టర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రిషి ద ప్లే స్కూల్లో ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

### ఆకట్టుకున్న చిన్నారి విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు

**కరీంనగర్, మార్చి 07, (జనంసాక్షి) :**

భారతరత్న నోబల్ అవార్డ్ గ్రహీత సర్.సి.వి.రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవని రిషి విద్యాసంస్థల చైర్మన్ కామరపు చెన్నప్ప కొనియాడారు. గురువారం నగరంలోని మారుతీ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల రిషి ద ప్లే స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసినటువంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్నీ చెన్నప్ప ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ సి.వి.రామన్ చిన్నతనం నుండే వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప విషయాలను కనుగొన్నారని చెప్పారు. ఆయన రూపొందించిన రామన్ ఎఫెక్ట్ నేటికి ఎన్నో సత్ఫలితాలిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ వారి మార్గదర్శకాలను తుచ తప్పకుండా ఆచరించి పాటించినట్లైతే అద్భుత ఫలితాలు సాధిస్తామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. మన దేశంలో వారు కనుగొనట్టువంటి రామన్ ఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునేటువంటి జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ అనే పేరుతో వైజ్ఞానిక ప్రదర్శనను చేపట్టడం జరిగినదని చెప్పారు. ఇందులో సుమారు 250 మంది చిన్నారులు వివిధ ఆకర్షనీయమైన ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు మరియు సందర్శకులకు అత్యుత్తమంగా వర్ణించి చెప్పారు. చిన్నారులు చిట్టి ఆలోచనలతో తయారు చేసిన రామాయన్, న్యూ పార్లమెంట్ హౌజ్, కెలిడియో స్కోప్, ఏరో స్పెఎస్ చంద్రయాన్ 3, వంటి చాలా నమూనాలు ఆకర్షింపచేశాయి. సైన్స్ ఫేర్ కు హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు వర్ణించిన విధానాలకు ఆకర్షితులై సంతోషం వ్యక్తం చేశారు.




*తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి జాతరకు భక్తులు మూల్లే మూటలతో పిల్లాపాపలతో తరలివస్తున్నారు.*

*ఏమిలేని ఎములాడలో రాజన్న...*
*ఎమి సూసి వేలిసినావో రాజన్న...*
*ముల్లె మూట సర్దుకుని పిల్ల పాపలతో వస్తున్నాము రాజన్న అంటూ పాటలు పాడుకుంటూ వేములవాడకు భక్తులు చేరుకుంటున్నారు.*

# దారులన్నీ వేములవాడ వైపే

## ముల్లె మూటలతో భక్తుల రాక...

### రాజన్న జాతర ఉత్సవాలు ప్రారంభం





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,మార్చి 7 (జనంసాక్షి) :**

ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి 9 గంటలకు నిషిపూజ అనంతరం భక్తుల సౌకర్యం కొరకు లఘు దర్శన సౌకర్యం కోడే మొక్కుబడులు యధావిధిగా నడుస్థాయి. అర్ధరాత్రి 12 గంటల నుండి శుక్రవారం వేకువజామున 3 గంటల వరకు పట్టణ ప్రజలకు స్వామివారి దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 3:30 గంటలనుండి నాలుగు గంటల వరకు ఆలయ శుద్ధి మంగళ వాయిద్యాలు,అనంతరం స్వామి వారి సుప్రభాతం జరుగుతుంది. ఉదయం నాలుగు ఇరవై ఐదు నుండి ఆరు గంటల వరకు ప్రాతఃకాల పూజలు,అనువంశిక అర్చకులకు దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు శివదీక్ష తీసుకున్న స్వాముల కు దర్శన సౌకర్యం,సాయంత్రం 6 గంటల 5 నిమిషాలకు శ్రీ స్వామివారి కల్యాణ మండపం లో మహాలింగార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రి 11 గంటల 35 నిమిషాలకు లింగోద్భవ కాలం నందు అంతరాలయంలో ఉన్న స్వామివారికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారికి మహాన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో భక్తులకు దర్శన సౌకర్యం నిలిపివేస్తారు. శనివారం ఉదయము సుప్రభాత సేవ మరియు ప్రాతఃకాల పూజ అనంతరం భక్తుల మొక్కుబడుల ఆర్జిత సేవలు ప్రారంభమవుతాయి. జాతర ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తు వివిధ ప్రాంతాలలో బాధ్యతలను కేటాయించారు. జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను, పెండల్స్ ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. తాత్కాలిక బస్టాండ్, బారికేడ్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేశారు. మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు,గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులపాటు ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో శివార్చన సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి అలంకరణ, లైటింగ్, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసారు. యాత్రికులు బస చేసే ప్రాంతాలలో మంచినీటి నల్లాలు,చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.

### ఆలయ గుడి చెరువులో శివోహం కార్యక్రమం

శివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ గుడి చెరువులో శివోహం కార్యక్రమాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి అదివారం వరకు జాతీయ,అంతర్జాతీయ, స్థానిక కళాకారులతో కళా ప్రదర్శనలు నిర్వహించేందుకు వేదికను ఏర్పాటు చేశారు. వేదిక వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ భారీ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

### అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం..

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కొరకు వాసవి క్లబ్బు, మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.నేడు మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అల్పాహారం మాత్రమే అందజేస్తమని నిర్వాహకులు తెలిపారు.శనివారం యదవిదిగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తమన్నారు. రాజన్న ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో ఆలయం ఆధ్వర్యంలో కూడా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



### భక్తుల సౌకర్యం ఉచిత బస్సులు ప్రారంభం

జాతరకు భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారి కోసం ప్రధాన బస్ స్టాండ్ నుండి ఆలయ గుడి చెరువు వరకు, కోరుట్ల బస్టాండ్ నుండి ఆలయ గుడి చెరువు వరకు భక్తుల ఉచిత రవాణా కొరకు 14 బస్సులను ఏర్పాటు చేయగా వాటిని గురువారం ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భూపతి రెడ్డి డిఎం మురళీకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్లు,ఆలయ ఈఓ కృష్ణప్రసాద్ ఈఈ రాజేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ

మహాశివరాత్రి జాతర ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా స్థాయి అధికారులు తమకు కేటాయించిన విధుల్లో విధులు నిర్వహిస్తూ సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటన్నిటికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అక్కడి నుండి అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370